

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




పిల్లలే మన సంపద. చదువులే మనకు తరగని ఆస్తి. విద్యే రాష్ట్రం వెలకట్టలేని పెట్టుబడి. ఏ ఒక్క చిన్నారీ విద్యకు దూరం కాకూడదనేది కూటమి లక్ష్యం. అందుకే ఇంట్లో ఎంతమంది పిల్లలు చదివితే అంతమందికీ ఇచ్చేలా 'తల్లికి వందనం' రూపొందించారు. వరుసగా రెండో ఏడాదీ పథకం నిధులు విద్యా సంవత్సరం ఆరంభంలోనే విడుదల చేశాం. తల్లికి వందనం ద్వారా ఈ ఏడాది 67.47 లక్షల విద్యార్థులకు 42.7 లక్షలమంది తల్లుల బ్యాంకు ఖాతాల్లో రూ.10,120.78 కోట్లు జమ చేస్తున్నాం. పిల్లలను చదివించే ప్రతి తల్లికీ నా వందనం.

**నారా లోకేష్,**
**విద్య, ఐటీ మంత్రి.**



పార్లమెంట్ హౌస్‌లో
ప్రధాని మోదీతో సీఎం చంద్రబాబు నాయుడు భేటీ

భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్రమోదీని ఆంధ్రప్రదేశ్‌కు ఆహ్వానించే అవకాశం నాకు లభించడం సంతోషం. స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరిట నిర్మించిన విమానాశ్రయం.. ఆయన ధైర్యం, త్యాగం, దేశభక్తితో కూడిన శాశ్వత వారసత్వానికి నివాళి. ప్రధాని మోదీ దూరదృష్టితో కూడిన, సంస్కరణల ఆధారిత నాయకత్వంలో, భారతదేశ పౌర విమానయాన రంగం ఒక అద్భుతమైన పరివర్తనను చూసింది. విమాన ప్రయాణాన్ని అందరికీ అందుబాటులోకి, సరసమైన ధరలకు తీసుకురావాలన్న ఆయన దార్శనికత, మన పౌరులలో లక్షలాది మంది ఎగరాలన్న తమ కలను నెరవేర్చుకోవడానికి వీలు కల్పించింది. ఈ విమానాశ్రయం ప్రారంభోత్సవం ఉత్తరాంధ్ర ఆకాంక్షలకు రెక్కలు అందించి, అనుసంధానం, పర్యాటకం, వాణిజ్యం, ఆర్థిక వృద్ధికి కొత్త అవకాశాలను తెరుస్తుంది. ఆయన నాయకత్వంలో భారతదేశం వికసిత భారత్ లక్ష్యంవైపు స్థిరంగా పురోగమిస్తోంది. స్వర్ణ ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించడం ద్వారా ఈ ప్రయాణానికి అర్థవంతంగా తోడ్పడటానికి ఆంధ్రప్రదేశ్ కట్టుబడి ఉంది.

**-నారా చంద్రబాబు నాయుడు**



ఢిల్లీలో బుధవారం కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశమైన సీఎం చంద్రబాబు. నదుల అనుసంధానం.. నీటిపారుదల ప్రాజెక్టుల అంశాలపై ఇరువురి మధ్య లోతైన చర్చసాగింది. భేటీలో పాల్గొన్న టీడీపీ మంత్రులు, ఎంపీలు, జలశక్తి సంఘం అధికార్లు

# నదులను ఒడిసిపడదాం



- గోదావరి-కావేరీ అనుసంధానం శుభకరం..
- భాగస్వామ్య రాష్ట్రాల సీఎంల భేటీకి చంద్రబాబు సూచన
- బనకచర్ల ద్వారానే కావేరీకి గోదావరి జలాలు మేలు
- సమావేశంలో సూచించిన కేంద్ర జల్‌శక్తి శాఖ
- సముద్రం పాలవుతున్న గోదావరి జలాలు..
- కావేరీకి మళ్లించే యోచనపై పాటిల్‌తో సీఎం భేటీ

న్యూఢిల్లీ, జులై 22: పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నడుమ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం ఢిల్లీ పర్యటనకు వెళ్లి, రోజంతా బిజీబిజీగా గడిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో భేటీ అనంతరం వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్, కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో వరుస సమావేశాలు నిర్వహించారు. రాష్ట్రానికి కొత్త పారిశ్రామిక ప్రాజెక్టులు, పొగాకు-ఆక్వా రైతుల సమస్యలపై పీయూష్ గోయల్‌తో మాట్లాడారు. ఈ పర్యటనలో భాగంగానే జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఇందులో గోదావరి-కావేరీ నదుల అనుసంధానంపై కీలక చర్చలు జరిగినట్టు తెలుస్తోంది. ఈ అంశంపై భాగస్వామ్య రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని చంద్రబాబు కోరారు.

శ్రీశైలం నుంచి కావేరీకి నీటిని తరలించే మార్గంకంటే, బనకచర్ల నుంచి కావేరీ అనుసంధానం మెరుగైనదని కేంద్ర జల్‌శక్తి సంఘం అభిప్రాయపడినట్టు తెలుస్తోంది. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అన్ని రాష్ట్రాలు, భాగస్వామ్య పక్షాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని జల్‌శక్తి శాఖను చంద్రబాబు కోరారు. సముద్రంలోకి వృథాగా పోతున్న నీటిని ఉపయోగంలోకి తీసుకురావడం మేలని కేంద్ర మంత్రికి సూచించారు. అన్ని రాష్ట్రాలను ఒప్పించగలిగితే కేంద్ర ప్రతిపాదనకు తనకు అభ్యంతరం లేదని, అందుకోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కోరగా, జల్‌శక్తి శాఖ అందుకు అంగీకరించినట్టు తెలుస్తోంది.




- మంగళగిరి ప్రజల దశాబ్దాల కల కూటమి నెరవేరుస్తోంది
- భారీ మెజారిటీతో గెలిపించడంవల్లే పెద్దఎత్తున అభివృద్ధి పనులు
- మంగళగిరి ప్రజలే నా కుటుంబం... వారి ఆశీస్సులే కొండంత బలం
- ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చేందుకు శక్తివంచనలేకుండా కృషిచేస్తున్నా
- 'మన ఇల్లు -మన లోకేష్' రెండోరోజు కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్

"రాష్ట్రమంతా మంగళగిరివైపు చూసేలా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా. మోడల్ సెగ్మెంట్‌గా తీర్చిదిద్దేందుకు ప్రజల ఆశీస్సులు కావాలి. మంగళగిరి నియోజకవర్గం నా సొంత కుటుంబం. ఇక్కడి ప్రజాదీవెనే నాకు కొండంత బలాన్నిస్తుంది" అని మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. మన ఇల్లు -మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా రెండోరోజు మంగళగిరి, తాడేపల్లి మండలాలకు చెందిన పేదలకు శాశ్వత పట్టాలు పంపిణీ చేశారు. "మంగళగిరి నియోజకవర్గ ప్రజలిచ్చిన 91వేల మెజారిటీ వల్లే పెద్దఎత్తున పనులు చేయగలుగుతున్నా. భారీ విజయం ఇవ్వడంవల్లే కేంద్ర పెద్దలతో మాట్లాడి పెద్దఎత్తున నిధులుతెచ్చి, అభివృద్ధి పనులు చేయగలుగుతున్నా" అని స్పష్టం చేశారు.

## సంక్షేమాన్ని విస్మరించం




జీవో నంబర్ 3 పునరుద్ధరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని గిరిజన సంక్షేమ మంత్రి సంధ్యారాణి పునరుద్ఘాటించారు. గిరిజన హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లకుండా బలమైన చట్టం తెస్తామన్నారు. బుధవారం గిరిజన సంఘాల ప్రతినిధులతో కీలక సమావేశం నిర్వహించిన మంత్రి.. గిరిజన సంక్షేమ అంశాలపై విస్తృతంగా చర్చించారు.

## సమస్యను పరిష్కరిస్తాం



ప్రభుత్వోద్యోగులకు సంబంధించిన వివిధ అంశాలను సాధ్యమైనంత వరకూ పరిష్కరించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నం చేస్తోందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ 21 ఉద్యోగ సంఘాలకు స్పష్టం చేశారు. బుధవారం సంఘాల ప్రతినిధులతో సమావేశం అనంతరం... సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి.. త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## ప్రతిష్టను నిలుపుకుందాం





భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవ ఏర్పాట్లపై బుధవారం విజయనగరం జిల్లా యంత్రాంగంతో మంత్రులు విస్తృతంగా సమీక్షించారు. ప్రధాని మోదీ కార్యక్రమానికి విచ్చేస్తున్న నేపథ్యంలో.. ప్రజాభాగస్వామ్యంతో సభను విజయవంతం చేయాలన్న సీఎం చంద్రబాబు ఆదేశాల నేపథ్యంలో.. ప్రతిష్టాత్మక కార్యక్రమంపై మంత్రులు సకల జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

# భూ రికార్డుల శాశ్వత భద్రతకు బ్లాక్‌చెయిన్


- **నేడు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభం**
- **7 జిల్లాల పరిధిలోని 7 మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్ అమలు**
- **భూ రికార్డులకు 'సింగిల్ సోర్స్ ఆఫ్ ట్రూత్'గా మీ భూమి-బ్లాక్ చెయిన్ ప్రాజెక్ట్**
- **భూ మోసాలకు చెక్... వేగవంతమైన, పారదర్శక సేవలే లక్ష్యం**

అమరావతి (చైతన్య రథం): భూ రికార్డుల నిర్వహణలో సాంకేతిక విప్లవానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖల్లో విడివిడిగా ఉన్న భూ సమాచారాన్ని ఒకే వేదికపైకి తీసుకువస్తూ, రాష్ట్రంలోని భూ రికార్డులకు సింగిల్ సోర్స్ ఆఫ్ ట్రూత్‌గా నిలిచే 'మీభూమి-బ్లాక్ చెయిన్' వ్యవస్థను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. గురువారం మధ్యాహ్నం రాష్ట్ర సచివాలయంలో ఈ కార్యక్రమం జరగనుంది. కర్నూలు, చిత్తూరు, బాపట్ల, కృష్ణా, తూర్పు గోదావరి, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల కలెక్టర్లు వర్చువల్‌గా కార్యక్రమంలో పాల్గొంటారు. ప్రస్తుతం వెబ్‌ల్యాండ్ ద్వారా భూ రికార్డులు డిజిటలైజ్ అయినప్పటికీ, రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖల్లో సమాచారం వేర్వేరుగా ఉండటంవల్ల డేటా వ్యత్యాసాలు, రికార్డుల్లో మార్పులను గుర్తించడంలో సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా మీ భూమి-బ్లాక్ చెయిన్ వ్యవస్థను రూపొందించారు. ఎన్ఐసీ ఆంధ్రప్రదేశ్, ఎన్ఐసీ బెంగళూరులోని సెంటరాఫ్ ఎక్సలెన్స్ ఇన్ బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ సంస్థలు సంయుక్తంగా హైపర్ లెడ్జర్ ఫ్యాబ్రిక్ టెక్నాలజీతో ఈ వ్యవస్థను అభివృద్ధి చేశాయి. ఈ వ్యవస్థలో ప్రతి భూ పార్సెల్‌కు ప్రత్యేక బ్లాక్‌చెయిన్ గుర్తింపు కల్పిస్తారు. ప్రతి లావాదేవీ టాంపర్-ప్రూఫ్, సెక్యూర్టీతో జరగనుంది. భూ రికార్డుల్లో ఎలాంటి మార్పు చేయాలన్నా ప్రభుత్వం నిర్దేశించిన ఆన్‌లైన్ సేవల ద్వారానే ఇకపై సాధ్యమవుతుంది. ఒక భూ పార్సెల్‌కు సంబంధించిన అన్ని రకాల లావాదేవీలు, వాటి ప్రతి వెర్షన్‌తో సహా శాశ్వతంగా నమోదయ్యేలా వ్యవస్థను తీర్చిదిద్దారు. ఇక ప్రతి లావాదేవీని ఏ అధికారి, ఎప్పుడు నిర్వహించారనే వివరాలు కూడా శాశ్వతంగా రికార్డుల్లో ఉంటాయి. రికార్డుల్లో ఏమైనా వ్యత్యాసం ఉంటే లావాదేవీ వెంటనే ఆగిపోయేలా వ్యవస్థను రూపొందించారు. రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖలను ఒకే వేదికపైకి తీసుకువస్తున్న ఈ వ్యవస్థలో ప్రస్తుతం ఆటో మ్యూటేషన్, సబ్-డివిజన్, ఎక్స్‌టెంట్ కరెక్షన్ సహా ఎనిమిది పౌర సేవలు అందుబాటులోకి వస్తున్నాయి. వ్యవసాయం, మత్స్యశాఖ, గనులు, పరిశ్రమలు, విద్యుత్ శాఖ, సీఆర్‌డీఏ, ఆర్థిక సంస్థలువంటి విభాగాలు కూడా అవసరమైన మేరకు ఈ సమాచారాన్ని వినియోగించుకునే అవకాశాన్ని కల్పించారు. మొదటి దశలో కర్నూలు, చిత్తూరు, బాపట్ల, కృష్ణా, తూర్పు గోదావరి, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల పరిధిలోని అస్పరి, పెనుమూరు, రేపల్లె, గన్నవరం, కడియం, గుమ్మలక్ష్మీపురం, కొత్తవలస మండలాల్లో ఈ పైలట్ ప్రాజెక్టుగా అమలు కానుంది. ఈ పైలట్ ప్రాజెక్టులో 89 రీ-సర్వే గ్రామాలు, 1,37,763 ల్యాండ్ పార్సెల్ మ్యాప్‌లు కవర్ అవుతున్నాయి.





*ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బుధవారం కేంద్ర గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో సమావేశమయ్యారు. విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుతో సహా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేపట్టబోయే మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై కూలంకషంగా చర్చించారు.*







*ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బుధవారం కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ అయ్యారు. నదుల అనుసంధానం.. నీటిపారుదల ప్రాజెక్టులు సంబంధిత అంశాలపై కేంద్ర మంత్రి పాటిల్‌తో చర్చించారు.*



*ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఢిల్లీలో బుధవారం కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్‌తో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొనసాగుతున్న పారిశ్రామిక అభివృద్ధి, మత్స్య పరిశ్రమ రైతుల సంక్షేమం, నూతన రంగాలలో పెట్టుబడి అవకాశాలు తదితర అంశాలపై కూలంకషంగా చర్చించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, పార్లమెంటు సభ్యులు లావు కృష్ణదేవరాయలు, బాలశౌరి, హరీష్ బాలయోగి, బీద మస్తాన్‌రావు తదితరులు పాల్గొన్నారు.*



## మంగళగిరి ప్రజల దశాబ్దాల కల

# కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోంది!

- భారీ మెజారిటీతో గెలిపించడంవల్లే పెద్దఎత్తున అభివృద్ధి పనులు
- మంగళగిరి ప్రజలే నా కుటుంబం... వారి ఆశీస్సులే కొండంత బలం
- ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చేందుకు శక్తివంచనలేకుండా కృషిచేస్తున్నా
- 'మన ఇల్లు -మన లోకేష్' రెండోరోజు కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్







మంగళగిరి (చైతన్య రథం): రాష్ట్రమంతా మంగళగిరివైపు చూసేవిధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా. మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు నాకు ప్రజల ఆశీస్సులు కావాలి. మంగళగిరి నియోజకవర్గం నా సొంత కుటుంబం. ఇక్కడి ప్రజల దీవెనలే నాకు కొండంత బలాన్నిస్తాయి" అని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. మన ఇల్లు -మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా స్థానిక సీకే కన్వెన్షన్ సెంటర్‌లో రెండోరోజు మంగళగిరి, తాడేపల్లి మండలాలకు చెందిన పేదలకు శాశ్వత పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మంగళగిరి నియోజకవర్గం ప్రజల ఆశీస్సులే నాకు కొండంత బలం. మీరిచ్చిన 91వేల మెజారిటీ వల్లే నేను పెద్దఎత్తున పనులు చేయగలుగుతున్నా. భారీ విజయం ఇవ్వడంవల్లే కేంద్ర పెద్దలతో మాట్లాడి పెద్దఎత్తున నిధులుతెచ్చి, అభివృద్ధి పనులు చేయగలుగుతున్నా" అని స్పష్టం చేశారు.

### మంగళగిరి ప్రజల మనసు గెలిచా

నేను మంగళగిరిలో పుట్టిపెరగలేదు. నాకు సొంత అక్కాచెల్లెళ్లు లేరు. మంగళగిరి ప్రజలను చూస్తుంటే సొంతవారిని చూస్తున్నట్లుగా ఉంటుంది. 2019లో మంగళగిరిలో పోటీ చేసినప్పుడు, ఇంటిపట్టాలు రెగ్యులరైజ్ చేస్తామని మాట ఇమ్మని అడిగారు. అవగాహన లేకుండా లేనిపోని హామీలు ఇవ్వకూడదని చెప్పా. ఫలితంగా 5300 ఓట్ల తేడాతో ఓడిపోయా. ఓటమి ఎవరికైనా బాధ కలుగుతుంది. ఓటమి నాలో కసి పెంచింది. ఐదేళ్లు అహర్నిశలు కష్టపడి మంగళగిరి ప్రజల మనసు గెలుచుకున్నా. ప్రజలకు ఆరోగ్యం బాగోలేకపోతే ఎన్టీఆర్ సంజీవని క్లినిక్ ద్వారా మందులు అందించా. నిరుపేదలకు తోపుడు బండ్లు, టిఫిన్ బండ్లు, స్త్రీశక్తి పేరిట మహిళలకు ట్రైనింగ్ ఇచ్చి కుట్టు మిషన్లు ఇచ్చా. పేదల ఇంట్లో పెళ్లి జరిగితే బట్టలు పెట్టా. కుటుంబంలో దురదృష్టవశాత్తూ ఎవరైనా చనిపోతే అంత్యక్రియలకు ఖర్చులు అందించా. చెట్ల కింద సేదదీరడానికి సిమెంటు బల్లలు ఏర్పాటుచేశా. సుమారు 29 సంక్షేమ కార్యక్రమాలను ప్రతిపక్షంలో ఉండగా సొంత నిధులతో చేపట్టా"నని మంత్రి లోకేష్ వివరించారు.

### హామీలు నెరవేర్చేందుకు రేయింబవళ్లు పనిచేస్తున్నా

"గతఎన్నికల్లో ఘన విజయం సాధించాక ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకునేందుకు రేయింబవళ్లు కష్టపడుతున్నా. తొలివిడతలో 3వేలమందికి, రెండో విడతలో మరో 3వేలమందికి శాశ్వత పట్టాలు పారదర్శకంగా అందిస్తున్నామని పేర్కొన్నారు. మంగళగిరిని మోడల్ నియోజకవర్గంగా మార్చేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నట్టు మంత్రి లోకేష్ చెప్పారు. వందపడకల ఆసుపత్రి, గ్రామాల్లో పార్కులు, కమ్యూనిటీ హాళ్లు, శ్మశానాలు అభివృద్ధి చేస్తున్నా. రాష్ట్రానికి బడ్జెట్ కొరత ఉన్నా మిత్రుల సహకారంతో, సీఎస్ఆర్ నిధుల ద్వారా మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నా. ఈరోజు భారతదేశం మొత్తం నిడమర్రు స్కూలు గురించి మాట్లాడుతోంది. మంగళగిరిలో ఒక కార్యక్రమానికి వెళ్లినప్పుడు తన కుమార్తెకు నిడమర్రు స్కూలులో సీటుకావాలని ఓ తల్లి నాతో గొడవపడింది. ప్రభుత్వ పాఠశాలలో సీటుకోసం ప్రజలు దెబ్బలాడటం నేను గతంలో ఎన్నడూ చూడలేదు. వ్యవస్థను మెరుగుపర్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నా. మంగళగిరి నియోజకవర్గ భూగర్భ డ్రైనేజీ, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళికలు సిద్ధం చేశాం. నియోజకవర్గం అంతటా చేయాలంటే రూ.1800 కోట్లు ఖర్చవుతుంది. కేంద్రంతో సంప్రదించి చాలెంజ్ ఫండ్ నుంచి నిధులు తెచ్చి, రాష్ట్ర ప్రభుత్వ మ్యాచింగ్ నిధులు కలిపి భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభించాం. తాగునీరు, పైప్ లైన్ గ్యాస్, వందపడకల ఆసుపత్రి, మహానాడు రిటైనింగ్ వాల్ పనులు కూడా ప్రారంభిస్తున్నాం. లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం. మూసేసిన అన్న క్యాంటీన్లు ప్రారంభించాం. తాగునీటి వాటర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేశాం. గుడులు, చర్చిలు, మసీదుల పనులను కూడా విడతల వారీగా చేస్తాం. ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చేందుకు శక్తి వంచనలేకుండా ప్రయత్నిస్తున్నా" అని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

### ప్రజాసంక్షేమమే లక్ష్యం

తల్లికి వందనం కింద ప్రభుత్వం రూ.10వేల కోట్లు ఖర్చుచేస్తోంది. ఎంతమంది పిల్లలుంటే అంతమందికి పథకం అమలు చేస్తున్నాం. గత ఏడాది జూన్ మాసంలో పిల్లలు స్కూలులో జాయిన్ కాకుండా ఇవ్వడంవల్ల చిన్నచిన్న సమస్యలు వచ్చాయి. ఈసారి ఒక నెల సమయం తీసుకొని ఈరోజు నుంచి 24వరకు తల్లికి వందనం నిధులు తల్లుల ఖాతాలో జమచేస్తున్నాం. 4వేలపెన్షన్, ఉచిత సిలెండర్లు, స్త్రీశక్తి, మత్స్యకార సేవలో, చేనేత సోదరులకు ఉచిత విద్యుత్‌వంటి సంక్షేమ పథకాలను ఒక పద్ధతి ప్రకారం అమలు చేస్తున్నాం. పార్లమెంటు సమావేశాలు ఉన్నందున ఎంపీ పెమ్మసాని కార్యక్రమానికి రాలేకపోయారు. అనేక కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్రానికి రప్పించేందుకు ఆయన కృషిచేస్తున్నారు. నిడమర్రు రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను 12 నెలల్లో పూర్తిచేసేలా పనులు వేగవంతం చేశాం. ఇద్దరం కలసికట్టుగా పనిచేయడం వల్లే పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేయగలుగుతున్నాం అని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేతలు నందం అబద్ధయ్య, పోతినేని శ్రీనివాసరావు, వల్లభనేని వెంకట్రావు, పడాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

---

## బ్రహ్మం చౌదరిని

# పరామర్శించిన లోకేష్



తాడేపల్లి (చైతన్య రథం): కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బ్రహ్మం చౌదరిని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ బుధవారం పరామర్శించారు. మణిపాల్ ఆసుపత్రికి వచ్చిన మంత్రి.. బ్రహ్మం చౌదరిని కలిశారు. యోగక్షేమాలు తెలుసుకున్నారు. బ్రహ్మం మాట్లాడుతూ ప్రస్తుతం అంతా బాగానే ఉందని తెలిపారు. మణిపాల్ వైద్యులతో లోకేష్ మాట్లాడగా బ్రహ్మం చౌదరి పూర్తిగా కోలుకున్నారని, త్వరలో డిశ్చార్జ్ చేస్తామని తెలిపారు. బ్రహ్మం చౌదరి సతీమణి గౌతమి శ్వేతతో మాట్లాడి ధైర్యం చెప్పారు.

చైతన్యరథం

# రెండోరోజూ 6 గంటలపాటు నిరాటంకంగా..

## మలివిడతలో 2,634 మందికి శాశ్వత పట్టాలిచ్చిన మంత్రి లోకేష్



మంగళగిరి (చైతన్య రథం): మన ఇల్లు -మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా వరుసగా రెండోరోజూ మంత్రి నారా లోకేష్ 6 గంటలపాటు నిలబడి పట్టాలు పంపిణీ చేశారు. రెండోరోజున ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 3.30 గంటలవరకు 6 గంటలపాటు సీకే కన్వెన్షన్ వేదికపైనుంచి లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. తొలిరోజున 1331మందికి, రెండోరోజున 1303మందికి మొత్తంగా 2,634మందికి నూతన వస్త్రాలు పెట్టి పట్టాలు అందించారు. మలివిడతలో మంత్రి లోకేష్ అందజేసిన పట్టాల మార్కెట్ విలువ సుమారు రూ.1000 కోట్లుగా ఉంది. రెండోరోజు కూడా ఓపికగా నిలబడి పట్టాలు అందించిన లోకేష్... పలువురు దివ్యాంగ లబ్ధిదారులకు వేదిక కిందకు దిగి వెళ్లి పట్టాలను అందించడం విశేషం. కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి లబ్ధిదారు, వారి కుటుంబ సభ్యులతో ఫోటోలు దిగారు. తొలివిడత గత ఏడాది ఏప్రిల్ నెలలో 3,003 మందికి పట్టాలు అందజేశారు. 2029లోగా నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ భూముల్లో దీర్ఘకాలంగా నివాసముంటున్న ప్రతి లబ్ధిదారుడికీ పట్టాలు అందజేస్తానని గత ఎన్నికల సమయంలో యువనేత లోకేష్ హామీ ఇచ్చారు. ఇరిగేషన్, రెవిన్యూ, అటవీ, దేవాదాయ, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, రైల్వే తదితర శాఖలకు చెందిన భూముల్లో పేదలు దాదాపు మూడు దశాబ్దాలకు పైబడి ఇళ్లు నిర్మించుకొని జీవిస్తున్నారు. నాడు ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు వివిధ శాఖలకు చెందిన రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ పలుమార్లు సంప్రదింపులు జరిపి, శాఖలవారీగా స్థలాల సమస్యను పరిష్కరించారు. కేంద్ర ప్రభుత్వంతో ముడిపడివున్న మరికొన్ని భూముల సమస్యను పరిష్కరించాల్సి ఉంది. వాటిపై కూడా కేంద్ర పెద్దలతో మంత్రి లోకేష్ సంప్రదింపులు జరుపుతున్నారు.















# ఇంటి పట్టా అందుకోవడంతో

# దశాబ్దాల కల నెరవేరింది!

- నారా లోకేష్ వంటి నాయకుడిని గతంలో ఎప్పుడూ చూడలేదు
- నియోజకవర్గంలో తక్షణమే సమస్యలు పరిష్కరిస్తున్నారు
- మంగళగిరిలో రెండోరోజు శాశ్వత ఇంటి పట్టాల పంపిణీ
- కార్యక్రమంలో హర్షాతిరేకాలు వ్యక్తం చేసిన లబ్ధిదారులు

మంగళగిరి (చైతన్య రథం): ఇంటి పట్టా అందుకోవడంతో దశాబ్దాల తమ కల నెరవేరిందని, నారా లోకేష్ వంటి నాయకుడిని గతంలో ఎప్పుడూ చూడలేదని మంగళగిరి పట్టణం సీకే కన్వెన్షన్‌లో జరిగిన 'మన ఇల్లు- మన లోకేష్' రెండో రోజు కార్యక్రమంలో లబ్ధిదారులు అభిప్రాయపడ్డారు. నారా లోకేష్ చేతుల మీదుగా శాశ్వత ఇంటి పట్టాలు అందుకోవడంపట్ల ఆనందం వ్యక్తం చేశారు.



## బట్టలుపెట్టి పట్టాలిచ్చారు

*గత 50 ఏళ్లుగా కొత్తపేటలో నివాసం ఉంటున్నాం. మా ఇంటికి పట్టా లేకపోవడంతో ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నాం. గతంలో పట్టాలిస్తామని అనేకమంది నాయకులు చెప్పినా కార్యరూపం దాల్చలేదు. నారా లోకేష్ వచ్చిన తర్వాత నూతన వస్త్రాలు బహూకరించి పట్టా ఇవ్వడం సంతోషంగా ఉంది.*

**- రావి అలివేలమ్మ, కొత్తపేట**

## నిండు నూరేళ్లు హాయిగా ఉండాలి

గత 50 ఏళ్లుగా కొత్తపేటలో నివాసం ఉంటున్నాం. నారా లోకేష్ ఇచ్చిన శాశ్వత పట్టాతో నివాసం ఇప్పుడు మా సొంతమైంది. గతంలో పట్టాలిస్తామని ఎంతోమంది చెప్పినా నెరవేర్చలేదు. అన్నంపెట్టి పట్టాలివ్వడం చాలా సంతోషంగా ఉంది. నారా లోకేష్ నిండు నూరేళ్లు హాయిగా ఉండాలి. నేను స్టేజి ఎక్కలేకపోతే నారా లోకేష్ స్వయంగా కిందికు దిగి పట్టా అందించడం చాలా సంతోషంగా ఉంది.

**- షేక్ ఫాతిమాబి, కొత్తపేట**





## సిబ్బంది తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరిస్తున్నారు

*మా ఇంటికి పట్టాలేక ఇబ్బంది పడ్డాం. గతంలో ఇదంతా అటవీ ప్రాంతం. పట్టాలు రావు అన్నారు. మాకు రుణాలు కూడా అందలేదు. నారా లోకేష్ వచ్చిన తర్వాత పట్టాలు ఇచ్చారు. గతంలో ఇల్లు విక్రయించేందుకు ప్రయత్నించగా తక్కువ ధరకు అడిగారు. రిజిస్ట్రేషన్‌కు 2, 3 లక్షల రూపాయలు ఖర్చవుతుందన్నారు. ఇప్పుడు లోకేష్ రూపాయి ఖర్చులేకుండా ఉచితంగా ఇంటి పట్టా అందించారు. ఇప్పుడు మాకు ఇంటిపై అన్ని హక్కులు వచ్చాయి. మాకు ఏమైనా సమస్యలుండి మంగళగిరిలోని కార్యాలయానికి వెళితే సిబ్బంది తక్షణమే స్పందించి పరిష్కరిస్తున్నారు. గతంలో కంటే మంగళగిరిని బాగా అభివృద్ధి చేస్తున్నారు.*

**- ఎం రమాదేవి, కొత్తపేట**


## మా పిల్లల భవిష్యత్‌కు ఉపయుక్తం

మా తాతనుంచి ఈ స్థలం నాకు సంక్రమించింది. నా స్థలంలో ఇంటిని నిర్మించుకునేందుకు రుణం కోసం నేను తిరగని బ్యాంకు లేదు, తిరగని ప్రాంతం లేదు. ఎంతోమంది లాయర్లను కలిసినా, బ్యాంకుకు వెళ్లినా రుణం రాలేదు. స్థలం ఎందుకూ పనికిరాదని నిరాశకు గురిచేశారు. దీంతో అధిక వడ్డీలకు బయట అప్పు తీసుకువచ్చే సమయంలో నారా లోకేష్ శాశ్వత పట్టా అందించడం ఎంతో ఆనందదాయకమైన విషయం. మాతోపాటు మా పిల్లల భవిష్యత్‌కు కూడా ఇది ఎంతో ఉపయోగపడుతుంది.

**- కంటె విజయ్, కొత్తపేట**



## పట్టా అందుకోవడంతో దశాబ్దాల కల నెరవేరింది



ఇంటి పట్టా లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు పడ్డాం. పిల్లల పెళ్లిళ్లు, ఇతరత్రా అవసరాలకు ఈ ఆస్తిని వినియోగించుకోలేని పరిస్థితి. పట్టా కోసం ఎన్నో ఏళ్లుగా ఆశగా ఎదురుచూస్తున్నాం. ఇప్పుడు నారా లోకేష్ శాశ్వత పట్టా అందించడంతో దశాబ్దాల మా కల నెరవేరింది.

***- రాఘవరపు విజయ్‌కుమార్, కొత్తపేట***

## మాటలతో కాదు చేతలతో చూపిస్తున్నారు



గత 70 ఏళ్లుగా ఇంటి పట్టా కోసం ఎదురుచూస్తున్నాం. మా తాత, తండ్రి, నేను కూడా పోరాడాను. మా పిల్లలు కూడా ఇదేవిధంగా పోరాడాల్సి వస్తుందేమోనని భావించా. నారా లోకేష్ శాశ్వత పట్టా అందించడంతో మా ఆనందానికి అవధుల్లేవు. బంధువులా చీర, సారెపెట్టి పట్టా ఇవ్వడం మరిచిపోలేనిది. మాటలతో కాదు చేతలతో చూపిస్తున్నారు. మా సొంత సోదరుడిలా భావించి నారా లోకేష్‌ని మళ్లీ మళ్లీ గెలిపించుకుంటాం.


**- విజయసాయి బాబు, కొత్తపేట**



## రుణాలు రాక ఇబ్బందులు పడ్డాం

గత 15 ఏళ్లుగా మంగళగిరిలోని కొత్తపేటలో నివాసం ఉంటున్నాం. ఇంటి పట్టా లేకపోవడంతో రుణాలు రాక ఇబ్బందులు ఎదుర్కొన్నాం. ఇప్పుడు నారా లోకేష్ మాకు శాశ్వత ఇంటి పట్టా అందించడం సంతోషంగా ఉంది. దీంతో మాకు రుణ సౌకర్యంతోపాటు రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు కలుగుతుంది.

**- భాగవతుల శ్రావణ్ కుమార్, త్రివేణి**
**కొత్తపేట, మంగళగిరి**



## లోకేష్ మాట నిలబెట్టుకున్నారు

నారా లోకేష్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. ఆయనను గెలిపించుకున్నందుకు మాట నిలబెట్టుకున్నారు. గతంలో ఎవరూ చేయలేని విధంగా నారా లోకేష్ శాశ్వత ఇంటి పట్టాలను మాకు అందించి ఎంతో సంతోషపెట్టారు. ఎలాంటి అవినీతికి తావులేకుండా ఒకటో తేదీనే రూ.4వేల వృద్ధాప్య పెన్షన్ అందిస్తున్నారు. మా పిల్లలు కూడా ఈ విధంగా చేయలేరు. మేం, మా తర్వాతితరం కూడా నారా లోకేష్‌నే గెలిపించుకుంటాం.

**మహ్మద్ సాధిక్ షేక్,**
**గౌతమ్ బుద్ధా రోడ్, మంగళగిరి**

## లోకేష్.. మా ఆత్మీయ బంధువు



అందరూ కలిసి చేసుకునే పండుగ ఇది. ఎన్నికల ముందు కొత్తపేట వచ్చి శాశ్వత ఇంటి పట్టాలు అందిస్తామని వాగ్దానం చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. ఇంటి పట్టాల సమస్యను పరిష్కరించారు. మమ్మల్ని ఎంతో గౌరవించి, నూతన వస్త్రాలు బహూకరించి, భోజనాలు ఏర్పాటుచేసి పట్టా మా చేతిలో పెట్టడం చాలా సంతోషంగా ఉంది. ఏ రాజకీయ నాయకుడూ ఈ విధంగా చేయరు. లోకేష్ ఆత్మీయ బంధువులా ఏర్పాటుచేశారు. 66 ఏళ్ల తర్వాత శాశ్వత పట్టా అందించారు. ఇందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

***- కే విజయ్‌కుమార్, కొత్తపేట***

## నియోజకవర్గంలో బాగా అభివృద్ధి జరుగుతోంది



గత 20 ఏళ్లుగా కొత్తపేటలో నివాసం ఉంటున్నాం. నారా లోకేష్ చేతుల మీదుగా శాశ్వత పట్టా అందుకోవడం చాలా సంతోషంగా ఉంది. గత ప్రభుత్వంలో పరిపాలన బాగాలేదు. మా కుటుంబంలో పెన్షన్ తొలగించారు. ఇప్పుడు రాష్ట్రంలో, నియోజకవర్గంలో బాగా అభివృద్ధి జరుగుతోంది.

**- బట్టు కిషోర్, మాధవి, కొత్తపేట**

# రైతు కష్టానికి అండగా కూటమి ప్రభుత్వం

- కేంద్రంతో ఫలించిన చర్చలు..
- జీఎస్టీ తగ్గింపు, అదనపు సాయంపై సానుకూలం
- వాస్తవాలు తెలిసి కూడా జగన్ తప్పుదోవ పట్టిస్తున్నారు
- వైసీపీ కార్యకర్తలకు కండువాలు కప్పి రైతులంటారా?
- క్రిమినల్ రాజకీయాలకు ఆ పార్టీ ప్రతీకగా మారింది
- అధికార దుర్వినియోగం చేసిన వారిని ఉపేక్షించేది లేదు
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలోని పొగాకు, ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. బుధవారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రెండురోజులు ఢిల్లీలో కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్, లలన్ సింగ్, శివరాజ్ సింగ్ చౌహాన్‌లతో విస్తృతంగా చర్చలు జరిపా మని తెలిపారు. రైతులకు ఊరటనిచ్చే నిర్ణయాలు త్వరలో వెలు వడనున్నాయని వెల్లడించారు. ముడి పొగాకుపై జీఎస్టీ తగ్గింపు, అదనపు ఆర్థిక సాయం, ఆక్వా ఫీడ్ ధరల నియంత్రణ వంటి కీలక అంశాలపై కేంద్ర మంత్రులు సానుకూలంగా స్పందించా రని వివరించారు. గత ఏడాది పొగాకు ధరలు ఆశాజనకంగా ఉండటంతో రైతులు ఈసారి టొబాకో బోర్డు అనుమతించిన 1.44 మిలియన్ కిలోల ఉత్పత్తికి దాదాపు రెట్టింపు స్థాయిలో సాగు చేశారని తెలిపారు.

### జీఎస్టీ తగ్గింపు..సెస్ నుంచి ఆర్థికసాయం

అదే సమయంలో అంతర్జాతీయ యుద్ధ పరిస్థితులు, ముడి పొగాకుపై జీఎస్టీ 27 శాతం నుంచి 40 శాతానికి పెరగడం వంటి పరిణామాలు రంగంపై తీవ్ర ప్రభావం చూపాయని వివ రించారు. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్ర బాబు పలుమార్లు సమీక్షలు నిర్వహించి కంపెనీలు రైతుల వద్ద ఉన్న పొగాకును కొనుగోలు చేయాలని ఆదేశించారని చెప్పారు. ఇటీవల కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారమన్‌తో సమావేశమై పొగాకు



రైతుల సమస్యలను వివరించామని, ముడి పొగాకుపై జీఎస్టీని తగ్గించాలని కోరామని తెలిపారు. ఆ అంశాన్ని జీఎస్టీ కౌన్సిల్ సమావేశ ఎజెండాలో చేర్చి సానుకూల నిర్ణయం తీసుకుంటామని కేంద్ర ఆర్థిక మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. అదేవిధంగా టొబాకో బోర్డు వద్ద రైతుల నుంచి వసూలు చేసిన సుమారు రూ.750 కోట్ల సెస్ నిధుల నుంచి కిలోకు రూ.15 చొప్పున రైతులకు ఆర్థిక సాయం అందిం చాలని కేంద్రాన్ని కోరినట్లు చెప్పారు. ఈ అంశంపై కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ఇప్పటికే చర్చలు జరిగాయని, రెండురోజుల్లో సానుకూల నిర్ణయం వచ్చే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.

### పొగాకు కొనుగోళ్లపై సానుకూల స్పందన

పొగాకు కొనుగోళ్లపై ఐటీసీ సహా ప్రధాన పరిశ్రమల ప్రతినిధులతో మాట్లాడి రైతుల వద్ద ఉన్న మొత్తం పంటను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేయగా అందరూ సానుకూలంగా స్పందించి కొనుగోళ్లకు హామీ ఇచ్చారని మంత్రి తెలిపారు. ఆక్వా రంగానికి సంబంధించి ఫీడ్ ధరలు తగ్గించే దిశగా కూడా కేంద్రంతో చర్చలు జరిపామని, ఫిష్ మీల్, ఫిష్ ఆయిల్‌లో దేశీయ అవసరాలకు కనీసం 50 శాతం నిల్వ ఉంచి మిగిలిన పరిమాణాన్ని మాత్రమే ఎగుమతి చేయాలని కోరినట్లు చెప్పారు. అలాగే ఆక్వా ఫీడ్ తయారీకి అవసరమైన ముడి పదార్థాల దిగుమతులపై కూడా కేంద్రం సానుకూలంగా స్పందించింద న్నారు. తోతాపురి మామిడి ధరలు తగ్గిన సమయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి కిలోకు రూ.4 ప్రోత్సాహక సాయం అందించి రైతులను ఆదుకుందని, ఇదే ప్రభుత్వ స్పందనకు నిదర్శనమని పేర్కొన్నారు. గొడ్డలి పార్టీ అధినేత జగన్‌రెడ్డి వ్యవసాయ, ఆక్వా, పొగాకు సమస్యలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయో గించుకోవాలని ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఐదేళ్లు ముఖ్య మంత్రిగా పనిచేసిన సమయంలో వ్యవసాయ, నీటిపారుదల రంగాలను పూర్తిగా నిర్వీర్యం చేసిన వ్యక్తి ఇప్పుడు రైతుల పేరుతో రాజకీయాలు చేయడం విడ్డూరమని వ్యాఖ్యానించారు.

## మన పర్యావరణాన్ని మనమే కాపాడుకుందాం

- ప్రతి పౌరుడూ కనీసం ఒక మొక్క నాటి సంరక్షించుకోవాలి
- మచిలీపట్నాన్ని పచ్చదనంతో నింపేందుకు కలిసి పనిచేద్దాం
- మొక్కలు నాటే కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం (చైతన్యరథం): మచిలీపట్నం నియోజకవర్గం మొత్తాన్ని పచ్చదనంతో నింపే బాధ్యత ప్రతిపౌరుడూ తీసుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు మచిలీపట్నం 13వ డివిజన్ పరిధిలో లోగిశెట్టి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ప్రతిపౌరుడు కూడా ఒక మొక్కను నాటాలి, దాన్ని పెంచే బాధ్యతతీసుకోవాలని పిలుపు నిచ్చారు. మొక్కలు నాటడంతో పాటుగా, ట్రీ గార్డులు కూడా ఏర్పాటుచేసుకోవాలి.. ఆస్పత్రికి వెళ్లే మార్గంలో మొక్కల పెంపకం ద్వారా మెరు గైన వాతావరణం నెలకొల్పే అవకాశం కలుగుతుంది.. మొక్కలు నాటేం దుకు వర్షా కాలాన్ని వినియోగించు కోవా లని ముఖ్యమంత్రి సూచించారు. ప్రత్యేకం గా పట్టణాల్లో పచ్చదనం పెంచా లని సూచించారు. మచిలీపట్నానికి అవార్డులు కూడా లభించడం హర్షణీయం. కొన్ని చెత్త పేరుకు పోయిన బ్లాక్ స్పాట్స్ గుర్తించి వాటిని గ్రీన్ స్పాట్స్‌గా మార్చేలా చర్యలు తీసుకుంటు న్నామని వివరించారు. డ్రైనేజీలపై ఆక్ర మణలు తొలగించడంతో మెరుగైన సదుపాయాలు కలుగుతున్నాయి. ధర్నాన చెరువు, మూడు స్తంభాల సెంటర్లో అర్బన్ ఫారెస్ట్‌గా మార్చి పట్టణానికి స్వాగత ద్వారంగా మారుస్తాం. మచిలీ పట్నంలో వీలైనన్ని పార్కులను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. శ్మశాన వాటికలు, పార్కులు, ఇతర అభివృద్ధి పనుల కోసం 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.12 కోట్లు వచ్చాయి. వాటి అభివృద్ధికి ప్రత్యేకమైన కొన్ని కమిటీలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ ఉండేలా చూస్తాం. అంతర్గత మురుగు కాలువల అభివృద్ధి కోసం చర్యలు తీసు కుంటున్నాం. వచ్చే ఏడాది నాటికి బందరు లో డ్రైనేజీ సమస్య లేకుండా చేస్తాం. రూ.కోటి ఖర్చుతో బందరు పట్టణానికి ముఖ ద్వారంగా మార్చబోతున్నాం. అభి వృద్ధి అంటే రాష్ట్రం మొత్తం మచిలీపట్నం వైపు చూసేలా చేద్దామని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ గారు, ఇతర కూటమి నాయకులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



## జీవో 3 పునరుద్ధరణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది




- గిరిజన హక్కుల కోసం బలమైన చట్టం తీసుకొస్తాం
- 1/70 చట్టంపై వస్తున్న పుకార్లను నమ్మవద్దు
- గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

విజయవాడ(చైతన్యరథం): గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి విజయవాడ మొఘల్‌రాజపురం లోని గిరిజన సంక్షేమశాఖ కమిషనర్ కార్యాలయంలో బుధవారం గిరిజన సంఘాల ప్రతినిధులతో సమావేశమ య్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదే శాల మేరకు గిరిజనుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా జీవో 3 అమలు, 1/70 చట్టం అమలు, భూ హక్కుల పరిరక్షణ, విద్య,ఉపాధి, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై గిరి జన సంఘాల ప్రతినిధుల అభిప్రాయాల ను తెలుసుకున్నారు. సమావేశంలో గిరి జన సంక్షేమశాఖ కార్యదర్శి ఎమ్.ఎమ్. నాయక్, డైరెక్టర్ సదా భార్గవితోపాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 40 గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొ న్నారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాలకు ప్రాతి నిధ్యం వహిస్తున్న ఆయా నియోజకవర్గా ల ఎమ్మెల్యేలు కూడా హాజరై గిరిజనుల సమస్యలపై తమ అభిప్రాయాలను వెల్ల డించారు. గిరిజన సంఘాల నుంచి వచ్చి న సూచనలు,వినతులను ప్రభుత్వంసాను కూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సమావేశం అనంతరం మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, ఏజెన్సీ ప్రాంత ఎమ్మెల్యేలతో కలిసి మీడి యాతో మాట్లాడి సమావేశంలోచర్చించిన ముఖ్యాంశాలను వెల్లడించారు. జీవో నం బర్-3 పునరుద్ధరణతోపాటు గిరిజనుల రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణకు కూట మి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంద న్నారు.జీవో నంబర్-3కు కూటమి ప్రభు త్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు ఏనాడూ వ్యతిరేకం కాదని, ఆదివాసీలకు శాశ్వత న్యాయం జరిగేలా చట్టపరంగా బలమైన పరిష్కారం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

### గత ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే జీవో 3 రద్దు

జీవో-3చరిత్రను వివరిస్తూ 1986లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జీవో-275 ద్వారా గిరిజనులకు ఉద్యోగావకా శాలు కల్పించారని గుర్తుచేశారు. అనంత రం 2000లో ముఖ్యమంత్రి చంద్రబాబు జీవో నంబర్-3ను ప్రవేశ పెట్టి ఏజెన్సీ ప్రాంతాల్లో ఉపాధ్యాయ పోస్టులను 100 శాతం స్థానిక గిరిజనులకే కేటాయించేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. సుప్రీం కోర్టులో జీవోనంబర్-3రద్దుకు గత ప్రభు త్వ వైఫల్యమే కారణమని పేర్కొన్నారు. గిరిజనులు ఏడు అసెంబ్లీ స్థానాలు, ఒక పార్లమెంట్ స్థానాన్ని గెలిపించినప్పటికీ గతప్రభుత్వంకనీసంరివ్యూపిటిషన్ కూడా సుప్రీంకోర్టులో దాఖలు చేయకుండా తీవ్ర అన్యాయం చేసిందని పేర్కొన్నారు.

### కోర్టులో నిలిచేలా చట్టం తీసుకొస్తాం

రద్దయిన జీవోను యథాతథంగా తిరిగి జారీచేస్తే అది న్యాయస్థానాల్లో నిల వదని, అందువల్ల గిరిజనులకు శాశ్వత ప్రయోజనం కలిగేలా చట్టపరమైన సవర ణలతో చట్టం తీసుకురావడానికి ప్రభు త్వం కృషిచేస్తుందని తెలిపారు. ఇందు కోసం 9ఐటీడీఏల పరిధిలోని ఆయా అధి కారుల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వ హించి గిరిజనసంఘాలు,జేఏసీలు, మేధా వుల అభిప్రాయాలను సేకరించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు జీవో 3పునరుద్ధరణకు నూటికి నూరుశాతం సానుకూలంగా ఉన్నారని, ఈసారి తీసు కొచ్చే చట్టం కోర్టుల్లోనూ నిలిచేలా అంద రూ సహకరించాలని మంత్రి కోరారు.

### 1/70 చట్టం గిరిజనుల ప్రాథమిక హక్కు

గిరిజనుల భూహక్కులను పరిరక్షించే 1/70 చట్టం ఉంది. అది వారి ప్రాథమిక హక్కు.దానిని ఏ ప్రభుత్వం కూడా పక్కన పెట్టబోదని మంత్రి స్పష్టం చేశారు. తప్పు డు ప్రచారాలను గిరిజనులు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. 50సంవత్సరాలకే గిరిజ నులకు పింఛన్ అందించిన ఘనత కూట మి ప్రభుత్వానిదే. ఐటీడీఏలను మరింత బలోపేతం చేస్తూ విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో సమగ్ర అభివృద్ధికి చర్యలు చేప డుతున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు శిరీషాదేవి, తోయక జగదీశ్వ రి, జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్, ట్రైకార్ చైర్మన్ బి.శ్రీనివాసులు, విశాఖ ఆర్టీసీ జోనల్ చైర్మన్ దొందుదొర,గిరిజన సంక్షేమశాఖ అదనపు సంచాలకులు ఎం. సరస్వతి, అసిస్టెంట్ డైరెక్టర్ కే.శివప్రసాద్, గిరిజన సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఈల అభివృద్ధి కోసం కీలక చర్చలు

- కేంద్ర ప్రతినిధులను కలిసిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్
- రెండోరోజు ఢిల్లీ పర్యటనలో తొమ్మిది కీలక విజ్ఞప్తులు



న్యూఢిల్లీ: ఏపీలో ఎంఎస్ఎంఈల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సాయంపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రెండురోజుల ఢిల్లీ పర్యటనలో మంత్రి బుధవారం ఎంఎస్ఎంఈ గవర్న్‌మెంట్ ఆఫ్ ఇండియా సెక్రటరీ భరత్ ఖేరా, ఎంఎస్ఎం భారత మంత్రిత్వ శాఖ అడిషనల్ సెక్రటరీ, డెవలప్ మెంట్ కమిషనర్ రజనీష్‌ను కలిసి పలు అంశాలపై చర్చించ డంతో పాటు పలు విజ్ఞప్తులు వీరి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ కింద రాష్ట్రానికి ఇచ్చే మార్జిన్ మనీ సబ్సిడీ కేటాయింపులను పెంచాలని... ఉత్పత్తుల నాణ్యత, ధృవీకరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్రంలో కొత్త ఎంఎస్ఎంఈ టెస్టింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. యువ పారిశ్రామికవేత్తల తయారీకి, వారిలో నైపుణ్యాలను పెంచడానికి 'నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్' స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను నెలకొల్పాలని కోరారు. కొత్త పీఎంఈజీపీ ఆన్‌లైన్ పోర్టల్‌ను త్వరగా పునః ప్రారం భించాలని కూడా కేంద్రాన్ని కోరారు. స్వయం ఉపాధి, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు రాష్ట్రంలో లైవ్లీహుడ్ సెంటర్ల ఏర్పాటును వేగవంతం చేయడంతో పాటు 'సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం' కింద ఎన్‌పీ ఏసీలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు తక్షణమే ఆమోదం తెలపా లని కోరారు. రాజమహేంద్రవరంలోని కొబ్బరి నార బోర్డు వద్ద కాయిర్ బోర్డ్ పరిశ్రమలు, అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు కార్యాచరణ కోసం తగిన సమాచారం ఉండేలా పక్కా డేటాబేస్ వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. 'పీఎం విశ్వకర్మ' పథకం కింద చేతివృత్తిదారుల కోసం ప్రత్యేకం జీవనోపాధి శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి తోపాటు ఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఈవో విశ్వమ నోహర్ ఉన్నారు. మంత్రి కొండపల్లి ఎంఎస్ ఎంఈ అంశాలపై కేంద్ర అధికారులతో జరిపిన చర్చల వివరాల ను ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసి వివరించారు.

### డ్వాక్రా మహిళలను సాయం చేయండి

స్వయం సహాయాక సంఘాల మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రతిపాదించిన సెక్టోరియల్, ఆర్టిసాన్ క్లస్టర్ల ఏర్పాటుత్వరగా ఆమోదం తెలపాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఢిల్లీలోని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి టి.కె.అనిల్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డే-ఎన్ఆర్ఎల్ఎం కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన జక్కంపూడి లఖ్‌పతి దీదీ పార్క్ (750 మంది లబ్ధిదారులు), పొందూరు ఖాదీ క్లస్టర్, గుంటూరు పికిల్స్ చిల్లీ బై-ప్రొడక్ట్స్ క్లస్టర్, చీరాల హ్యాండ్‌లూమ్ క్లస్టర్, ఎమ్మిగనూరు హ్యాండ్ లూమ్ క్లస్టర్, మిల్లెట్ క్లస్టర్ వంటి సెక్టార్ ఆధారిత, ఆర్టి సాన్ క్లస్టర్ల ప్రాజెక్టులకు త్వరగా అనుమతులు మంజూరు చేయాలనికోరారు. డ్వాక్రా మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులను జాతీయస్థాయిలో ప్రోత్స హించేందుకు స్వయం బ్రాండ్‌కు కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. డ్వాక్రా మహిళలకు స్త్రీ నిధి ద్వారా అందజేస్తున్న రుణాలకు కూడా డే-ఎన్ఆర్ఎల్ఎం వడ్డీ రాయితీ పథకాన్ని విస్తరించాలని కోరారు.



## కూటమి ప్రభుత్వంలో

# పొగాకు రైతులకు మేలు

- గత పాలనలో సమస్యలు పట్టించుకున్నారా?
- నేడు జగన్‌రెడ్డి మాట్లాడటం హాస్యాస్పదం
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

అమరావతి(చైతన్యరథం):పొగాకు రైతుల గురించి పులివెందుల ఎమ్మెల్యే జగన్ మాట్లాడటం హాస్యాస్పద మని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ధ్వజ మెత్తారు. బుధవారం అమరావతి సచివాలయంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఏనాడైనా పొగాకు రైతుల సమస్యలు పట్టించుకు న్నారా? అని ప్రశ్నించారు. పొగాకు కొనుగోళ్ల సమస్యపై సీఎం చంద్రబాబునాయుడు యుద్ధప్రాతిపదికన పొగాకు బోర్డు అధికారులతో సమీక్షించారు, కేంద్ర మంత్రులతో మాట్లాడి రైతులకు న్యాయం చేయాలని కోరారు. రాష్ట్ర మంత్రులు, ఎంపీలు ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలసి పొగాకు రైతులకు అండగా నిల వాలని కోరాం.అవసరమైతే వయబులిటీ గ్యాప్ ఫండ్ ఇచ్చి రైతులను ఆదుకోవాలన్నాం. దీనికి కేంద్రం సానుకూలంగా స్పందించి ఆర్డర్లు లేకపోయినా సరే రైతుల దగ్గర నుంచి పొగాకు మొత్తం కొనుగోలు చేయాలని బోర్డు, ట్రేడర్స్‌ని ఆదేశించింది. పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించివారికి అన్ని విధాలా అండగా నిలిచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. గతేడాది 25 మిలియన్ల బర్లీ పొగాకు రూ.304 కోట్లతో కొనుగో లు చేసి రైతులకు అండగా నిలిచాం. రైతులు ఎప్పుడు ఇబ్బందుల్లో ఉన్నా తక్షణమే స్పందించి ఆదుకుంటున్నాం. జగన్ 5ఏళ్ల పాలనలో పొగాకు రైతులకు నష్టమే తప్ప.. జరిగిన మేలు శూన్యమని మండిపడ్డారు.

# ఎల్‌నినోతో మూడు నెలలు అప్రమత్తం

- విద్యుత్ అంతరాయాలు లేకుండా చూడాలి
- ఉత్పత్తికి తగిన విధంగా బొగ్గు నిల్వలు ఉంచండి
- డాలర్, ఇండెక్స్ తగ్గినప్పుడు విదేశీ బొగ్గు కొనుగోళ్లు
- కార్యచరణ సామర్థ్యం పెంపుకు అదనపు చర్యలు
- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



అమరావతి(చైతన్యరథం): ఎల్‌నినో ప్రభావంతో రాబోయే ఆగస్ట్, సెప్టెంబర్, అక్టోబర్ మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులకు స్పష్టంచేశారు. అమరావతి సచివాలయంలో బుధవారం మంత్రి ఇంధన శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా ట్రాన్స్‌కో, జెన్కో అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు విద్యుత్ ఇబ్బందులు లేకుండాచూడాలని పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితులతో జల విద్యుత్ తగ్గిపోయిందని, విండ్ పవర్ కూడా ఈఏడాది అనుకున్న విధంగా ఉత్పత్తి కాకపోవడంతో థర్మల్ విద్యుత్ ఉత్పత్తిపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు. దానికి అనుగుణంగా కనీసం 15 రోజులు ఉత్పత్తికి సరిపడా బొగ్గు నిల్వల ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. డాలర్, ఇండెక్స్ తగ్గినప్పుడు అవసరానికి అనుగుణంగా విదేశీబొగ్గు కొనుగోళ్లు చేయాలన్నారు.ప్రస్తుతం రోజువారీజరుగుతున్న సుమారు 280మిలియన్ యూనిట్ల వినియోగా నికి అనుగుణంగా ఉత్పత్తికి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో దేశంలో చాలా రాష్ట్రాల్లో విద్యుత్ వినియోగం పెరుగుతున్న పరిస్థితులను రాష్ట్ర విద్యుత్ అధికారులు పరిగణనలోకి తీసుకుని దానికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు.నిర్లక్ష్యం వహించకుండా డిమాండ్ అంచనాలను అందుకోవాలన్నారు. థర్మల్‌తోపాటు విండ్, సోలార్ వంటి పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తిపైనా దృష్టి సారించాలని సూచించారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్, బెస్‌ను రాష్ట్రంలో మరింత వినియోగంలోకి తీసుకువచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కోల్ షెడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయడంతోపాటు నాణ్యమైన కన్వేయర్ బెల్టులు వాడుతూ బాయిలర్ ట్రిప్స్ అవకుండా చూడా లని పేర్కొన్నారు. ఈ సమీక్షలో ఏపీ జెన్‌కో ఎండీ ఎస్. నాగలక్ష్మి తో పాటు ఇంధన శాఖ డైరక్టర్లు, టాన్స్‌కో, జెన్‌కో అధికారులు పాల్గొన్నారు.

# పర్యాటకాభివృద్ధికి కార్యాచరణ

- కొత్తగా టూర్ ప్యాకేజీలు రూపొందించండి
- ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ ఆదేశం

విజయవాడ (చైతన్యరథం): నగరంలోని ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ కార్యాలయంలో ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ సంస్థ పనితీరుపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఏపీటీడీసీ పరిధిలోని హోటల్స్, వాటర్ ఫ్లీట్, ఆర్థిక విభాగం, పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్,ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్, న్యాయ, విజిలెన్స్, పరిపాలన విభాగాల పనితీరు, పురోగతి, ఆదాయవృద్ధి, పరిపాలనా అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. సంస్థలోని అన్ని విభాగాలను మరింత బలోపేతంచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఏపీటీడీసీ ఆధ్వర్యంలోని అన్ని హోటళ్లలో ఆక్యుపెన్సీ శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని వాటర్‌ప్లాంట్ యూనిట్లలో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. క్రమం తప్పకుండా కఠినమైన భద్రతా తనిఖీలు (సేఫ్టీ ఆడిట్లు) నిర్వహించాలని ఆదేశించారు. లీజుదారుల వద్ద పెండింగ్‌లో ఉన్న బకాయిలను వేగవంతంగా వసూలు చేయడంతో పాటు సంస్థ ఆర్థిక పరిస్థితిని మరింత బలోపేతం చేసే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రధాన కార్యాలయం, క్షేత్రస్థాయి యూనిట్లలో సిబ్బంది పునర్వ్యవస్థీకరణ చేపట్టి మానవవనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, పెండింగ్‌లో ఉన్న న్యాయ వ్యవహారాలపై ప్రత్యేకదృష్టి సారించి త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే విజిలెన్స్ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసి పారదర్శక పరిపాలనకు ప్రాధాన్యం ఇవ్వాలనిసూచించారు.

రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధికి ఊతమిచ్చేలా కొత్త టూర్ ప్యాకేజీలను రూపొందించాలని అధికారులకు సూచించారు. విజయవాడ స్థానిక దర్శన ప్యాకేజీలతో పాటు శ్రీశైలం, వాడపల్లి ఇతర పర్యాటక అవకాశాలు ఉన్న ప్రాంతాలకు కూడా ప్రత్యేక ప్యాకేజ్ రూపొందించాలని ఆదేశించారు. సంస్థ ఆదాయవృద్ధి, పర్యాటకులకు నాణ్యమైన సేవలు, భద్రతా ప్రమాణాల అమలు మరియు సమర్థవంతమైన పరిపాలన లక్ష్యంగా ప్రతి విభాగం బాధ్యతాయుతంగా పనిచేయాలని డాక్టర్ నూకసాని బాలాజీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



# రాష్ట్రంలో మరిన్ని బీసీ గురుకులాలు

**బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**గురుకుల జూనియర్ కళాశాల ప్రారంభం**



రామగిరి/శ్రీసత్యసాయి(చైతన్యరథం): ప్రస్తుత విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో 10 కొత్త మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలను ప్రారంభించామని, వచ్చే విద్యా సంవత్సరంలో మరిన్ని బీసీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి ఎస్.సవిత తెలిపారు. కార్పొరేట్ విద్యా సంస్థల సీట్ల కంటే ఎంజేపీ గురుకులాల సీట్లకే డిమాండ్ ఎక్కువ ఉందన్నారు. శ్రీసత్యసాయి జిల్లా రామగిరి మండలం నసనకోట మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల జూనియర్ కళాశాలను బుధవారం మంత్రి సవిత ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే పరిటాల సునీత హాజరయ్యారు. నసన్నకోట బీసీ బాలికల గురుకుల పాఠశాల ఏర్పాటుకు దివంగత నాయకులు పరిటాల రవి తన సొంతభూమి 10ఎకరాలు అందజేశారన్నారు. పరిటా రవి సేవా స్ఫూర్తి ఎందరికో మార్గదర్శకమన్నారు.

### వాళ్లా మమ్మల్ని విమర్శించేది

తమ ఇళ్ల ముందు రోడ్లు కూడా వేసుకోలేని వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వంపైనా విమర్శలు గుప్పించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ నసన్నకోట బీసీ బాలకల గురుకులాన్ని జూనియర్ కళాశాలగా అప్ గ్రేడ్ చేసినందుకు సీఎం చంద్రబాబుకు,మంత్రి సవితకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పొగాకు రైతులపై జగన్‌రెడ్డి దొంగ ఏడుపులు

- వారి గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు
- గత ప్రభుత్వంలో వారిని గాలికొదిలేశారు
- నేడు కూటమి పాలనలో అండగా ఉన్నాం
- వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి(చైతన్యరథం): పొగాకు రైతుల సంక్షేమం కోసం నిజంగా పని చేసింది తెలుగుదేశం ప్రభుత్వమేనని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేసి ఇప్పుడు నీతులు చెప్పడం గొడ్డలి పార్టీ అధ్యక్షుడు జగన్‌రెడ్డికి ఏమాత్రం తగదని ధ్వజమెత్తారు. జగన్ హయాంలో పొగాకు రైతులు తీవ్రసంక్షోభంలో కూరుకుపోయినా స్పందించలేదని మండిపడ్డారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా జోక్యం చేసుకుని పొగాకు రైతులను ఆదుకున్నామని గుర్తు చేశారు. 2014-15 పంట సీజన్‌లో పొగాకు కిలోకు రూ.20చొప్పున ధరల పరిహారం అందించామని తెలిపారు.అయితే 2019 నుంచి 2024 వరకు అధికారంలో ఉన్న జగన్ ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా కేవలం 12.93మిలియన్ కిలోల పొగాకును కొనుగోలుచేయటం తప్ప,రైతులకు నిజమైనఉపశమనం కలిగించే విధంగా మార్కెట్‌లో సమర్థవంతమైన జోక్యం చేయలేకపోయిందన్నారు. రైతులు తీవ్రంగా నష్టపోయిన సమయంలో వారిని ఆదుకోవాల్సిన ప్రభుత్వం చేతులెత్తేసిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పొగాకు రైతుల సమస్యలను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని చర్యలు ప్రారంభించిందని మంత్రి తెలిపారు. గత ఏడాదిలోనే సుమారు 35 మిలియన్ కిలోల హెచ్‌డీ బర్లీ పొగాకును రూ.300కోట్ల విలువతో కొనుగోలుచేసి రైతులకు అండగా నిలిచామని పేర్కొన్నారు.అదేవిధంగా వర్జీనియా పొగాకు రైతుల సమస్యల పరిష్కారంలో కూడా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించిందని తెలిపారు. రైతులు నష్టపోకుండా ఉండేందుకు ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తిపై కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ వెంటనే స్పందించి పొగాకు కొనుగోలు చేస్తున్న అన్ని కంపెనీలకు రైతుల వద్ద ఉన్న మొత్తం వర్జీనియా పొగాకు పంటను కొనుగోలు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎఫ్‌సీవీ పొగాకు రైతులను ఖచ్చితంగా అదుకుంటామని తెలిపాయని చెప్పారు.

### ఆంజనేయస్వామి విగ్రహ చోరీపై

# 24 గంటల్లో సమగ్ర నివేదిక సమర్పించాలి

**దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశం**



అమరావతి(చైతన్యరథం): తిరుమల నుంచి తిరుపతికి వెళ్లే డౌన్ ఘాట్ రోడ్డు లో ఏడో మైలు వద్ద ఉన్న ఆంజనేయ స్వామి విగ్రహం సమీపంలో భక్తులు ప్రతిష్ఠించిన చిన్న హనుమాన్ రాతి విగ్ర హం అపహరణకు గురైనఘటనపై దేవా దాయశాఖమంత్రి ఆనంరామనారాయణ రెడ్డి స్పందించారు. ఘటనను తీవ్రంగా ఖండించారు.సమాచారం అందినవెంటనే తిరుపతిజిల్లా పోలీసు యంత్రాంగం, టీటీడీ విజిలెన్స్ అధికారులతో మాట్లాడారు. కేసును అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని త్వరితగతిన దర్యాప్తు చేయాలని ఆదేశించారు. ఈ ఘటనను ఛేదించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సీసీ కెమెరాల ఆధారంగా సాంకేతిక ఆధారాలు, ఇతర అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టాలని సూచించారు. ఘటనపై 24 గంటల్లో సమగ్ర నివేదిక సమర్పించాలని సంబంధిత పోలీసు అధికారులు, జిల్లా ఎస్పీ, టీటీడీ చీఫ్ విజిలె న్స్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా మంత్రి ఆనంతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. కేసును అత్యంత వేగంగా ఛేదించి నిందితులను వెంటనే గుర్తించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, 24 గంటల్లో ప్రాథమిక నివేదిక సమర్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సంద ర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ తిరుమ ల వంటి మహా పుణ్యక్షేత్రంలో దేవతా విగ్రహాలపై ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమన్నారు. నిందితులను త్వరితగతిన గుర్తించి చట్టం ముందు నిలబెట్టాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అదే విధంగా తిరుమలలోని ఆలయాలు, ఉపాలయాలు, ఘాట్ రోడ్లు, పుణ్యక్షేత్ర పరిసర ప్రాంతాల్లో భద్రతా వ్యవస్థను మరింత పటిష్ఠం చేసి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# తల్లికి వందనంతో ప్రతి ఇంటా వెలుగులు

**మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**




అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం ద్వారా అర్హులైన విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లో ఆర్థిక సహాయం జమ చేయడంపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సీఎం చంద్రబాబు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల చదువుకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకుండా ప్రతితల్లికి అండగా నిలిచే ఈపథకం రాష్ట్ర భవిష్యత్తులో పెట్టుబడి అని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష సమన్వయంతో విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్న కూటమి ప్రభుత్వం విద్యార్థులసంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యంగాతీసుకుని పనిచేస్తోందని తెలిపారు. ఒక కుటుంబంలో ఎంత మంది అర్హులైన పిల్లలు చదువు కుంటే అంత మంది విద్యార్థులకు పథకం వర్తింపజేయడం ద్వారా ప్రభుత్వం సామాజిక న్యాయం, సమాన అవకాశాల పట్ల తన నిబద్ధతను చాటుకుందన్నారు. ఈ ఏడాది 67.47 లక్షల మంది విద్యార్థులకు 10,120.78 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందిం చడం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం గొప్ప భరోసా కల్పిస్తోందని పేర్కొన్నారు.

# ప్రతిష్టాత్మకంగా భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభం

**ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలి - ఏర్పాట్లపై సచివాలయంలో మంత్రుల సమీక్ష**



అమరావతి(చైతన్యరథం): సచివాలయంలో భోగాపురం ఎయిర్ పోర్ట్ ప్రారంభోత్సవ ఏర్పాట్లపై మంత్రులు, ఉన్నతాధికారులు విజయనగరం జిల్లా యంత్రాంగంతో సమీక్షించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి వస్తున్న క్రమంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేసేందుకు ప్రభుత్వం సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రులు సూచించారు. జన సమీకరణ, ఆహారం, పార్కింగ్, రవాణా సదుపాయం వంటి అంశాలపై చర్చించారు. ఈ సమీక్షలో మంత్రులు అచ్చెన్నాయుడు, పి.నారాయణ, పయ్యావుల కేశవ్, బీసీ జనార్ధన్‌రెడ్డి, అనగాని సత్యప్రసాద్, డోలా బాల వీరాంజనేయ స్వామి, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, వంగలపూడి అనిత, సత్యకుమార్ యాదవ్, గుమ్మడి సంధ్యారాణి, కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవికుమార్, స్పెషల్ సీఎస్ ఎం.టీ.కృష్ణ బాబు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర యాదవ్, సత్యనారాయణ రాజు, హరిప్రసాద్, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఇతర ఉన్నత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 22ఏ భూముల నిబంధనలపై కొత్త జీవో

- నిషేధిత జాబితా నుంచి తొలగింపు సరళతరం
- భూ హక్కుల పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం
- పట్టా భూములను 22ఏలో పెడితే చర్యలు
- నిషేధిత జాబితా నిరూపించాల్సింది ప్రభుత్వమే
- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్




అమరావతి(చైతన్యరథం): నిషేధిత జాబితా నుంచి భూముల తొలగింపును సరళతరం చేస్తూ కొత్త ఉత్తర్వులను జారీ చేస్తున్నామని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. బుధవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో వివరాలు వెల్లడించారు. గత ప్రభుత్వ అక్రమాల కారణంగా వేలాదిమంది రైతులు, సామాన్య భూ యజమానుల భూములు 22ఏ నిషేధిత జాబితాలో చిక్కుకుని ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ఆ సమస్యకు శాశ్వత చరమగీతం పాడుతున్నట్లు తెలిపారు. ఆస్తుల నిర్వహణకు పారదర్శకమైన విధానం ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వంసరళీకృత విధానాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పారు. ఈ నూతన ఉత్తర్వులు గతంలో జారీచేసిన పాత సర్క్యులర్లు అన్నింటినీ రద్దు చేయడంతోపాటు భూ రికార్డుల్లో అక్రమ మార్పులకు ఆస్కార మిచ్చే మాన్యువల్ ఎంట్రీలకు స్వస్తి పలుకుతుందని తెలిపారు. వ్యవసాయ భూములకు సంబంధించి 'వెబ్‌ల్యాండ్ 2.0'మాత్రమే ఉంటుందన్నారు. నిషేధిత ఆస్తుల ఏకైక సెంట్రలైజ్డ్, అధికారిక డేటాబేస్ నిర్వహణ ఇక రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ ఐజీ వద్ద ఉంటుందని తెలిపారు. 18-06-1954 నాటికి ముందు అసైన్ చేసిన భూములు, సుప్రీంకోర్టు ఉత్తర్వులకు లోబడి దేవాలయాలు లేదా వక్ఫ్ బోర్డుల నుంచి చట్టబద్ధంగా వేలంలో కొనుగోలు చేసిన భూములు, విలేజ్ సర్వీస్ ఇనాంలు, షరతులతో కూడిన పట్టా భూములు, పాత కాలం నాటి అన్-అప్రూవ్డ్ లేఅవుట్ల భూములను 22ఏ నిషేధిత జాబితా నుంచి పూర్తిగా తొలగిస్తున్నామని తెలిపారు. అలాగే గ్రామకంఠం భూములు ఎట్టి పరిస్థితుల్లోనూ 22ఏలో పెట్టకూడదన్నారు. ఏపీఎస్ఎఫ్‌సీ వేలంలో కొన్న భూములు 22ఏలో ఉంటే తొలగించాలని కొత్త ఉత్తర్వుల్లో పేర్కొన్నామని తెలిపారు. నిర్ణీత విస్తీర్ణం మించిన ఆస్థులను నిషేధిత జాబితాలో పెట్టేందుకు ప్రభుత్వానికే అథారిటీ ఉంటుందని చెప్పారు. గ్రామంలో అయితే ఎకరం, పట్టణాల్లో అయితే వెయ్యి చదరపు గజాలకు మించి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టంచేశారు. నిషేధిత ఆస్థుల జాబితాలో ఉన్న భూమికి సంబంధించి కోర్టులు ఆదేశాలు ఇస్తే 5రోజుల లోపు రెవెన్యూ అధికారులకు తెలియపర్చాల్సి ఉంటుందన్నారు. ఏదైనా భూమి పట్టాభూమి కాదు.. ప్రభుత్వ పరిధిలోకి వచ్చే భూమి అని నిరూపించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపారు. ఏ ఆస్తినైనా 22ఏలో చేర్చే ముందు సబ్ డివిజన్ పూర్తిచేసి భూ యజమానికి డిజిటల్ డెలివరీ, రిజిస్టర్డ్ పోస్ట్, ఇంటికి నోటీస్ అంటించడం ద్వారా ముందస్తు షోకాజ్ నోటీస్ ఇవ్వడం తప్పనిసరి చేశారని తెలిపారు. అభ్యంతరాల సమర్పణకు పౌరులకు 30 రోజుల గడువుతో పాటు లాయర్ల ద్వారా వాదనలు వినిపించడానికి మరో 14 రోజుల ప్రత్యేక సమయం ఇచ్చి విచా రణ అనంతరం అధికారి రికార్డుల్లో నమోదయ్యేలా కారణాలతో కూడిన 'స్పీకింగ్ ఆర్డర్' జారీ చేయాల్సి ఉంటుందని వివరించారు. 22ఏలో భూములను చేర్చే, తొలగించే అధికారాన్ని కేవలం సబ్ కలెక్టర్, ఆర్డీవో స్థాయి అధికారులకు మాత్రమే పరిమితం చేస్తూ వారి నిర్ణయంపై అభ్యంతరాలుంటే జిల్లా జాయింట్ కలెక్ట ర్‌కి అప్పీల్ చేసుకునేందుకు ఆ తర్వాత ప్రభుత్వానికి రివిజన్ పిటిషన్ దాఖలు చేసుకునేందుకు పారదర్శకమైన అప్పీలు వ్యవస్థ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

### సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ప్రైవేటీకరణ అవాస్తవం

సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల ప్రైవేటీకరణ జరుగుతోందంటూ వైసీపీ నేతలు చేస్తున్న కుట్రపూరిత ప్రచారాన్ని తీవ్రంగా ఖండిం చారు. పీపీపీ మోడల్‌లో ప్రయివేట్ భాగస్వామి కేవలం భవనా లు, ఆధునిక ఫర్నిచర్, కంప్యూటర్లు, క్యూ మేనేజ్‌మెంట్ వంటి నాన్-స్టాట్యుటరీ మౌలికవసతుల కల్పనకు మాత్రమే పరిమిత మని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 297 కార్యాలయాల్లో కేవలం జిల్లా కేంద్రాల్లోని 26 ఆఫీసుల్లో మాత్రమే దీనిని పైలట్ ప్రాజెక్ట్‌గా అమలు చేస్తున్నామని తెలిపారు. దస్తావేజుల పరిశీలన, రిజిస్ట్రేషన్లు, స్టాంప్ డ్యూటీ వసూలు, చట్టబద్ధమైన నిర్ణయాధి కారాలన్నీ 100 శాతం ప్రభుత్వ సబ్-రిజిస్ట్రార్ పరిధిలోనే ఉంటాయని, డాక్యుమెంట్ రైటర్ల ఉపాధికి నష్టం కూడా జరగ కుండా ప్రభుత్వం సంపూర్ణ రక్షణ కల్పిస్తుందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం అనామక కంపెనీకి రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను రూ.90 కోట్లకు అప్పగించాలని ప్రయత్నించిందన్నారు. గత ప్రభుత్వం రీ సర్వేకు సరైన సమయం ఇవ్వలేదని, కూటమి ప్రభుత్వం 200కి పైగా రోజులు కేటాయించామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖ ఐజీ బీఆర్ అంబేద్కర్ పాల్గొన్నారు.

# 'భోగాపురం'తో ఉత్తరాంధ్రకు నవ శకం



విజయనగరం జిల్లా భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ఆగస్టు ఒకటో తేదీన ప్రధాని నరేంద్ర మోదీ చేతులమీదుగా ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. అంతర్జాతీయ ప్రమాణాలు, అత్యాధునిక, సాంకేతికత, భారీ మౌలిక వసతులతో గడువుకు ముందే నిర్మాణం పూర్తి చేసుకుంది. ఒక నాయకుడి దూరదృష్టి ఒక ప్రాంతం దశను మార్చగలదు అనడానికి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిలువెత్తు సాక్ష్యం. దశాబ్దాలుగా కాగితాలకు, ఎన్నికల హామీలకే పరిమితం అయిన ఈ విమానాశ్రయం నేడు వాస్తవరూపం దాల్చడం యాదృచ్ఛికం కాదు. అది విజన్ ఉన్న నాయకత్వం, స్థిరమైన సంకల్పం, అభివృద్ధిపై అచంచల నిబద్ధత ఫలితం అని చెప్పాలి. ఎన్నో అడ్డంకులు, విమర్శలు వచ్చినా అభివృద్ధి లక్ష్యాన్ని వదలకుండా ముందుకు తీసుకెళ్లిన సంకల్పమే ఈ ప్రాజెక్టుకు ప్రాణం పోసింది. ఈ ప్రాజెక్టు వెనుక ఉన్న దూరదృష్టిని గమనిస్తే భోగాపురాన్ని ఉత్తరాంధ్ర అభివృద్ధికి కేంద్రంగా తీర్చిదిద్దాలన్న ఆలోచనకు రూపకల్పన చేయడంలో సీఎం చంద్రబాబు పాత్ర ప్రధానమైనది. తక్షణ రాజకీయ ప్రయోజనాల కంటే భవిష్యత్తు తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక వసతుల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వడం ఆయన పాలనలో ప్రత్యేక శైలి. ఒక విమానాశ్రయం అంటే కేవలం విమానాలు దిగే, ఎగిరే ప్రదేశం కాదు. అది పెట్టుబడులకు ప్రవేశ ద్వారం, పరిశ్రమలకు ఆహ్వాన పత్రం, పర్యాటక రంగానికి ఊపిరి, యువతకు ఉపాధి అవకాశాలకు వేదిక, ఒక ప్రాంత ఆర్థిక భవిష్యత్తును మలుపు తిప్పే అభివృద్ధి ఇంజిన్. ఎన్నో ఏళ్ల నిరీక్షణకు ముగింపు పలుకుతూ భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్రకు కొత్త శకానికి శ్రీకారం చుట్టనుంది. ఇది, దూరదృష్టి కలిగిన నాయకుడు చరిత్రలో మిగిల్చే అభివృద్ధి ముద్ర అని చెప్పాలి.

ఒకప్పుడు హైదరాబాద్‌కు శంషాబాద్ విమానాశ్రయం ఐటీ, పారిశ్రామిక విప్లవానికి ఎలా నాంది పలికిందో, ఉత్తరాంధ్రకు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం కూడా అదే పాత్ర పోషించబోతోంది. దశాబ్దాలుగా అభివృద్ధిలో వెనుకబడిన ఉత్తరాంధ్రను ప్రపంచ పెట్టుబడుల పటంలో నిలబెట్టే మహత్తర అడుగుగా భోగాపురం నిలవబోతోంది. ఉత్తరాంధ్రకు గేమ్ చేంజర్ కూడా... ఎయిర్ పోర్టు జాతీయ రహదారికి సమీపంలో ఉండటంతో భవిష్యత్తులో రాబోయే హైస్పీడ్ రైల్వే, పోర్టు కనెక్టివిటీలతో ఇది దేశంలోని ప్రధాన నగరాలన్నింటికీ ఉత్తరాంధ్రను వేగంగా అనుసంధానించనున్నది. కేవలం ప్రయాణాలకే పరిమితం కాకుండా ఎయిర్‌పోర్ట్ చుట్టూ ఏవియేషన్ ఎకో సిస్టమ్, మెయింటెనెన్స్ కేంద్రాలు రానున్నాయి. విశాఖపట్నం ఐటీ రంగానికి ఇప్పటికే కేంద్రంగా ఉండగా, భోగాపురం రాకతో అంతర్జాతీయ కంపెనీలు, మల్టీనేషనల్ సంస్థలు ఉత్తరాంధ్ర వైపు పరుగులు తీయనున్నాయి. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రపంచ స్థాయి గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయంగా భోగాపురాన్ని అభివృద్ధి చేయడం ఒక వ్యూహాత్మక నిర్ణయం. ఉత్తరాంధ్రకు ప్రపంచంతో ప్రత్యక్ష అనుసంధానం, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ పెరుగుతుంది. విమానాశ్రయం, దాని అనుబంధ పరిశ్రమల ద్వారా లక్షలాది మంది స్థానిక యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఏరోసిటీ, స్టార్ హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్లు, ఐటీ పార్కులు, గిడ్డంగులు, కార్గో హబ్-విద్యా, వైద్య సంస్థలు... ఇవన్నీ ఉత్తరాంధ్రను సేవారంగానికి కేంద్రంగా తీర్చిదిద్దనున్నాయి. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మొదటి దశలో రూ.4,592 కోట్ల అంచనాతో బోయింగ్ విమానాలు సులభంగా ల్యాండయ్యే లా 3,800 మీటర్ల పొడవు, 45 మీటర్ల వెడల్పున కేట్ ఐ-1 రన్ వే, కార్గో టెర్మినల్, 5వేల చ.మీ. విస్తీర్ణంలో 25 వేల టన్నుల సరకు రవాణా టెర్మినల్, ప్రయాణికుల టెర్మినల్ బిల్డింగ్, రెండు అంతస్తుల్లో 79 వేల చ.మీ విస్తీర్ణంలో నిర్మించారు. మొదటి దశలో ప్రయాణికుల సామర్థ్యం ఏడాదికి 60 లక్షల మంది, రెండో దశలో 1.2 కోట్లకు, మూడో దశలో పూర్తిస్థాయి అభివృ ద్ధితో 1.8 కోట్ల మందికి సేవలు చేరువ చేయాలని లక్ష్యం నిర్దేశించారు. ఈ విమానాశ్రయం అందుబాటులోకి రావడంతో ప్రయాణికుల రవాణాతో పాటు వ్యవసాయ, సముద్ర, పారిశ్రామిక ఉత్పత్తుల ఎగుమతులు ఊపందుకోనున్నాయి.

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం రూపంలో ఉత్తరాంధ్రలో నిజమైన నవశకం ఆవిష్కృతం కాబోతోంది. ఇటు సముద్ర తీరం, అటు పచ్చని ప్రకృతి ఒడిలో రూపుదిద్దుకుంటున్న ఈ ఏవియేషన్ హబ్... విశాఖతో పాటు శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల తలరాతను మార్చే అక్షయ పాత్రగా మారి ఉత్తరాంధ్ర ముఖచిత్రాన్ని సమూలంగా మార్చనున్నది. విశాఖకు ఈశాన్యంగా 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొత్త వాణిజ్య పారిశ్రామిక జోన్.... విజయనగరం, శ్రీకాకుళం, కాకినాడ రాజమహేంద్రవరం... స్వర్ణ చతుర్భుజి ద్వారా భారతదేశంలోని అతిపెద్ద ఓడరేవుల్లో ఒకటైన విశాఖపట్నం, భోగాపురం సమీపంలో ఉంది. గంగవరం ఓడరేవుకు సమీపంలో ఉండటం వల్ల దాని మల్టీమోడల్ లాజిస్టిక్స్ సామర్థ్యాన్ని పెంచుతుంది. భోగాపురం విమానాశ్రయం ద్వారా రాష్ట్రంలో పండించే వ్యవసాయ, ఉద్యాన పంటలు, కృష్ణా, గోదావరి డెల్టాల్లో పండించే పువ్వులు, బొప్పాయి, అరటిపండ్లు, మామిడి పండ్లు, జీడి పప్పు వంటి ఉత్పత్తులను కూడా ఎక్స్‌పోర్ట్ చెయ్యవచ్చు. సముద్ర ఆహార ఉత్పత్తులు-సుగంధ ద్రవ్యాలు, విమాన కార్గో ద్వారా వేగంగా దేశ, విదేశాలకు ఎగుమతి చేసే అవకాశం ఏర్పడుతుంది. రైతులకు మెరుగైన ధరలు లభించే అవకాశం వుంది. ఎగుమతుల ద్వారా. ఆక్వాకల్చర్ మరియు సముద్ర ఆహార ఉత్పత్తులు, రొయ్యలు, చేపలు, ఖూ, జుఖ, జపాన్ మార్కెట్లకు ఎక్స్‌పోర్ట్ చెయ్యవచ్చు.

అరకు, బొర్రా గుహలు, రుషికొండ, భీమిలి, యారాడ, సింహాచలం వంటి పర్యాటక ప్రాంతాలకు దేశ, విదేశీ పర్యాటకుల రాక గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. అంతర్జాతీయ విమాన సౌకర్యం వల్ల విదేశీ పర్యాటకులు నేరుగా ఉత్తరాంధ్రకు చేరుకోగలరు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలమైన ఊతం. భోగాపురం కేవలం ఉత్తరాంధ్ర అభివృద్ధికే కాదు, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను వేగవంతం చేసే కీలక మౌలిక కేంద్రం. విశాఖపట్నం పోర్టు, జాతీయ రహదారులు, రైల్వే, పారిశ్రామిక కారిడార్లతో కలిసిన ఈ విమానాశ్రయం బహుళ రవాణా కేంద్రంగా ఎదిగే అవకాశం ఉంది. భోగాపురం ప్రాజెక్టు నేటి అవసరాల కోసం మాత్రమే కాదు రాబోయే 50-100 సంవత్సరాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని రూపొందించిన ది. జనాభా పెరుగుదల, వాణిజ్య విస్తరణ, అంతర్జాతీయ అనుసంధానాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్మించిన విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధి చరిత్రలో మైలురాయిగా నిలుస్తుంది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం ఉత్తరాంధ్ర ప్రజల ఆశయాలకు రెక్కలు తొడిగే అభివృద్ధి వేదిక. ఈ ప్రాజెక్టు పూర్తయిన నాటి నుంచి ఉత్తరాంధ్ర పెట్టుబడులు, పరిశ్రమలు, పర్యాటకం, ఉపాధి, ఎగుమతులు, ఆధునిక నగరీకరణలో కొత్త శకానికి శ్రీకారం చుడుతుంది. ఉత్తరాంధ్ర అంటే ఒకప్పుడు వ్యవసాయాధారిత ప్రాంతం అనే ముద్ర ఉండేది. కానీ భోగాపురం విమానాశ్రయం రూపంలో వచ్చిన ఈ నవశకం ఆ ముద్రను పూర్తిగా చెరిపేసి... గ్లోబల్ మ్యాప్‌లో ఉత్తరాంధ్రను ఒక పారిశ్రామిక, ఆర్థిక శక్తిగా నిలబెడుతోంది.

**- నీరుకొండ ప్రసాద్**

చైతన్యరథం

# అమరావతి అభివృద్ధిలో రైతుల సహకారం కీలకం

## 25న ఎమ్మెల్యే క్వార్టర్స్‌ను ప్రభుత్వానికి అప్పగిస్తాం - పురపాలక మంత్రి పొంగూరు నారాయణ





అమరావతి(చైతన్యరథం): అమరావతి అభివృద్ధిలో రైతుల సహకారం కీలకమని పురపాలక మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. తాడికొండలో బుధవారం గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ల్యాండ్ పూలింగ్‌కు సహకరించిన ప్రతి రైతుకు నా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైల్వే లైన్, రైల్వే స్టేషన్, ఇన్నర్ రింగ్‌రోడ్, కొండవీటి వాగు అభివృద్ధికి అవసరమైన భూములపై గ్రామసభ జరిగింది. ఆయా ప్రాజెక్టులకు అవసరమైన భూముల ను భూ సమీకరణ లేదా సేకరణ చేయాలా అనే దానిపై రైతుల అభిప్రాయాల సేకరణ జరిగింది. ల్యాండ్ పూలింగ్‌కు అనుకూల త వ్యక్తం చేస్తూ గ్రామసభలోనే అధికారులకు తమ భూములను కొంతమంది రైతులు అప్పగించారు. ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా తమకు ఇబ్బంది లేదన్న మరికొంతమంది రైతులు తెలిపారు. ల్యాండ్ పూలింగ్ పూర్తయితే ఇన్నర్ రింగ్ రోడ్, రైల్వే ట్రాక్ పనులను వెంటనే ప్రారంభిస్తాం. రైల్వే శాఖ కూడా పనులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ నెల 25న ఎమ్మెల్యే క్వార్టర్స్‌ను ప్రభుత్వానికి అప్పగిస్తాం. వచ్చే నెల 15న ఎమ్మెల్సీ క్వార్టర్స్, సెప్టెంబర్ తొలి వారంలో మంత్రుల నివాసాల ను కూడా అందుబాటులోకి తీసుకొస్తామని వివరించారు. 2027 మార్చి నాటికి 350 కి.మీ ట్రంక్ రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయడంతో పాటు, 2027 చివరి నాటికి అమరావతి లేఅవుట్లను పూర్తిచేస్తామని వెల్లడించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి 15 రోజులకు ఒకసారి పనులను సమీక్షిస్తున్నారు. నేను ప్రతిరోజూ పురోగతిని పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ సభలో ఎమ్మెల్యే శ్రవణ్‌కుమార్, సీఆర్డీయే అడిషనల్ కమిషనర్ భార్గవ్ తేజ, తాడికొండ, కంతేరు, మోతడక గ్రామాల రైతులు పాల్గొన్నారు.

---

### పంచధారల కొండపై

# మైనింగ్ అనుమతులు లేవు

**గత అక్రమాలపై విచారణకు ఆదేశాలిచ్చాం**

**గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**



మచిలీపట్నం(చైతన్యరథం): యలమంచిలి నియోజకవర్గంలో పంచదారల కొండకు మైనింగ్ అనుమతులు లేవని గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ యల మంచిలి నియోజకవర్గంలో పంచదారల కొండ వద్ద ఏదో జరిగి పోతోందంటూ వైసీపీ నేతలు నానా యాగీ చేశారు. చారిత్రాత్మక నేపథ్యం ఉన్న పంచధారల కొండ వద్ద ఎలాంటి మైనింగ్ అనుమ తులు ఇచ్చేది లేదని జిల్లాకమిటీలో నిర్ణయించుకున్నాం. గతంలో అక్రమ మైనింగ్ చేసిన వారిపై విచారణకు ఆదేశాలిచ్చాం. అయినప్పటికీ ఏదో జరిగిపోయిదంటూ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో గత ఐదేళ్లు అడ్డగోలుగా మైనింగ్ చేసి ఖజానా కొల్లగొట్టిన గొడ్డలి పార్టీ నాయకులు కూడా నీతులు చెబు తుంటే ప్రజలు నవ్వుకుంటున్నారు. పంచధారల కొండ ప్రాంతం మొత్తాన్ని నాన్ మైనింగ్ జోన్‌గా గుర్తించినా ఏదో చేయాలని ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు.

# 49 మందికి వలంటీర్లకు ఉద్వాసన

- **నకిలీ ఉత్తర్వులతో పాఠశాలల్లో విధులు**
- **దిద్దుబాటు చర్యలు చేపట్టిన విద్యాశాఖాధికారులు**

గూడెంకొత్తవీది(విశాఖ): మండలంలో నకిలీ ఉత్తర్వులతో ప్రభుత్వ పాఠశాలల్లో అనధికారికంగా విధులు నిర్వహిస్తున్న వలంటీర్లను విద్యాశాఖ అధికారులు తొల గించారు. సోమవారం ఒకేరోజు పాఠశాల కు హాజరైన నకిలీఉద్యోగులు 49మందికి ప్రధానోపాధ్యాయులు ఉద్వాసన పలికారు. 'ఆంధ్రజ్యోతి' కథనంతో విద్యాశాఖ అధి కారులు దిద్దుబాటు చర్యలు ప్రారంభిం చారు. గూడెంకొత్తవీధి మండలంలో ప్రైవేటు వ్యక్తులు రెండు నెలలుగా నిరుద్యోగ యువతీ, యువకులను సమగ్ర శిక్షణ, భారత్ సేవక్ సమాజ్ పేరిట ఒకేషనల్ ట్రైనర్లు, వంటీర్లు(సపోర్టింగ్ రోల్), అటెండర్లు,కంప్యూటర్ ఆపరేటర్లు, రికార్డు అసిస్టెంట్లు,క్లర్కులుగా నియమిస్తూ నకిలీ ఉత్తర్వులు జారీ చేసిన విషయం పాఠ కులకు తెలిసిందే. ఈ వ్యవహారంపై బుధవారం 'ఆంధ్రజ్యోతి'లో'నకిలీ ఉత్తర్వు లతో వలంటీర్ల నియామకం' శీర్షికన కథనం ప్రచురితం కావడంతో సమగ్ర శిక్ష ఏపీసీ డాక్టర్ వీఏ స్వామి నాయుడు స్పందించి ప్రభుత్వ పాఠశాలల్లో అనధికా రికంగా పనిచేస్తున్న వలంటీర్లను తక్షణమే తొలగించాలని, లేదంటే ప్రధానోపాధ్యా యులు, ఎంఈవోలపై శాఖాపరమైన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. దీంతో సంబంధిత ప్రధానోపాధ్యా యులు నకిలీ ఉత్తర్వులతో విధులు నిర్వహిస్తున్న వలంటీర్లు, అటెండర్లు, క్లర్కు, రికార్డు అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్లను పాఠశాల నుంచి బయటకు పంపించేశారు.

# రేపటితో హజ్ యాత్ర దరఖాస్తు గడువు పూర్తి

- **ఏపీ నుంచి 2421 మంది హాజీలు**
- **388 మంది షార్ట్ ఆప్షన్ ఎంపిక**
- **విజయవాడ ఎంబార్కేషన్‌లో 517 మంది**
- **మైనారిటీ మంత్రి ఎన్ఎండీ ఫరూక్**



అమరావతి(చైతన్యరథం): పవిత్ర మక్కా యాత్ర హజ్ -2027 కు దరఖాస్తు చేసుకునేందుకు గడువు శు క్రవారం అర్ధరాత్రిక ముగియనుంది. హజ్ యాత్ర చేయాలనుకునే వారు గడువు ముగిసేలోగా దరఖాస్తు చేసుకోవాలని మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండీ ఫరూక్ విజ్ఞప్తి చేశారు. హాజీలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా పవిత్ర మక్కా యాత్ర హజ్ -2027కు ఇప్పటివరకు 2421 మంది యాత్రికులు ఆన్‌లైన్ ద్వారా తమ తమ పూర్తి వివరాలతో కేంద్ర హజ్ కమిటీకి దరఖాస్తు చేసుకోవడం జరిగిం దని మంత్రి పేర్కొన్నారు. ఈ ఏడాది కొత్తగా ప్రవేశపెట్టిన "షార్ట్ హజ్" ఆప్షన్ ద్వారా కుదించబడిన 20 రోజుల హజ్ యాత్ర కోసం 388 మంది హాజీలు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చే ప్రయాణికులందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అందిస్తున్న రూ.లక్ష ఆర్థిక సాయం ఇస్తున్న నేపథ్యంలో విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. హజ్ -2026 యాత్రలో గన్నవరం విమానాశ్రయం నుంచివెళ్లి విజయవంతంగా హజ్ యాత్ర పూర్తి చేసి వచ్చిన 331 మంది ప్రయాణికుల కు రూ.3.31 కోట్లు మొత్తాన్ని వారి అకౌంట్లకు జమ చేయడం జరిగిందన్నారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చే వారి సంఖ్య కూడా పెరిగిందన్నారు. హజ్ -2027 యాత్ర కోసం 517 మంది యాత్రికులు విజయవాడకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడమే ఇందుకు నిదర్శనమని తెలిపారు.

# మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు అరెస్ట్

- **కొడుకును తప్పించేందుకు పన్నాగం**
- **సీసీ టీవీ ఫుటేజ్ ఆధారాలతో బట్టబయలు**



శ్రీకాకుళం(చైతన్యరథం): వైసీపీ నేత, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును పోలీసులు అరెస్టు చేశారు. శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని నివాసంలో ఆయన్ని పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. కుమారుడు ఆరవ్‌ను రోడ్డు ప్రమాదం కేసు నుంచి తప్పించేందుకు సీదిరి అప్పలరాజు ప్రయత్నిం చారు. సీసీ టీవీ ఫుటేజ్ ఆధారాలతో అప్పలరాజు బండారం బయటపడింది. ఈ కేసులో ఇప్పటికే అప్పలరాజు కుమారుడు అరవ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మరో వైపు అప్పలరాజును పోలీసులు అరెస్ట్ చేస్తారంటూ బుధవారం ఉదయం నుంచి ప్రచా రం జరిగింది. దాంతో కుటుంబసభ్యులతో పాటు పార్టీ నేతలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అప్పటికే అక్కడికి భారీగా చేరు కున్న పోలీసులు వారి ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. ఇంకో వైపు సోంపేట 6వ అదనపు జిల్లా అండ్ సెషన్స్ కోర్టులో సీదిరి అప్పల రాజు ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ విచారణను కోర్టు గురువారానికి వాయిదా వేసింది. ఇటీవల అప్పలరాజు కుమారుడు ఆరవ్ వర్మ బైక్‌తో ఢీ కొట్టడం తో గొర్రెల కాపరి దానయ్య మృతిచెందారు. ఈ కేసు నుంచి కుమారుడిని తప్పించేందుకు అప్పలరాజు తీవ్రంగా ప్రయత్నించా రు. తన కుమారుడికి బదులుగా సిద్ధార్థ త్యాడి అనే వ్యక్తిని జైలు కు పంపాలని అప్పలరాజు భావించారు. అందుకోసం బాధిత కుటుంబాన్ని ప్రలోభపెట్టారని, ప్రమాదానికి కారణమైన బైకును తప్పించి నేరం కప్పిపుచ్చేందుకు చూశారంటూ అప్పలరాజుపై పోలీసులు కేసు నమోదు చేశారు.

చైతన్యరథం

# తల్లికి వందనంతో పేద విద్యార్థుల్లో వెలుగులు

- 67.47 లక్షల మందికి రూ.10,120 కోట్లు జమ
- ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి అమలు
- 25 లక్షల మందికి ఎగ్గొట్టి జగన్‌రెడ్డి వెన్నుపోటు
- ఎంతమంది ఉన్నా ఇస్తామని హామీ ఇచ్చి మోసగించారు
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు



మంగళగిరి(చైతన్యరథం): బడుగు బలహీన వర్గాల పిల్లలు ఉన్నత చదువులు చదువుకోవాలని కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండో ఏడాది తల్లికి వందనం పథకం నిధులు జమచేసిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వంలో బటన్లు నొక్కారు కానీ లబ్ధిదారులకు డబ్బులు మాత్రం జమ కాలేదని విమర్శించారు. నేడు కూటమి ప్రభుత్వం లో చెప్పిన సమయానికి చెప్పిన విధంగా నిధులు మంజూరు చేస్తూ ఇచ్చిన హామీలను అమలు చేశామని తెలిపారు. నేడు రాష్ట్రంలోని తల్లుల ఖాతాల్లో తల్లికి వందనం నిధులు సీఎం చంద్రబాబు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో జమ చేస్తున్నాం. మొత్తం 67,47,190 మంది విద్యార్థులకు రూ. 10,120 కోట్లు తల్లికివందనం డబ్బులు సుమారు 42,70,842 మంది తల్లుల ఖాతాల్లో జమచేశాం. ఇంత పెద్ద మొత్తం నిధులు అవినీతికి తావులేకుండా నేరుగా తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్న ప్రభుత్వం మాదే అని గర్వంగా చెప్పుకుంటున్నాం. నిరుపేద కుటుంబాల్లో ఇద్దరు ముగ్గురు పిల్లల్లో చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉండేది. కానీ తల్లికి వందనం పథకం అమలుతో ఆ సమస్య పేద కుటుంబాల్లో దూరమైంది. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసి చూపించాం. 2019ఎన్నికలసమయంలో ఇంట్లో ఎంత మంది ఉంటే అందరికి అమ్మఒడి ఇస్తామని హామీ ఇచ్చిన జగన్ అధికారంలోకి వచ్చాక విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మోసంచేసి వెన్నుపోటు పొడిచాడు. ఐదేళ్ల పాలనలో నాలుగు సార్లు మాత్రమే అది 42 లక్షల మందికే అమ్మఒడి పథకం అమలు చేశాడు. నేడు కూటమి ప్రభుత్వంలో 67.47లక్షల మందికి అందజేస్తోంది. దాదాపు 25లక్షల మంది విద్యార్థులను, వారి తల్లి దండ్రులను జగన్ మోసం చేశాడని మండిపడ్డారు.

### నిరుపేద కుటుంబాల్లో విద్యా వెలుగులు

నేడు కూటమి ప్రభుత్వంలో ఏ ఊరికి పోయినా ఏ గ్రామానికి పోయినా ఏ వార్డుకి వెళ్లినా నాకు ఇద్దరు పిల్లలు నాకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. అందరికీ తల్లికి వందనం పథకం డబ్బులు అందుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మౌలిక వసతులు కల్పించారు. అందరూ స్కూళ్లకి వెళుతున్నారని పిల్లల తల్లులు ఆనందంగా చెబుతున్నారు. చంద్రబాబు నాయకత్వంలో పని చేస్తున్నందుకు మేమంతా గర్వపడుతున్నాం. ఇన్ని లక్షల మంది నిరుపేద కుటుంబాల్లో విద్యా వెలుగులకు కారణం కూటమి ప్రభుత్వం. తల్లికి వందనం డబ్బులు అదనంగా 17,000మంది అంగన్వాడీల పిల్లలకు కూడా ముఖ్యమంత్రి పెద్ద మనసుతో అందజేస్తున్నారు. ఈ పథకం ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల వర్గాల పిల్లలే అత్యధికంగా లబ్ధి పొందుతూ వారి పిల్లలను చదివించుకుంటున్నారు. 34,89,541 మంది బీసీ విద్యార్థులకు, 13,85,962మంది ఎస్సీలకు, 78,928 మంది మైనార్టీలకు,5,010మంది ఎస్టీలకు నేడు తల్లికి వందనం పథకం అందజేస్తున్నాం. ఇది మంచి ప్రభుత్వం కాబట్టే రెండేళ్లల్లో రెండోసారి తల్లికి వందనం డబ్బులు 67లక్షల మంది పిల్లలకు అంది స్తున్నాం. సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లకు పేదకుటుంబాల పక్షాన మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.

# సర్ ఎన్‌రోల్‌మెంట్‌లో ఎన్ఆర్ఐల చొరవ

- ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియపై కువైట్ తెలుగు ఎన్ఆర్ఐలకు ఏపీ ఎన్ఆర్‌టీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు
- సొంతూళ్లో ఓటు నమోదుకు ఉత్సాహం చూపిన ప్రవాసాంధ్రులు
- సర్ - 2026 ప్రత్యేక ఓటరు జాబితా సవరణ అవగాహన సమావేశం విజయవంతంపై హర్షం వ్యక్తం




కువైట్ (చైతన్యరథం): ఎన్నికల వ్యవస్థలో ఓటు వేసే ఓటర్లది ముఖ్య పాత్ర. అలాంటి ఓటరు జాబితాలో నకిలీ ఓట్లను తొలగించి కొత్త ఓటర్లను చేర్చేందుకు కేంద్ర ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ సర్ ప్రక్రియ పట్ల కువైట్‌లో ఎన్ఆర్ఐలు ప్రత్యేక చొరవ చూపించారు. ఉపాధి కోసం విదేశాలకు వెళ్లి అక్కడ స్థిరపడిన పలువురు ఎన్ఆర్ఐలు సైతం ఈ సర్ ప్రక్రియలో తమ ఓటును ఎన్యూమరేట్ చేసుకునేందుకు ఉత్సాహం చూపించారు. గత మంగళవారం నుంచి కువైట్ లోని తెలుగు ఎన్ఆర్ఐలకు ఏపీ ఎన్ఆర్‌టీ, స్థానిక టీడీపీ నాయకత్వం ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తుంది. రాష్ట్రంలో ఓటు హక్కు కలిగి ఉన్న ప్రవాసాంధ్రుల కోసం టీడీపీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఎన్ఆర్ఐ సాధికారత మరియుసంబధాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఏపీ ఎన్ఆర్‌టీ ఛైర్మన్‌వేమూరి రవి ఆదేశాల మేరకు గల్ఫ్ దేశాల్లో ఉపాధి పొందుతున్న తెలుగు వారిని గుర్తించి వారికి సర్ ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన మిడిల్ ఈస్ట్ దేశాల ప్రత్యేక ప్రతినిధి, గల్ఫ్ టీడీపీ నాయకుడు రావిరాధాకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాబోయే మరో రెండు రోజులు పాటు ఈసమవేశాలు నిర్వహిస్తామని ఓటర్ల వివరాలసేకరణ, మ్యాపింగ్, ఎన్యు మరేషన్ పత్రాల పంపిణీ వంటి అంశాలపై ఉన్న సందేహాలను నివృత్తి చేస్తామని ఈ సందర్భంగా కువైట్ టీడీపీ నాయకుడు రావి రాధకృష్ణ తెలిపారు. ఇప్పటికే సర్ ప్రక్రియలో పలువురు ప్రవాసాంధ్రులు పాల్గొని తమ విలువైన అభిప్రాయాలను వెల్లడించారని, ఏపీఎన్ ఆర్‌టీ సహకారంతో నిర్వహిస్తున్న ఈ సమావేశం విజయవంతం కావడం తమకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ ఎన్ఆర్‌టీ కోఆర్డినేటర్లు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ఏపీ ఎన్ఆర్‌టీ సేవలను ప్రతిప్రవాసాంధ్రుడికి చేరవేయడానికి అంకితభావంతో పనిచేయడం అభినందనీయమని ఏపీ ఎన్ఆర్‌టీ కువైట్ విభాగనాయకుడు అక్కిలి నాగేంద్ర బాబు సంతోషం వ్యక్తంచేశారు.సభలో పాల్గొన్న పలువురు ఎన్ఆర్ఐలు ఏపీ ఎన్ఆర్‌టీ చేపడుతున్న సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.

కువైట్‌ఎన్ఆర్ఐ ములకలసుబ్బారాయుడు మాట్లాడుతూ...ప్రవాసాంధ్రుల సంక్షేమంకోసం ఏపీఎన్ఆర్టీ చేపడుతున్న సేవలు ఎంతో విలువైనవని, కుల, మత, ప్రాంత,సామాజికభేదాలకు అతీతంగా అందరికీ సేవ చేసేందుకు ఏపీఎన్ఆర్టీ పనిచేయడం అభినందీయమన్నారు.ప్రవాస భారతీయులసంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు తమపూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

దరూర్ బలరాంనాయుడు మాట్లాడుతూ... రాష్ట్ర అభివృద్ధిలో స్మార్ట్ గ్రామాలు, నూతన ఆవిష్కరణలు, సాంకేతికత ఆధారిత అభివృద్ధికి యువత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇటు వంటి కార్యక్రమాలు సమాజ నిర్మాణానికి దోహదపడతాయన్నారు. ప్రవాసాంధ్రుల కోసం ఏపీ ఎన్ఆర్‌టీ ద్వారా చేపడుతున్న సేవలు,అవగాహన కార్యక్రమాలు ఎంతో వినూత్నంగా, ఉపయోగకరంగా ఉన్నాయని ప్రశంసించారు.

ఏపీ ఎన్ఆర్‌టీ గల్ఫ్ రీజనల్ కోఆర్డినేటర్ ఓలేటి దివాకర్ నాయుడు మాట్లాడుతూ... 2016లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మానస పుత్రికగా ఏర్పాటైన APNRT(Andhra Pradesh Non-Resident Telugu Society) ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రుల సంక్షేమం కోసం నిరంతరం సేవలందిస్తోందన్నారు. ముఖ్యంగా గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న ప్రవాస భారతీయుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషిచేస్తోందన్నారు. 2016 నుంచే కువైట్‌లో ఏపీ ఎన్ఆర్‌టీ సేవలు ప్రారంభించి, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తానుముందుండి పనిచేసిన తొలి కార్యకర్తల్లో ఒకడిగాఉండడం తనకు గర్వకారణమని తెలిపారు.

కొత్తగా నియమితులైన కోఆర్డినేటర్లు, అలాగే ఇటీవల ప్రవాసంలోకి వచ్చిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఏపీఎన్ఆర్‌టీ లక్ష్యాలు,విధి విధానాలు,సేవలపై పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కోఆర్డినేటర్లు ప్రజలతో నిరంతరం అనుసంధానమై, వారికి అవసరమైన సేవలు సకాలంలో అందేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

ఏపీ ఎన్ఆర్‌టీ గల్ఫ్‌రీజనల్ కోఆర్డినేటర్ ముస్తాక్ ఖాన్ మాట్లాడుతూ... ఏపీ ఎన్ఆర్‌టీ ద్వారా అందిస్తున్న బీమా పథకాలు, అత్యవసర సహాయ సేవలు, ప్రత్యేక సహాయ కేంద్రాలు మరియు ఇతర సంక్షేమ కార్యక్రమాలు ముఖ్యంగా ఆర్థికంగా బలహీన వర్గాల ప్రవాస భారతీయులకు ఎంతో ఉపయోగపడుతున్నాయని, ఈసేవలను మరింత మందికి చేరేలా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

టీఎస్‌కే కమిటీ సభ్యులు గున్నం శ్రీనివాస్ మాట్లాడుతూ... కువైట్‌లో ఇలాంటి ప్రజలకు ఉపయోగపడే అవగాహన కార్యక్రమం నిర్వహించడం ఎంతో అభినందనీయమని,సర్–2026 మరియు ఏపీ ఎన్ఆర్‌టీ సేవల గురించి ఇప్పటివరకు తనలాంటి చదువుకున్న వ్యక్తులకు కూడా పూర్తి స్థాయిలో అవగాహన లేదని, ఈ సమావేశం ద్వారా అనేక కొత్త విషయాలు తెలుసుకున్నానని తెలిపారు. ప్రవాస భారతీయులకు ఉపయోగపడే ఇటువంటి విలువైన కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన సమావేశాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు.

ఎన్ఆర్ఐ సభ్యులు రాజశేఖర్ యాదవ్ మాట్లాడుతూ... ప్రభుత్వ ప్రతినిధులుగా పార్టీలకు అతీతంగా ప్రతి ప్రవాసాంధ్రుడికి సర్–2026పై అవగాహన కల్పించడం మనందరి బాధ్యత అని, గతం నుంచే ఏపీ ఎన్ఆర్‌టీ ఎన్నో సామాజిక కార్యక్రమాలతో అనుబంధం కలిగి ఉన్న అనుభవాన్ని పంచుకుంటూ, సంస్థ ద్వారా అందుతున్న సేవలను మరింత విస్తృతంగా ప్రజలకు చేరవేయాలని, సేవా దృక్పథంతో పనిచేస్తే ఎక్కువ మంది ప్రవాసాంధ్రులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్ఆర్‌టీ కువైట్ కోఆర్డినేటర్లు సత్య సాయిబాబా, దొడ్డిపల్లి సుబ్బారాజు, ఈశ్వర్ చాపలమడుగు, మహబూబ్ బాషా,రాజశేఖర్ యాదవ్, ప్రసాద్,మహేందర్‌నాథ్, హరీష్, ములకల రవి, వంశీ కపెర్ల, సికందర్, నాగేశ్ నాయుడు, భాస్కర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# చాపురంలో గొడ్డలిపార్టీ భూబకాసురులు

- కబ్జా కోరులంతా ఆ పార్టీలోనే ఉన్నారు
- యజమానులు బతికుండగానే నకిలీ డెత్ సర్టిఫికెట్లు
- ఫోర్జరీ కాగితాలతో రూ.4 కోట్ల భూ దోపిడీ
- బెదిరింపులతో 'వెబ్‌ల్యాండ్' రికార్డులు మార్చేశారు
- కూటమి ప్రభుత్వంలో వారి పాపం పండింది
- వారి నిర్వాకాలకు జగన్‌రెడ్డి ఏం చెబుతారు?
- టీడీపీ అధికార ప్రతినిధి మద్దిపట్ల సూర్యప్రకాశ్ ధ్వజం

మంగళగిరి(చైతన్యరథం): రైతుల భూములను కబ్జా చేసిన బకాసురులకు విధ్వంసకారి జగన్ అండగా నిలి చారని టీడీపీ అధికార ప్రతినిధి మద్దిపట్ల సూర్యప్రకాశ్ ధ్వజమెత్తారు.. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయం లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు "ఒక్క ఛాన్స్ ఇవ్వండి రాజన్న రాజ్యం తెస్తా, రామరాజ్యం తెస్తా" అని నమ్మించారు. 2019 నుంచి 2024 వరకు గత ఐదేళ్లు జగన్‌రెడ్డి అండతో కోట్లు మేసిన కబ్జాకోరు లంతా ఇప్పుడు పుట్టలోంచి పాముల్లాగా ఒక్కొక్కరిగా బయటకు వస్తున్నారు.నాడు అధికార గర్వంతో బుసలు కొట్టిన ఈ భూబకాసురుల అసలు రంగు, వారు చేసిన క్రిమినల్ స్కెచ్‌లు నేడు ఆధారాలతో సహా బట్టబయల వుతున్నాయని వివరించారు. నాడు వైసీపీ ఎమ్మె ల్యేలు, మంత్రులు 'నకిలీ పత్రాలు - ఫోర్జరీ సంతకాలతో' భూ మాఫియాసామ్రాజ్యాన్ని నిర్మించారు.నదులు,చెరువులు, అటవీ ప్రాంతాల మీద గద్దల్లా వాలిపోయి ప్రజలను ఏవిధంగా పీడించుకుతిన్నారో ప్రజలందరికీ తెలుసు. బతికున్న వారిని చనిపోయి నట్లు సృష్టించ డం, అటవీ భూములను సొంత ఆస్తులుగా మార్చుకోవడం, చివర కు అగ్రిగోల్డ్ బాధితుల భూములను కూడా వదలని వీరి బకాసుర హస్తం జగన్‌రెడ్డి అండదండలతో యథేచ్ఛగా సాగిందని ధ్వజమెత్తారు.

## తమ్మినేని సీతారాం పన్నాగం

తమ్మినేని సీతారాం ఆముదాలవలస నుంచి పోటీ చేస్తున్నాడు, మంచోడు, సౌమ్యుడు అని గొడ్డలి పార్టీ స్వాతిముత్యం చెప్పాడు. మంచోడన్న సీతారాం ముంచే శాడు. దొంగ డిగ్రీ సర్టిఫికెట్‌లతో మాయ చేశాడని తెలుసు..మరి బతికున్న మనిషికి డెత్ సర్టిఫికెట్ తెచ్చిన ఘనుడు తమ్మినేని సీతారాం. ఆయన భార్య వాణి, కుమారుడు వెంకట శ్రీరామ చిరంజీవి నాగ్ (నాని) ప్రధాన సూత్రధారులుగా శ్రీకాకుళం చాపురంలో సాగించిన భూకబ్జా పర్వం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. హైదరాబాద్‌లో స్థిరపడిన అసలు యజమాని జయకిశోర్ ఆస్తిని కొట్టేయడానికి లేఔట్ ఓనర్ అందవరపు గోవిందరాజులు బతికుండగానే చనిపో యినట్లు నకిలీ డెత్ సర్టిఫికెట్ సృష్టించారు. ఒడిశాకు చెందిన 'అడబాల రజని' అనే మహిళను వారసురాలిగా చూపిస్తూ నకిలీ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ పుట్టించారు. 922 గజాల స్థలాన్ని తమ్మినేని కుమారుడు 'నాని' పేరిట రిజిస్ట్రేషన్ చేయడం కోసం తమ్మినేని డిగ్రీ కళాశాల సిబ్బందితోనే సాక్షి సంతకాలు పెట్టించా రు.



బాధితుడు సీఎంఓను ఆశ్రయించడంతో పోలీసులు రంగం లోకి దిగి సబ్ రిజిస్ట్రార్ అరుణతో సహా 13 మందిపై కేసు నమోదు చేసి 8 మందిని 14 రోజుల రిమాండ్‌కు తరలించారు. అప్పుడు వైసీపీ ఎందుకు స్పందించలేదు? 'హే రామ్' అంటే 'పారిపో సీతారాం' అని ఈ విషయాలను బట్టి స్పష్టమౌతోందని వ్యాఖ్యానించారు. సీదిరి అప్పలరాజు కొడుకు ఒక వ్యక్తిని చంపితే "చిన్న పిల్లోడు తెలియక యాక్సిడెంట్ చేస్తే కేసు పెడతారా" అంటూ మీడియా ముందుకు వచ్చి చెప్పడం సిగ్గుచేటని మండిపడ్డారు.

## బొల్లా 'వెయ్యి కోట్ల' నకిలీ జీవోల కుంభకోణం

బొల్లా బ్రహ్మనాయుడు మన రాష్ట్రంలో అయితే తొలుతీస్తారని తెలిసి పక్క రాష్ట్రంలో 'వెయ్యి కోట్ల' నకిలీ జీవోల కుంభకోణానికి తెరలేపారు. ఎకరా రూ.100 కోట్ల వరకు విలువ పలికే గండిపే ట పరిధిలోని సర్వే నంబర్ 18లో ఉన్న దాదాపు 100 ఎకరాల ప్రభుత్వ భూమిని కాజేసేందుకు బ్రహ్మనాయుడు, ఆయన బంధు వు బొల్లా రమేష్‌లు భారీ స్కెచ్ వేశారు. మొదటగా 9 ఎకరాల 28 గుంటల స్థలాన్ని ప్రభుత్వం క్రమబద్ధీకరించినట్లు నకిలీ జీవో లు సృష్టించారు. ఈ మొదటి ప్లాన్ సక్సెస్ అయితే మిగతా వందెకరాలు నొక్కేయాలని స్కెచ్ వేశారు. ఈ నకిలీ పత్రాల సృష్టి కోసం ప్రధాన సూత్రధారి వెల్ది రాధాకృష్ణకు రూ.4 కోట్లు, బృందంలోని లాయర్, ఇతరులకు మరో రూ.4 కోట్లు లంచాల రూపంలో పంపకాలు జరిగాయి. గొడ్డలి పార్టీ స్వాతిముత్యం వీళ్ళని 'మంచోడు, సౌమ్యుడు' అని సర్టిఫికెట్ ఇచ్చాడు. మరి వీళ్ళను ఎందుకు జగన్‌రెడ్డి అరెస్ట్ చేయలేదు? సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.

## భూమన కరుణాకర్‌రెడ్డి - నదీ పరివాహక దోపిడీ

"త్యాగస్వరూపుడిని" అని చెప్పుకుంటూ తిరుపతి ప్రజలను వంచించిన భూమన కరుణాకర్‌రెడ్డి ఆధ్యాత్మిక నగరాన్ని అక్రమా లకు అడ్డాగా మార్చారు. సాక్షాత్తూ స్వర్ణముఖి నదీ పరివాహక ప్రాంతంలోని 9 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి తన తోటలో కలిపేసుకోవడం భూమన 'భూ' దాహానికి నిదర్శనం. తన కబ్జాకు అడ్డు చెప్పిన రెవెన్యూ అధికారులను బదిలీ చేయిం చడం, వారిపై ఒత్తిడి తేవడం ద్వారా తిరుపతిని తన జాగీరుగా మార్చుకున్నారు. అభివృద్ధి పేరుతో తన కుమారుడు అభినయ్ రెడ్డితో కలిసి టీడీఆర్ బాండ్ల జారీలో భారీ అక్రమాలకు పాల్పడి కోట్లాది రూపాయల ప్రజల సొమ్మును కొల్లగొట్టారు. గోరక్షణ పేరుతో నటిస్తూనే గోశాలల్లో జరిగిన గోవుల మరణాలను రాజకీ య ప్రయోజనాల కోసం వాడుకున్న నీచ చరిత్ర భూమనది. నీతి, నిజాయితీ గురించి ఉపన్యాసాలు ఇచ్చే భూమన, స్వర్ణముఖి నదిని సైతం ఆక్రమించడం ఏ రకమైన నైతికత? భక్తుల మనోభావాల తో ఆడుకుంటూ బాండ్ల దందా చేయడం జగన్‌రెడ్డి నేర్పిన విద్యేనా? అని ప్రశ్నించారు.

## సజ్జల కుటుంబ అటవీ భూముల కుంభకోణం

జగన్‌రెడ్డి హయాంలో ప్రభుత్వ సలహాదారుగా సర్వాధికారాలు చలాయించిన సజ్జల రామకృష్ణారెడ్డి కుటుంబం అటవీ భూము లను దర్జాగా కొట్టేసింది. సీకే దిన్నె మండలంలో చిత్తూరు-కర్నూలు జాతీయ రహదారి పక్కన ఉన్న సజ్జల కుటుంబానికి చెందిన 146 ఎకరాల్లో ఏకంగా 55 ఎకరాల వరకు అటవీ భూమి ఉన్నట్లు సంయుక్త సర్వేలో తేలింది. ఒంటిమిట్ట మండ లంలో అటవీశాఖకు కేటాయించిన భూముల్లో పర్యవేక్షణ లోపాన్ని ఆసరాగా చేసుకుని ఈ కబ్జా సాగింది. సజ్జల సందీప్‌రెడ్డి (71.49 ఎకరాలు), సజ్జల జనార్దన్‌రెడ్డి (16.85 ఎకరాలు), వై.సత్య సందీప్‌రెడ్డి (21.46 ఎకరాలు)తో సహా సజ్జల విజయ కుమారి పేరిట ఉన్న భూముల్లో ఈ భారీ అక్రమాలు రుజువ య్యాయి. దీనిపై జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.

## జోగి రమేష్ అగ్రిగోల్డ్ భూముల స్వాహా

చంద్రబాబుని ఎంత తిడితే అంత వైసీపీలో బలం పెరుగుతుందని జోగి రమేష్.. వారి ఇంటిపై దాడికి వెళ్లాడు. ఈడీ అటాచ్ చేసి బ్లాక్‌లిస్ట్‌లో పెట్టిన విజయవాడ రూరల్ అంబాపురంలోని అగ్రిగోల్డ్ నిషేధిత భూములపై 'జోగి' కన్ను పడింది. నిషేధిత భూమి సర్వే నం. 87లో ఉండగా, దానిని 88లో ఉన్నట్టు చూపి ఫోర్జరీ డాక్యుమెంట్లతో తన కుమారుడు జోగి రాజీవ్, బాబాయి వెంకటేశ్వరరావు పేర్లతో 2022లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ రోడ్లను కలిపేసి మొత్తం 2,194.60 చ.గ. భూమిని చుట్టూ గోడ నిర్మించి ఏడు ప్లాట్లుగా విభజించి రూ.10 కోట్లకు పైగా సొమ్ము చేసుకున్న బాగోతాన్ని ఏసీబీ, సీఐడీ అధికారులు బట్టబ యలు చేశారు. ఈయన కూడా చాలా మంచోడు, సౌమ్యుడు అని స్వాతిముత్యం జగన్‌రెడ్డి చెప్పారు.

## కాటసాని రామిరెడ్డి ఎస్సార్బీసీ భూముల స్వాహా

బనగానపల్లె మాజీ వైకాపా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అధికార దుర్వినియోగానికి పరాకాష్టగా నిలిచారు. బహిరంగ మార్కెట్‌లో రూ.15 కోట్లకు పైగా విలువ చేసే 3 ఎకరాల అత్యంత కీలకమైన ప్రభుత్వ భూమిని (ఎస్‌ఆర్‌బీసీ బఫర్ జోన్) అక్రమంగా ఆక్ర మించారు. గతంలో చనిపోయిన తన కుమారుడి సమాధి చుట్టూ భవిష్యత్తులో కాలువ వెడల్పు పనులకు కేటాయించిన ప్రమాద కరమైన బఫర్ జోన్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా భారీ ఘాట్, ప్రహరీ గోడ, ప్రైవేట్ పార్కును (స్మృతివనం) నిర్మించేశారు. అధికారులపై రాజకీయ ఒత్తిడి తెచ్చి నిబంధనలకు విరుద్ధంగా ఎన్‌వోసీ రాయించుకున్న విషయం ప్రజలకు తెలుసని పేర్కొన్నారు.

## ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి 350 ఎకరాల కబ్జా

రాజంపేట వైకాపా ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి, ఆయన కుటుంబసభ్యులు క్షేత్రస్థాయిలో సాగించిన అక్రమ భూదందాలను రెవెన్యూ యంత్రాంగం పక్కా ఆధారాలతో నిగ్గుతేల్చింది. రాజం పేట మండలంలో ఏకంగా 350 ఎకరాల ప్రభుత్వ, అటవీ భూములను అడ్డగోలుగా తమ ఖాతాల్లోకి మార్చేసుకున్నారు. పాత అడంగల్, డీకేటీ వంటి 8 రకాల రికార్డులను పరిశీలించగా.. 2014, 2015, 2018, 2021 సంవత్సరాల్లో ఎలాంటి యాజ మాన్య పత్రాలు లేకుండానే వందలాది ఎకరాలను వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేసుకున్నారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులైన ఆకేపాటి జ్యోతి, సుజన, సాయిఅఖిల్ రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డిల పేరిట ఈ భూములను అక్రమంగా బదలాయించారు. ఇది కేవలం ఒకరిద్దరు చేసిన తప్పు కాదు. వైసీపీ ప్రభుత్వం ఒక పద్ధతి ప్రకారం సాగించిన రాష్ట్ర వ్యాప్త భూ దోపిడీ. తమ్మినేని నుంచి జోగి రమేష్ వరకు అందరూ నకిలీ పత్రాలనే ఆయుధంగా వాడుకున్నారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలను వైసీపీ కార్యాలయాలుగా మార్చేశారు. ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి అండదండలు ఉన్నాయనే ధైర్యంతోనే ఈ నేతలు సామాన్యుల భూములపై పడ్డారు. భూము లను కాపాడాల్సిన పాలకులే కబ్జాదారులుగా మారితే సామాన్యుడి ఆస్తికి రక్షణ ఎక్కడ? ఈ అరాచక శక్తులను రాజకీయంగా బొంద పెట్టాల్సిన సమయం ఆసన్నమైందని వ్యాఖ్యానించారు.

## పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ భూముల కబ్జా

పెద్దాయన మంచి చేస్తాడని భావిస్తే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంగళంపేట అటవీ భూముల కబ్జా, అక్రమ నిర్మాణాలకు పాల్ప డ్డారు. ఫెయిర్ అడంగల్ ప్రకారం సర్వే నంబర్లు 295, 296 లలో కేవలం 23.69 ఎకరాలు మాత్రమే ఉండగా, వెబ్‌ల్యాండ్‌లో 77.54 ఎకరాలు, 10-1 అడంగల్‌లో 86.65 ఎకరాలుగా మార్చి చివరకు క్షేత్రస్థాయిలో 104 ఎకరాల అటవీ భూమిని కబ్జా చేశారు. కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ అనుమతులు లేకుండా అధికార బలంతో అటవీ భూమిని కబ్జా చేసి విలాసవంతమైన భవనాన్ని నిర్మించారు. తన ఫామ్‌హౌస్‌కు వెళ్లడానికి మార్కెట్ యార్డ్ నిధులతో ఏకంగా 5 కిలోమీటర్ల పొడవైన రోడ్డును నిర్మించుకున్నారు. భవనం చుట్టూ 15-20 అడుగుల ఇనుప కంచె వేయడంతో ఏనుగులు, పులులు వంటి వన్యప్రాణులు పక్కనే ఉన్న రైతుల పొలాలపై పడి పంటలను నాశనం చేస్తున్నాయి. పీలేరులో రూ.400 కోట్ల భూ కుంభకోణంలో పెద్దిరెడ్డి, మిథున్ రెడ్డిల హస్తం ఉందని ఆధారాలతో సహా బయటపడింది. తిరుపతి రాయల్ నగర్‌లోని బుగ్గవరం భూముల్లో 3 ఎకరాలు ఆక్రమించి ఇల్లు నిర్మించడమే కాకుండా, కార్పొరేషన్ నిధులు రూ.19 లక్షల తో సీసీ రోడ్లు వేయించుకుని సొంత గేట్లు పెట్టుకున్నారు. పెద్దిరెడ్డిని 'మంచోడు' అన్న స్వాతిముత్యం ముంచేసేవాడని, 'సౌమ్యుడు' అంటే సద్దేసే వాడని ప్రజలు గమనించారు. అందుకే 11 సీట్లకే పరిమితం చేశారని ధ్వజమెత్తారు.

అంతేకాదు పెద్దాయన అంబటి రాంబాబు గురించి మాట్లాడుతూ జగన్‌రెడ్డి "అంబటి మాట కటువుగా ఉంటుంది గాని" అన్నాడు. జగన్‌రెడ్డికి నిజం చెబితే తల వెయ్యి ముక్కలవుతుందనే శాపం ఉందేమో గాని నిజం మాట్లాడడం మానేశాడు. 'తేడా గాళ్లందరూ వైసీపీ పార్టీలోనే ఉన్నారా?' అని నాకు అనుమానం కలుగుతోంది. కొడాలి నాని, వల్లభనేని వంశీ, పేర్ని నాని వీరంతా తెలుగుదేశం పార్టీలో ఉన్నవారే. కానీ ఆ రోజుల్లో ప్రతిపక్ష పార్టీలో ఉన్న వాళ్ల కుటుంబసభ్యుల క్యారెక్టర్ల మీద అసహ్యంగా మాట్లాడ లేదు. కానీ ఇప్పుడు మీ పార్టీలోకి వచ్చాక ఎందుకు అలా మాట్లా డుతున్నారు? ఈ స్వాతిముత్యం పార్టీ తరపున సమాధానం చెప్పా లి. దేవినేని అవినాష్ కూడా టీడీపీలో ఉన్నప్పుడు ప్రజా సమస్య లపై పోరాటం చేశాడు. మీ పార్టీలోకి వచ్చాక దేవాలయం లాంటి మా పార్టీ కార్యాలయంపై దాడి చేశాడు. 2024లో కూటమి అధికారంలోకి వచ్చాం. ఆయనైనా మా నాయకులు పొరపాట్లు, తప్పులు చేస్తే వెంటనే యాక్షన్ తీసుకుంటున్నాం. పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నాం, కఠిన చర్యలు తీసుకుంటున్నాం. నిన్న గుం టూరులో జరిగిన ఘటనకు వెంటనే చర్యలు తీసుకుని సస్పెండ్ చేసింది మా ప్రభుత్వం. సత్యవేడు ఎమ్మెల్యే వీడియో బయటకు వస్తే గంటలోపు చర్యలు తీసుకుంది. పొరపాట్లు జరిగితే తక్షణమే చర్యలు తీసుకుంటున్నాం. ప్రజలు చాలా తెలివైనవాళ్లు, అన్నీ గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు.

# వేగంగా జల్‌జీవన్ మిషన్, అమరజీవి జలధార

- ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశం
- నాణ్యతను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలిస్తా
- గడువులోపు ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు
- ప్రాజెక్టుల పురోగతిపై అధికారులతో సమీక్ష





అమరావతి(చైతన్యరథం): ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో ఈసారి రాష్ట్ర వ్యాప్తంగా అధిక ప్రాంతాలు తాగునీటి ఎద్దడి సమస్యను ఎదుర్కొనే అవకాశం ఉందని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉండే పల్నాడు-ప్రకాశం లాంటి ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని దిశా నిర్దేశం చేశారు. జల్‌జీవన్ మిషన్, అమరజీవి జలధార పథకంలో భాగం గా పల్నాడు-ప్రకాశం ప్రాంతాల్లో చేపట్టిన మెగా వాటర్ గ్రిడ్ పథకాల పనులు నిర్ణీత గడువులోపు పూర్తి కావాలని ఆదేశించారు. బుధవారం పల్నాడు-ప్రకాశం మెగా వాటర్ గ్రిడ్ పథకాల పనుల పురోగతిపై గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులతో సమీక్షించారు. పనుల పురోగతిని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు వివరిం చారు. రెండు మెగా ప్రాజెక్టుల అంచనా వ్యయం దాదాపు రూ. 2,500 కోట్లు కాగా అందులో రూ.1,290 కోట్ల అంచనా వ్యయంతో ప్రకాశం జిల్లాలోని ఏడు నియోజకవర్గాల పరిధిలో 593 ఆవాసాలకు తాగునీరు అందించే లక్ష్యంతో ప్రకాశం మెగా వాటర్ గ్రిడ్ పథకానికి సంబంధించి ఇంటేక్ వెల్ నిర్మాణం పను లు 40 శాతానికి పైగా పూర్తయ్యాయి. 119 మిలియన్ లీటర్ల నీటి శుద్ధి ప్లాంట్ పనులు, సంపులు, గ్రౌండ్ లెవల్ బ్యాలెన్స్ రిజర్వా యర్ పనులు పురోగతిలో ఉన్నాయి. ప్రకాశం వాటర్ గ్రిడ్ పథకం కింద ఇప్పటివరకు 53 కిలోమీటర్ల మేర పైపులైన్ల నిర్మాణం పూర్తి చేసినట్టు వివరించారు. రూ.1,200 కోట్లతో చేపట్టిన పల్నాడు వాటర్ గ్రిడ్ పథకాన్ని 235 ఆవాసాలకు తాగునీరు అందించే లక్ష్యంతో ప్రారంభించగా ఇప్పటికే 152 కిలోమీటర్ల మేర పైపు లైన్ నెట్‌వర్క్ పూర్తయింది. ఇన్‌టేక్ వెల్స్, రిజర్వాయర్లు, ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం పనులు కూడా పురోగతిలో ఉన్నట్టు తెలిపారు. ఇప్పటికే రూ.95 కోట్లు విలువ చేసే పనులు పూర్తి చేసినట్టు తాగునీటి సరఫరా విభాగం అధికారులు వివరించారు.

అనంతరం పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ తాగునీటి సమస్యతో ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులుపడుతున్న పల్నాడు, ప్రకాశం ప్రాంతాల ప్రజలకు ఈ ప్రాజెక్టులు జీవనాధారంగా మారనున్నాయి. ఈ రెండు ప్రాంతాల్లో జల్ జీవన్ మిషన్ కింద చేపట్టిన అమరజీవి జలధార మెగా వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులు చాలా కీలకమైనవి. వీటి నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, నిర్ణీత గడువులోపు ఈ రెండు ప్రాజెక్టులను పూర్తి చేస ప్రతి ఇంటికీ తాగునీటి సౌకర్యం అందుబాటులోకి తీసుకు రావడానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా చేపట్టాలని, భుజం శస్త్ర చికిత్స నుంచి పూర్తిగా కోలుకున్న తర్వాత పనుల పురోగతిని స్వయంగా పరిశీలిస్తానని తెలిపారు. పల్నాడు, ప్రకాశం మెగా వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులు పూర్తయితే ఈ రెండు ప్రాంతాల పరిధి లోని సుమారు 10 నియోజకవర్గాల పరిధిలో 16 లక్షల మందికి పైగా ప్రజలకు శాశ్వత తాగునీటి భద్రత ఏర్పడుతుందని తెలిపారు.

# రాష్ట్ర వ్యాప్తంగా 'సంజీవని' అమలుకు టెండర్లు

- డిజిటల్ వైద్యసేవల్లో అనుభవం ఉన్న వారు అర్హులు
- 5 కోట్లకు పైగా ప్రజల ఆరోగ్య రికార్డుల నిక్షిప్తం
- ఏకీకృత విధానంలో వైద్యసేవలు మెరుగుకు చర్యలు
- వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్

అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యసేవల్ని అందించడంలో నూతనఅధ్యాయం సృష్టించనున్న 'సంజీవని' పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం టెండర్లను ఆహ్వానించింది.సంజీవని (ఇంటిగ్రేటెడ్ డిజిటల్ కేర్ కోఆర్డినేషన్ అండ్ హెల్త్ కేర్ డెలివరీ సిస్టం) అమలుకు అవసరమైన విస్తృతమైన, పటిష్టమైన సమీకృత సాంకేతిక వేదికను రూపొందించి ఐదేళ్ల పాటు సేవలందించేందుకు సంబంధించిన పలు నిబంధనలతో కూడిన ఆర్ఎఫ్‌పీ (రిక్వస్ట్ ఫర్ పార్టిసిపేషన్)ని ప్రభుత్వం బుధవా రం వెల్లడించింది. ఈ ఆర్ఎఫ్‌పీకి సంబందించిన వివిధ అంశాలపై ఉన్నతాధికారులతో సమగ్రంగాచర్చించి మంగళవారం వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదించారు. ఈ పథకానికి సంబంధించిన వివిధఅంశాలను నిర్ణీత కాలపరిమితిలో అమలుపరిచేలా నిరంతర పర్యవేక్షణతో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## కాల పరిమితులు, అర్హతలు ఇవే

ప్రీ బిడ్ మీటింగ్-జూలై 27, ప్రీ బిడ్ మీటింగ్‌లో ఉత్పన్న మయ్యే అంశాలపై వివరణ జూలై 31,టెండర్ల దాఖలుకు ఆఖరు తేదీ ఆగస్టు 14వరకు ఉంది. టెక్నికల్ బిడ్ మదింపు ఆగస్టు 19,ఫైనాన్షియల్ బిడ్ మదింపు ఆగస్టు 31 వరకు ఉంది. టెండర్లపై తుది నిర్ణయం సెప్టెంబర్ 7న తీసుకుంటారు.వేగంగా విస్తరిస్తున్న డిజిటల్ వైద్యసేవల రంగంలో అనుభవం ఉన్న భారతీయ సంస్థలు టెండర్లు వేయడానికి అర్హులుగా పేర్కొం టూ వివిధ జాతీయ, రాష్ట్ర ఆరోగ్య పథకాల కింద సేవలందించిన అనుభవం ఉండాలని, అందుకు సంబంధించి గత మూడేళ్ల అనుభవాన్ని పరిగణలోకి తీసుకుంటామని ప్రభుత్వం వెల్లడించింది. సంజీవని పథకం ప్రధానంగా డిజిటల్ సాంకేతికత ఆధారంగా అమలుకానున్నందున క్యూసీబియస్ విధానంలో టెండర్లపై తుది నిర్ణయాన్ని తీసుకుంటామని, సాంకేతిక సామర్థ్యానికి 70శాతం, ఆర్థిక స్థోమతకు 30శాతం మార్కులుంటాయని ఆర్ ఎఫ్‌పీలో ప్రభుత్వం తెలియపరిచింది.



## సంజీవనితో నూతన అధ్యాయం

కుప్పంలో గత జూలైలో పైలట్ ప్రాజెక్టుగా అమలు పరిచిన సంజీవని పథకాన్ని త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 28 జిల్లాల్లో అమలుపరిచేందుకు బుధవారం టెండర్లను ఆహ్వానించామని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఈ పథకం కింద రాష్ట్రంలోని మొత్తం 5 కోట్లకు పైగా ఉన్న ప్రజల ఆరోగ్య స్థితిగతులను నిక్షిప్తం చేసి వివిధ అంశాల్లో వచ్చే మార్పులను ఎప్పటికప్పుడు నమోదే చేసి ప్రజల ఆరోగ్య చరిత్ర ఆధారంగా తగు చికిత్సల కోసం డాక్టర్లతో సంప్రదింపుల సమయాలను ఏర్పాటుచేసి టెలీ కన్సల్టేషన్లు, వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా వైద్యసేవలు అందించే సదుపాయాన్ని కల్పించడమే ముఖ్యఉద్దేశమని వివరించారు.డిజిటల్ ప్లాట్‌ఫాం ఆధారంగా అమలుకానున్న సంజీవని పథకం వల్ల సుదూర ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు కూడా వైద్య సేవలం దుతాయని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా తమ ఆరోగ్య రక్షణ కోసం పౌరులు తమ జేబుల్లోంచి పెట్టే వ్యయాన్ని తగ్గించ నున్నామని తెలిపారు. కాగా ప్రజల ఆరోగ్యానికి సంబంధించి 12ప్రధాన అంశాలను సంజీవని పథకంలో ప్రభుత్వం పొందుపరిచింది. ఇవి తల్లి-నవజాత. పిల్లల ఆరోగ్యం,రిప్రొడక్టివ్ హెల్త్, సంక్రమిక మరియు అసంక్రమిక వ్యాధులు, మానసిక ఆరోగ్యం, దంత ఆరోగ్యం, కన్ను-ఈన్‌ఎన్‌టీ సంరక్షణ, ట్రామా కేర్, ఉపశమన వైద్యం,పెద్దల ఆరోగ్యం, వైద్య నిర్ధారణ పరీక్షలు, ఉచిత మందుల సరఫరా ప్రధానమైనవి.



# దానయ్య కుటుంబానికి అండగా ఉంటాం

- గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి
- సీదిరి బాధిత కుటుంబానికి రూ.5 లక్షలు

పలాస(చైతన్యరథం): పలాసలో ఇటీవల మాజీమంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడి దాష్టీకానికి బలైపోయిన యాదవ సామాజి కవర్గానికి చెందిన దుబ్బ దానయ్య కుటుంబానికి గృహనిర్మాణం, సమాచార మంత్రి కొలుసు పార్థసారథి అండగా నిలిచారు. పలాస లోని దానయ్య ఇంటికి వెళ్లి, దుఃఖంలో ఉన్న ఆ కుటుంబాన్ని పరామర్శించారు.

దానయ్య కుటుంబ పరిస్థి తులపై ఆరాతీశారు. వారి దీనస్థితిని చూసి చలించిపోయారు. కొలుసు పెదరెడ్డయ్య చారిటబుల్ ట్రస్ట్, యాదవ సంఘం తరపున రూ.5 లక్షలు ఆర్థిక సాయాన్ని కుటుంబసభ్యులకు అందజే శారు. ఆ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.

తన వంతుగా ఏ అవసరం వచ్చినా వ్యక్తిగతంగా అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలాస శాసనసభ్యులు గౌతు శిరీష, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్, యాదవ సంఘం సీనియర్ నాయకులు రొండి కృష్ణయాదవ్, కూటమి నాయకులు, కార్యకర్తలు, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

చైతన్యరథం




# దేవుడి సొమ్ము దేవుడికే

## భక్తి, ధర్మం, విశ్వాసానికి పునరుజ్జీవం

ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో ఆలయాల గురించి మాట్లాడితే భక్తుల మనసులో బాధ ఎక్కువగా కనిపించేది. దేవాలయాల భద్రతపై సందేహాలు, ఆలయ ఆస్తుల పరిరక్షణపై ఆందోళనలు, సనాతన ధర్మంపై జరుగుతున్న వరుస సంఘటనలు భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీశాయి. దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాల కంటే వివాదాల కేంద్రాలుగా మారిన పరిస్థితులు కనిపించాయి. అయితే గత రెండేళ్లలో పరిస్థితి పూర్తిగా మారింది. "దేవుడి సొమ్ము దేవుడికే... ధర్మ రక్షణే ప్రభుత్వ బాధ్యత" అనే భావనతో చేపట్టిన చర్యలు ఆలయాలపై భక్తుల్లో కొత్త విశ్వాసాన్ని నింపాయి. రెండు సంవత్సరాల కాలంలో దేవదాయ వ్యవస్థలో జరిగిన మార్పులు కేవలం పరిపాలనా సంస్కరణలు మాత్రమే కాదు... కోట్లాది మంది భక్తుల మనోభావాలను గౌరవించే దిశగా తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలుగా నిలిచాయి.






### మేనిఫెస్టోలో చెప్పింది... ఆచరణలో చేసి చూపించిన పరిపాలన

ఎన్నికల సమయంలో దేవదాయ శాఖకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని ఇచ్చిన హామీలు కేవలం మాటలకే పరిమితం కాలేదు. మేనిఫెస్టోలో పేర్కొన్న 11 ధార్మిక హామీల్లో పది రెండేళ్లలోనే అమలులోకి రావడం విశేషం. ఆలయాల అభివృద్ధి, అర్చకుల సంక్షేమం, వేద పండితుల గౌరవం, ఆలయ ఆస్తుల రక్షణ, భక్తులకు మెరుగైన సేవలు, చిన్న దేవాలయాల అభివృద్ధి... ఇలా ప్రతి అంశంలోనూ స్పష్టమైన కార్యాచరణ కనిపించింది. హామీలను అమలు చేయడం ద్వారా ప్రభుత్వంపై భక్తుల్లో విశ్వాసం మరింత బలపడింది.

### చిన్న ఆలయాలకు పెద్ద అండ

రాష్ట్రవ్యాప్తంగా వేలాది చిన్న దేవాలయాలు ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బందిపడుతున్న పరిస్థితిని మార్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. రూ.50వేలు కంటే తక్కువ ఆదాయం ఉన్న 6,137 ఆలయాలకు ధూప, దీప నైవేద్యాల నిధిని నెలకు రూ.10వేలకు పెంచి అర్చకుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేసే విధానం అమల్లోక వచ్చింది. తద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న దేవాలయాల్లో కూడా నిత్య పూజలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. ఆర్థికంగా వెనుకబడిన ఆలయాలకు ఇది పెద్ద ఊరటగా మారింది.

### వేద పండితులకు గౌరవం...

### సనాతన సంప్రదాయాలకు బలం

వేద విద్యను కాపాడాలంటే వేద పండితులను గౌరవించాల్సిందే అనే భావనతో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వేద పండితుల గౌరవ వేతనాన్ని రూ.10వేల నుంచి రూ.15 వేలకు పెంచడం ద్వారా వారి సేవలకు తగిన గుర్తింపు లభించింది. అంతే కాదు... వేద విద్య పూర్తి చేసిన యువతకు ఆలయాల్లో ఉపాధి అవకాశాలు కల్పించే ప్రణాళికలను రూపొందించారు. సనాతన సంప్రదాయాలు తరతరాలకు అందేలా చర్యలు ప్రారంభమయ్యాయి.

### ఆలయాల భద్రతకు హైపవర్ వ్యవస్థ

ఆలయాలపై జరుగుతున్న దాడులు, భూముల ఆక్రమణలు, ఆస్తుల వివాదాలు గతంలో తీవ్ర ఆందోళన కలిగించాయి. ఈ పరిస్థితికి ముగింపు పలుకుతూ రాష్ట్ర స్థాయిలో డీజీపీ, పోలీసు ఉన్నతాధికారులు, దేవదాయ శాఖ కమిషనర్‌తో హైపవర్ కమిటీ ఏర్పాటు చేయబడింది. జిల్లా స్థాయిలో కలెక్టరు, ఎస్పీ, దేవదాయ అధికారులతో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి ఆలయాల భద్రతపై నిరంతర పర్యవేక్షణ ప్రారంభించారు. ఆలయ ఉత్సవాలు, పూజా విధానాల్లో అధికారుల జోక్యాన్ని తొలగించి వైదిక సంప్రదాయాల ప్రకారమే నిర్ణయాలు తీసుకునే విధానం అమలు చేయడం భక్తులకు మరింత సంతృప్తి కలిగించింది.

### ఆలయ భూములకు రక్షణ... రైతులకు న్యాయం

దేవదాయ శాఖ పరిధిలో ఉన్న లక్షల ఎకరాల భూముల పరిరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా 21,672 నోటిఫైడ్ ఆలయాలకు చెందిన సుమారు 4.48 లక్షల ఎకరాల ఆస్తుల సమగ్ర పరిశీలన ప్రారంభమైంది. గతంలో 22(ఎ) నిబంధనల కింద పొరపాటున లేదా వివాదాస్పదంగా నమోదైన భూములపై విచారణ చేపట్టి నిజమైన రైతులకు న్యాయం చేసే చర్యలు ప్రారంభమయ్యాయి. సంబంధిత రెవెన్యూ నివేదికల ఆధారంగా అర్హులైన భూ యజమానులకు ఎన్‌వోసీలు జారీచేసే ప్రక్రియ భూములపై నమ్మకాన్ని పెంచింది.

### గోదావరి పుష్కరాలకు మహా ప్రణాళిక

2027లో గోదావరి పుష్కరాలను ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక మహోత్సవంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే విస్తృత ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. జూన్ 26 నుంచి జూలై 7 వరకు జరిగే పుష్కరాల కోసం ప్రత్యేక రోడ్ మ్యాప్ రూపొందించారు. 12 మంది సభ్యులతో ఉన్నత స్థాయి కమిటీ, ప్రత్యేక అధికారిని నియమించడం ద్వారా సమన్వయంతో పనులు ముందుకు సాగుతున్నాయి. గోదావరి పరివాహక ప్రాంతంలోని 162 ఆలయాల పునర్నిర్మాణ పనులు రూ.71.60 కోట్లతో వేగంగా కొనసాగుతున్నాయి. పుష్కరాల నాటికి అన్ని పనులూ పూర్తి చేయాలనే లక్ష్యంతో అధికారులు పనిచేస్తున్నారు. 'గ్రీన్ పుష్కరాలు' భావనతో పర్యావరణహిత ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయి.

### దేవదాయ శాఖలో పారదర్శకతకు ప్రాధాన్యం

ఎన్నో సంవత్సరాలుగా నిలిచిపోయిన ప్రమోషన్ల ప్రక్రియ పూర్తయ్యింది. ఖాళీగా ఉన్న 342 పోస్టుల భర్తీకి పారదర్శక నోటిఫికేషన్ విడుదల చేశారు. బ్రాహ్మణ కార్పొరేషన్‌ను తిరిగి దేవదాయ శాఖలో విలీనం చేసి సంక్షేమ కార్యక్రమాలకు కొత్త ఊపునిచ్చారు. ఇది పరిపాలనలో సమర్థతను పెంచడంతో పాటు సేవల నాణ్యతను కూడా మెరుగుపరిచింది.

## తిరుమలలో సాంకేతిక విప్లవం

భక్తులకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు తిరుమలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సిస్టమ్ ఏర్పాటు అయ్యింది.క్యూ లైన్లు, ట్రాఫిక్, భద్రత, పారిశుధ్యం, భక్తుల రద్దీ నిర్వహణ... మొత్తం సాంకేతికత ఆధారంగా పర్యవేక్షణ జరుగుతోంది. ఈ ఆధునిక నిర్వహణ ఫలితంగా ఒకే నెలలో 25 లక్షల 46వేల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోవడం విశేషం. అర్చకులు, పరిచారకులు, పోటు కార్మికులు, ప్రసాదం పంపిణీ సిబ్బంది వేతనాలను పెంచడం ద్వారా వారి సంక్షేమానికి కూడా ప్రాధాన్యం ఇచ్చారు.

### ఆలయాల ఆదాయం... భక్తుల విశ్వాసానికి అద్దం

22 ప్రధాన ఆలయాల వార్షిక ఆదాయం రూ.182 కోట్ల నుంచి రూ.239 కోట్లకు పెరగడం కేవలం ఆదాయ వృద్ధి మాత్రమే కాదు... భక్తుల్లో విశ్వాసం పెరిగిన సంకేతం. ప్రతి సంవత్సరం సుమారు 2.70 కోట్ల మంది భక్తులు ప్రధాన ఆలయాలను సందర్శిస్తున్నారు. విజయవాడ దసరా, శ్రీశైలం మహాశివరాత్రి వంటి ఉత్సవాల్లో రికార్డు స్థాయిలో భక్తుల రద్దీ నమోదవ్వడం ఆలయాలపై పెరిగిన విశ్వాసానికి నిదర్శనం. 13 ప్రముఖ ఆలయాల ఉత్సవాలను రాష్ట్ర పండుగలుగా గుర్తించి ప్రత్యేక నిధులు కేటాయించడం ద్వారా సంప్రదాయాలకు మరింత గౌరవం లభించింది.

### ఆలయాలు... సామాజిక చైతన్య కేంద్రాలుగా

ఆలయాలను కేవలం పూజలకే పరిమితం చేయకుండా సామాజిక, సాంస్కృతిక చైతన్య కేంద్రాలుగా తీర్చిదిద్దే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. ఉగాది సందర్భంగా వేలాది మంది చిన్నారులకు ఉచిత అక్షరాభ్యాసాలు చేశారు. యోగా, ధ్యానం, ఏరువాక పౌర్ణమి వంటి కార్యక్రమాలను ఆలయాల ద్వారా ప్రజలకు చేరువ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆలయాల పరిసరాల్లో హరితహారం కార్యక్రమాలు చేపట్టారు.

## రెండేళ్లలో తిరిగి వచ్చిన విశ్వాసం

ఆలయాలు కేవలం ఆరాధనా స్థలాలు మాత్రమే కావు. అవి మన సంస్కృతికి ప్రతీకలు... మన విశ్వాసానికి నిలయాలు... మన ఆధ్యాత్మిక జీవనానికి ఆధారాలు.గత రెండేళ్లలో దేవదాయ శాఖలో జరిగిన సంస్కరణలు ఆలయాల పరిరక్షణ, భక్తుల సేవలు, అర్చకుల సంక్షేమం, వేద సంప్రదాయాల పరిరక్షణ, ఆలయ ఆస్తుల రక్షణ వంటి ప్రతి రంగంలో స్పష్టమైన మార్పు తీసుకొచ్చాయి. చిన్న ఆలయాల నుంచి తిరుమల వరకు, అర్చకుల నుంచి భక్తుల వరకు, వేద పండితుల నుంచి సామాన్య ప్రజల వరకు ప్రతి వర్గంలోనూ విశ్వాసాన్ని పునరుద్ధరించే ప్రయత్నాలు కనిపించాయి.

"రెండేళ్ల నమ్మకం" అంటే కేవలం పరిపాలనా మార్పు కాదు... దేవాలయాల గౌరవాన్ని తిరిగి నిలబెట్టడం, సనాతన ధర్మానికి బలమైన రక్షణ కల్పించడం, భక్తుల విశ్వాసాన్ని మరింత దృఢంగా మార్చిన ప్రయాణం.



**శశికుమార్**
తెలుగుదేశం సైనికుడు



# అబద్ధాల 'సాక్షి'గా...

# అభివృద్ధిపై విషం



**పచ్చకామెర్లు వచ్చినోడికి లోకమంతా పచ్చగా కనిపిస్తుందంటారు. రోజుకో అసత్య కథనం వండి వార్చుతూ కర పత్రాల్లా సాక్షి దినపత్రికను పంచిపెడుతున్న జగన్మోహన్ రెడ్డికి రాష్టానికి వస్తున్న పెట్టుబడులు కనిపించట్లేదు. అధికారంలో ఉన్నప్పుడు కంపెనీలను గొడ్డలి వేటుతో తరిమేసిన వైసీపీ నేతలకు రాష్ట్రంలో శంకుస్థాపనలు జరిగి యువతకు ఉద్యోగాలు కల్పిస్తున్న పరిశ్రమలు కనిపించట్లేదు పార్లమెంట్ సాక్షిగా ప్రశ్న అడిగిన ఎంపీ మిథున్ రెడ్డికి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ రెడ్డికి ... రాయలసీమ ప్రాంతంలో రూ.16,350 కోట్లతో పనులు ప్రారంభమైన కడప స్టీల్ ప్లాంట్, రూ.3వేల కోట్లతో కేవలం 11నెలల్లో పూర్తి చేసిన SAEL సోలార్ ప్లాంట్, రూ.3,100 కోట్లతో దాల్మియా సిమెంట్ విస్తరణ, రూ.16వేల కోట్లతో పుట్టపర్తిలో AMCA, గూగుల్, ఆర్సెలార్ మిత్తల్, రాయల్ ఎన్ ఫీల్డ్ కంపెనీలు కనిపించకపోవడం నిజంగా దౌర్భాగ్యం.**

## పార్లమెంట్ వేదికగా వైసీపీ బురదజల్లుడు

### కడప స్టీల్ నుంచి గూగుల్ వరకు.. పెట్టుబడులు కనిపించట్లేదా జగన్!



పార్లమెంట్‌లో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి..'DPIIT లేదా Invest India ట్రాక్ చేసిన పెట్టుబడి ప్రతిపాదనల్లో గత రెండేళ్లలో ఎన్ని ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యాయి?' అని మాత్రమే అడిగారు. అంటే ప్రశ్నే DPIIT/Invest India ట్రాక్ చేసిన ప్రాజెక్టులకు మాత్రమే పరిమితం. దానికి కేంద్ర ప్రభుత్వం కూడా అదే పరిధిలో 10 ప్రాజెక్టులు, రూ.6,962 కోట్ల పెట్టుబడి, 22,167 ఉద్యోగాల అంచనా అని సమాధానం చెప్పింది. సాక్షి మాత్రం DPIIT ట్రాక్ చేసిన పది ప్రాజెక్టుల సమాచారాన్ని తీసుకుని... "ఇదే ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన మొత్తం పెట్టుబడి" అన్నట్లుగా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఎక్కడైనా ఆంధ్రప్రదేశ్‌కు రూ.6,962 కోట్లే పెట్టుబడులు వచ్చాయి" అని చెప్పిందా? "రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న మొత్తం పెట్టుబడులన్నీ అబద్ధం" అని చెప్పిందా? అనేది సాక్షి పత్రిక పునః పరిశీలన చేసుకోవాలి. ప్రశ్నను దాచిపెట్టి సమాధానంలో ఒక భాగాన్ని మాత్రమే తీసుకుని ప్రజలను తప్పుదోవ పట్టించడం సాక్షికి ఇదేం కొత్త కాదు.

### 'సాక్షి' దాచిన నిజం

DPIIT/Invest India అన్ని ప్రాజెక్టులను ట్రాక్ చేయదు. సాధారణంగా పెద్ద పెట్టుబడులు, FDI ప్రాజెక్టులు, కేంద్ర అనుమతులు అవసరమయ్యే ప్రాజెక్టులు, Invest India ద్వారా ఫెసిలిటేట్ అవుతున్న ప్రాజెక్టులు, కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పర్యవేక్షించే పెట్టుబడులు మాత్రమే ట్రాక్ చేస్తుంది. గ్లోబల్ స్థాయి కంపెనీలు పెట్టుబడులు పెట్టాలనుకుంటే Invest India సహాయంతో రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుంటూ భూ కేటాయింపులు, రాయితీలు పొందుతుంది. ఇటువంటి సంస్థలను మాత్రమే Invest India ట్రాక్ చేస్తుంది. ఈ నిజాన్ని దాచి సాక్షి పత్రిక అబద్ధాలను ప్రచురించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోంది. పూర్తిస్థాయి పెట్టుబడులు, DPIIT/Invest India ట్రాక్ చేసే పెట్టుబడులకు తేడా తెలియకుండా సాక్షి అసత్యాలను ప్రచురిస్తోంది.

### అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపేయాలనుకోవడం మూర్ఖత్వమే

రోజుకో అబద్ధం, పూటకో కుట్రతో రాజకీయ పబ్బం గడిపే వైసీపీకి, దాని అనుబంధ పత్రిక సాక్షికి రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కనిపించకపోవడం బాధాకరం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రెండేళ్లలో రాష్ట్రానికి సుమారు రూ.23లక్షల కోట్ల విలువైన 756 ప్రాజెక్టులను ఆకర్షించింది. వీటి ద్వారా 21.2 లక్షలకు పైగా ఉద్యోగాల కల్పనకు మార్గం సుగమం అయ్యింది. ప్రభుత్వ SIPB ఇప్పటివరకు రూ.11.5 లక్షల కోట్ల పెట్టుబడులతో కూడిన 282 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. అందులో 114 ప్రాజెక్టుల పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో సుమారు 25శాతం మన రాష్ట్రానికే వస్తున్నాయని బ్యాంక్ బరోడా ఇప్పటికే స్పష్టం చేసింది. సీఎం చంద్రబాబునాయుడు బ్రాండ్, నారా లోకేష్ కృషి ఫలితంగా ప్రపంచంలో మంచి పేరున్న సంస్థలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి క్యూ కడుతున్నాయి. ఉత్తరాంధ్రలో గూగుల్ రూ.1.25 లక్షల కోట్లు, ఆర్సెలార్ మిత్తల్ రూ.1.36 కోట్లు, ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ రాష్ట్రవ్యాప్తంగా రూ.1.85 లక్షల కోట్ల పెట్టుబడులు, సత్వా, బ్రూక్ ఫీల్డ్, కాగ్నిజెంట్, టీసీఎస్, రెన్యూ వంటి కంపెనీలు, వాటి పెట్టుబడులు సాక్షి పత్రికకు కనిపించట్లేదు. రాయలసీమ బిడ్డగా చెప్పుకుంటున్న జగన్ రెడ్డికి కడప స్టీల్ ప్లాంట్, దాల్మియా సిమెంట్, రాయల్ ఎన్ ఫీల్డ్, ఎల్జీ, రిలయన్స్, పుట్టపర్తిలో AMCA యుద్ధ తయారీ ప్లాంట్, పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు కనిపించకపోవడం నిజంగా విడ్డూరమే.

### పెట్టుబడులతో పాటు కీలక ప్రాజెక్టులు


రాష్ట్ర అభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలిచిపోయే అనేక ప్రాజెక్టులు వైసీపీ హయాంలో నత్తనడక సాగగా.. నేడు కూటమి ప్రభుత్వంలో పరుగులు పెడుతున్నాయి. ముఖ్యంగా భోగాపురం విమానాశ్రయం శరవేగంగా నిర్మాణ పనులు పూర్తి చేసుకుని ఆగస్టు 1న పీఎం నరేంద్ర మోదీ చేతులమీదుగా ప్రారంభానికి సిద్ధంగా ఉంది. పోలవరం ప్రాజెక్టు పనులు జగన్ హయంలో కేవలం 2శాతం మాత్రమే చేయగా.. నేడు 90 శాతం పనులు పూర్తి చేసి మార్చి 2027 నాటికి పూర్తి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. జగన్ హయాంలో పూర్తి కాకుండానే జాతికి అంకితం చేసిన వెలిగొండ ప్రాజెక్టుకు ఈ రెండేళ్లలో రూ.1,100 కోట్లు ఖర్చు చేసి సెప్టెంబరు నుంచి నీళ్లు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. మూలపేట పోర్టు పనులను జగన్ హయాంలో కేవలం 20 శాతం మాత్రమే చేయగా.. నేడు 75శాతం పూర్తి చేసుకుంది.

**కరెంట్ అనాలిసిస్**

తెలుసుకుందాం | విశ్లేషిద్దాం | సిద్ధమవుదాం

**నీలం నాయుడు, అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్**

### ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక పెట్టుబడులపై బ్యాంక్ ఆఫ్ బరోడా ఇచ్చిన నివేదిక



# దానయ్య కుటుంబానికి అండగా మంత్రి కొలుసు

**●బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5లక్షలు ఆర్థికసాయం అందజేత**



పలాస (చైతన్యరథం): పలాసలో ఇటీవల మాజీమంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడి దాష్టీకానికి బలైపోయిన యాదవ సామాజికవర్గానికి చెందిన దుబ్బ దానయ్య కుటుంబానికి రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార మరియు పౌరసంబంధాలశాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారధి గారు అండగా నిలిచారు. పలాసలోని దానయ్య ఇంటికి వెళ్లి, దుఃఖంలో ఉన్న ఆ కుటుంబాన్ని పరామర్శించారు. దానయ్య కుటుంబ పరిస్థితులపై ఆరాతీశారు. వారి దీనస్థితిని చూసిన మంత్రి పార్థసారధి చలించిపోయారు. కొలుసు పెదరెడ్డయ్య చారిటబుల్ ట్రస్ట్ మరియు యాదవ సంఘం తరపున రూ. 5లక్షలు ఆర్థికసాయాన్ని దానయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. తన వంతుగా ఏ అవసరం వచ్చినా వ్యక్తిగతంగా అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలాస శాసనసభ్యులు గౌతు శిరీష, ఇచ్ఛాపురం శాసనసభ్యులు బెందాళం అశోక్, యాదవ సంఘం సీనియర్ నాయకులు రొండి కృష్ణయాదవ్, కూటమి నాయకులు, కార్యకర్తలు, యాదవ సంఘం నాయకులు పెద్దఎత్తున పాల్గొని బాధిత కుటుంబానికి బాసటగా నిలిచారు.

# గిరిజనులకు ఎలాంటి నష్టం లేకుండా చూసే బాధ్యత కూటమి ప్రభుత్వానిదే

**●గిరిజన హక్కులకే తొలి ప్రాధాన్యం : రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి**



రంపచోడవరం (చైతన్యరథం): ఆదివాసీల మనోభావాలకు ఎలాంటి విఘాతం కలగ కుండా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. అమరావతి గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో బుధవారం గిరిజనుల సంక్షేమంపై సమీక్షా సమావేశం మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎం.ఎం.నాయక్, గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు భార్గవిల సౌజనంలో జీవో నం 3కి ప్రత్యామ్నాయంపై గిరిజన సంఘాలు ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్‌పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవిలు మాట్లాడుతూ... జీవో నం.3 ను గత వైకాపా ప్రభుత్వం హయాంలో 2020లో సర్వోన్నత న్యాయస్థానం లో రద్దు చేసినట్లు పేర్కొన్నారు. దానిపై గత ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయలేదని తద్వారా ఆదివాసీలకు తీరని నష్టాన్ని మిగిల్చినట్లు పేర్కొన్నారు. ఆదివాసీల జీవన ప్రమాణాలు, విద్యా, ఉపాధి మార్గాలు కోసం జీవో నం 3ను తీసుకువచ్చిన ప్రభుత్వం తెలుగుదేశం అన్నారు. సుమారు 20 సంవత్సరాల పాటూ గిరిజనులు నూరు శాతం ఉద్యోగ అవకాశాలు పొందారంటే దానికి కారణం తెలుగుదేశమే అన్నారు. కాగా సర్వోన్నత న్యాయస్థానం లో జీవో నం:3 ను రద్దు చేసినప్పుడు కూడా ప్రతిపక్ష హోదాలో ఉన్న చంద్రబాబు నాయుడు గారు జగన్ సర్కార్ కి లేఖ రాసినట్లు పేర్కొన్నారు. కానీ వైకాపా ప్రభుత్వం స్పందించడంలో విఫల మైనట్లు పేర్కొన్నారు. కాగా ఇటీవల కాలంలో ఆదివాసీలు ఉద్యమాలు చేయటం పై సమీక్ష నిర్వహించి ప్రజలకు వాస్తవాలు తెలియ జేయాలని సూచించారు. గతంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హామీ మేరకు జీవో నం.3కి ప్రత్యామ్నాయంగా కసరత్తు చేస్తున్నట్లు, తద్వారా న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు.

# తల్లికి వందనం'తో హామీ నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబునాయుడు

**●వైసీపీకి సూపర్ సిక్స్‌పై మాట్లాడే నైతిక హక్కు లేదు : మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**




గొల్లపూడి (చైతన్యరథం): ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ వరుసగా రెండో ఏడాది 'తల్లికి వందనం' పథకాన్ని ఎంతమంది పిల్లలు ఉన్నా అమలు చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. విజయవాడ గొల్లపూడిలోని తన కార్యాలయంలో బుధవారం మీడియాతో మాట్లాడిన ఉమా రాష్ట్రవ్యాప్తంగా తల్లులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కూటమి ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఇద్దరు పిల్లలకు పథకం వర్తింపజేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పిన గొడ్డలి పార్టీకి సూపర్ సిక్స్ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. సుమారు 25 లక్షల మంది విద్యార్థులకు రూ.10 వేల కోట్ల మేర ప్రయోజనాలను ఎగ్గొట్టి ఇప్పుడు నీతులు చెబుతోందని విమర్శించారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి 67,47,190 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.10,120 కోట్లు జమ చేయడం ద్వారా కూటమి ప్రభుత్వం మరోసారి తన నిబద్ధతను చాటుకుందని ఉమా అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే అంగన్వాడీ సిబ్బంది పిల్లలకు కూడా 'తల్లికి వందనం' పథకాన్ని వర్తింపజేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యా సంక్షేమంపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఐసీయూలోకి నెట్టేశారని, రెండేళ్లలోనే కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని గాడిలో పెట్టి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగిస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో విద్యావ్యవస్థను పార్టీ రంగులు, బొమ్మలతో కలుషితం చేశారని ఆరోపించారు. ప్రస్తుతం మంత్రి నారా లోకేష్ రాజకీయాలకు అతీతంగా విద్యా రంగాన్ని ఆధునికంగా, ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రజలు ఎందుకు వైసీపీని కేవలం 11 సీట్లకే పరిమితం చేశారో ఆత్మపరిశీలన చేసుకోవాల్సింది పోయి అబద్ధాలు, అసత్యాలతో బురదజల్లే రాజకీయాలకు పాల్పడుతోందని ఉమా విమర్శించారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్స్‌లో దోచుకున్న వేల కోట్ల రూపాయలను పెట్టుబడిగా పెట్టి ఫేక్ ప్రచారాల ఫ్యాక్టరీని నడుపుతున్నారని ఆరోపించారు.

# కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మంకు నాయకుల పరామర్శ



తాడేపల్లి (చైతన్యరథం): ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై తాడేపల్లి మణిపాల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న టీడీపీ యువ నాయకుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరిని పలువురు నాయకులు పరామర్శించారు. ఆందోళన చెందొద్దని త్వరగా కోలుకుని ప్రజా క్షేత్రంలో ప్రజల కోసం కలిసి పనిచేద్దామని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, కనిగిరి టీడీపీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, టీడీపీ అధికార ప్రతినిధి బండారు వంశీ తదితరులు నాదెండ్ల బ్రహ్మం చౌదరికి భరోసా కల్పించారు. గెట్ వెల్ సూన్ బ్రహ్మం అంటూ ధైర్యం చెప్పారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# రెండేళ్ల ప్రభుత్వ పాలన... ఇంటింటి ప్రచారం

**●కూటమి విజయాలను ప్రజలకు తెలియజేయాలి : ఎమ్మెల్యే అదితి గజపతి**



విజయనగరం (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వ రెండేళ్ల పాలనలో ప్రజలకు అందించిన అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనను ప్రతి ఇంటికీ చేరవేసే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు చేపట్టనున్న "రెండేళ్ల ప్రభుత్వ పాలన – ఇంటింటి ప్రచారం" కార్యక్రమం నిర్వహణపై బుధవారం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు, రాష్ట్ర పార్టీ పరిశీలకులు పీవీజీ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతి కార్యకర్త, నాయకుడు ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, సుపరిపాలన గురించి ప్రజలకు వివరించాలని, కార్యక్రమాల వివరాలను పార్టీ విధి విధానాల ప్రకారం మైటీడీపీ యాప్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు.

# అభివృద్ధి, సంక్షేమాన్ని ఇంటింటికీ తీసుకెళ్లాలి

**● నియోజకవర్గ స్థాయి నాయకులకు ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి సూచన**




ఎల్.కోట (చైతన్యరథం): ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి ఆదేశాల మేరకు ఎల్.కోటలోని క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయ సమావేశం ఘనంగా జరిగింది. టీడీపీ సీనియర్ నాయకులు కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని మండల పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ స్థాయి నాయకులు, క్లస్టర్, యూనిట్ ఇన్ ఛార్జులు మరియు బూత్ కమిటీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల అమలుతీరుపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 'ఇంటింటికీ టీడీపీ' కార్యక్రమాన్ని ఈనెల 27వ తేదీ నుంచి నియోజకవర్గంలో విజయవంతం చేయడంపై నాయకులు ప్రత్యేకంగా చర్చించారు. నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏకతాటిపైకి వచ్చి ప్రతి ఇంటినీ సందర్శించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలో సాధించిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ ఫలాలను ప్రజాక్షేత్రంలోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వ పాలనలో నియోజకవర్గంలో సాధించిన ప్రగతిని ప్రతి ఒక్కరికీ వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందో నాయకులు గుర్తుచేశారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రజానుకూల పాలన, పథకాల ప్రయోజనాలను వివరిస్తూ ప్రజలతో మమేకం కావాలని పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి 'ఇంటింటికీ టీడీపీ' కార్యక్రమాన్ని ఎస్.కోట నియోజకవర్గంలో గ్రాండ్ సక్సెస్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకటరత్నాజీ, ఐదు మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, యూనిట్ ఇన్‌ఛార్జులు మరియు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# జీవో నెం.3 పునరుద్ధరణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి

**●ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**

విజయవాడ (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, గిరిజనుల హక్కులు మరియు ఉద్యోగ అవకాశాల పరిరక్షణకు అత్యంత కీలకమైన జీవో నెం.3 పునరుద్ధరణ అంశంపై బుధవారం విజయవాడలోని గిరిజన సంక్షేమ కమిషనరేట్‌లో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అధ్యక్షత వహించగా, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. సమావేశంలో జీవో నెం.3 పునరుద్ధరణకు సంబంధించిన న్యాయపరమైన, పరిపాలనా అంశాలపై సంబంధిత అధికారులతో సమగ్రంగా చర్చించారు. ఇప్పటికే న్యాయ నిపుణులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, వివిధ ఐటీడీఏల నుంచి అందిన సూచనలు, అభిప్రాయాలను సమావేశంలో పరిశీలించి, చట్టబద్ధమైన మార్గంలో ముందుకు వెళ్లే అంశంపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం గిరిజనుల హక్కులు, ఉద్యోగ అవకాశాల పరిరక్షణ విషయంలో పూర్తి నిబద్ధతతో ఉందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు జీవో నెం.3 పునరుద్ధరణకు సానుకూలంగా ఉన్నారని, రాజ్యాంగబద్ధంగా మరియు చట్టబద్ధంగా అమలు చేయడానికి అవసరమైన అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుంటోందని వెల్లడించారు.

# 213 మహిళా మత్స్య సహకార సంఘాలతో 27,447 మంది మహిళలు లబ్ధి

● రాజ్యసభలో ఎంపీ సానా సతీష్‌బాబు ప్రశ్నకు కేంద్రం సమాధానం



న్యూఢిల్లీ /కాకినాడ (చైతన్యరథం): ఏపీలో తీరప్రాంత మహిళల ఆధ్వర్యంలో మత్స్య సహకార సంఘాల ఏర్పాటు, వాటి ద్వారా మహిళలకు అందుతున్న ప్రయోజనాలు, భవిష్యత్ కార్యాచరణపై వివరాలు తెలియజేయాలని పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో రాజ్యసభలో బుధవారం రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌బాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మత్స్య పరిశ్రమ, సముద్రపు ఆల్గీ సాగు, మెరైన్ ప్రాసెసింగ్ రంగాల్లో మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటైన సహకార సంఘాల జిల్లాల వారీ, సంవత్సరాల వారీ వివరాలతో పాటు, వాటిలో సభ్యులుగా ఉన్న మహిళల సంఖ్య, వారి సామాజిక-ఆర్థిక స్థితిగతుల పై సమాచారం ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. దీనికి కేంద్ర మత్స్య శాఖా మంత్రి స్పందిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో మత్స్య పరిశ్రమ, సీవీడ్ సాగు, మెరైన్ ప్రాసెసింగ్ రంగాల్లో మొత్తం 213 మహిళల మత్స్య సహకార సంఘాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. వీటి ద్వారా రాష్ట్రంలోని 12 జిల్లాల్లో 27,447 మంది మహిళలు లబ్ధి పొందుతున్నట్లు తెలిపింది. 2021 ఏప్రిల్ 1 నుంచి 2026 జూన్ 15 వరకు ఏర్పాటైన ఈ సంఘాల జిల్లా వారీ వివరాలను కూడా సభకు సమర్పించింది. అదే విధంగా, మహిళల ఆధ్వర్యంలోని మత్స్య సహకార సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపడుతున్నట్లు తెలిపింది. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద అధిక ప్రోత్సాహకాలు, జాతీయ మత్స్య డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో నమోదు, సామర్థ్యాభివృద్ధి, ఆర్థిక సహాయం, మార్కెట్ అనుసంధానం వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వివరించింది. అలాగే 12 వేల మత్స్య సహకార సంఘాల బలోపేతానికి జాతీయ కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు పేర్కొంది.

# రాజమహేంద్రవరం కోర్టుకు హాజరైన

## మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



రాజమహేంద్రవరం (చైతన్యరథం): 2022లో వైసీపీ ప్రభుత్వ హయాంలో రాజకీయ కక్షసాధింపు ధోరణితో రాజమండ్రిలో సెక్షన్ 269 కింద అక్రమంగా నమోదు చేసిన కేసు (క్రైం నెం.447/2022) విచారణ నిమిత్తం మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దేవినేని ఉమామహేశ్వరరావు బుధవారం రాజమహేంద్రవరం రెండవ అదనపు జూనియర్ సివిల్ మేజిస్ట్రేట్ కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, కాకినాడ అర్బన్ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన కోర్టు విచారణకు హాజరయ్యారు. అనంతరం దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... ఈ కేసు రాజకీయ కక్షసాధింపులో భాగంగా అప్పటి వైసీపీ ప్రభుత్వం అక్రమంగా నమోదు చేసిందని పేర్కొన్నారు. ప్రజల తరపున పోరాడుతున్న ప్రతిపక్ష నాయకులను తప్పుడు కేసులతో వేధించి భయపెట్టాలన్న వైసీపీ ప్రభుత్వ ప్రయత్నాలు ఫలించలేదన్నారు. ఎన్ని అక్రమ కేసులు బనాయించినా ప్రజా సమస్యలపై తమ పోరాటం ఆగలేదని, చివరకు ప్రజలే చారిత్రాత్మక తీర్పుతో అరాచక ప్రభుత్వానికి చరమగీతం పాడారని అన్నారు. చట్టంపై తమకు పూర్తి గౌరవం ఉందని, న్యాయ ప్రక్రియకు పూర్తిగా సహకరిస్తామని స్పష్టం చేశారు.

# ప్రభుత్వ మంచిని ప్రజలకు వివరించండి : ఎమ్మెల్యే కాగిత



పెడన (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, పెడన నియోజకవర్గ పరిశీలకులు షేక్ ఆషా పాల్గొన్నారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ అధ్యక్షులు, యూనిట్ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... ప్రజల సమస్యల పరిష్కారమే పార్టీ ప్రధాన ధ్యేయం అని పేర్కొన్నారు. ప్రతి బుధవారం యూనిట్ స్థాయిలో బూత్ ఇన్‌చార్జ్‌లతో సమావేశాలు నిర్వహిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే వినతులను స్థానిక పార్టీ కార్యాలయాల్లో స్వీకరించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి కార్యకర్త ప్రజా సమస్యను తన సొంత సమస్యగా భావించి బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఏకపక్షంగా ఎగిరేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ నెల 27వ తేదీ నుంచి ప్రారంభం కానున్న డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహణపై అవగాహన సమావేశం నిర్వహించారు.

# ఇంటింటి ప్రచార కార్యక్రమంపై ఎమ్మెల్యే ముప్పిడి అవగాహన సదస్సు



కొవ్వూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "2 ఏళ్ల నమ్మకం - సంక్షేమం, అభివృద్ధి ఇంటింటి ప్రచారం" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ ఆదేశాల మేరకు, ఈరోజు కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మై టీడీపీ యాప్ ద్వారా ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ఎలా నిర్వహించాలి, ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఎలా వివరించాలి, యాప్‌లో సమాచారాన్ని ఎలా నమోదు చేయాలి అనే అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయకత్వ ఆవశ్యకతను శ్రేణులు గుర్తించాలి

● నియోజకవర్గ క్లస్టర్ యూనిట్ ఇన్‌ఛార్జుల విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి సూచన



చిలకలూరిపేట (చైతన్యరథం): రెండేళ్ల కూటమి విజయాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లగలిగితే. ప్రతి ఎన్నికలో విజయం సునాయాసమే అవుతుందని, మనందరి ఏకైక లక్ష్యం స్థానిక సమరంలో తిరుగులేని విజయం సాధించడమేనని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పార్టీ శ్రేణులకు సూచించారు. మిత్రధర్మంలో భాగంగా, పార్టీ ఆదేశాలకు లోబడి కొన్నిసందర్భాల్లో శ్రేణులు త్యాగాలకు సిద్ధపడక తప్పదన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన టీడీపీ క్లస్టర్, యూనిట్ నియోజకవర్గస్థాయి విస్తృత సమావేశంలో పాల్గొన్న ఆయన.. భవిష్యత్ లక్ష్యాలపై పార్టీ యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు.

**మన నాయకుడి సమర్థత, అనుభవమే రాష్ట్రానికి, మనకు మేలు చేస్తుంది..**

మన నాయకుడి సమర్థత, అనుభవమే రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తోందనే వాస్తవాన్ని పార్టీ శ్రేణులు తమ మైండ్ లోకి ఎక్కించుకోవాలని, అప్పుడే అసంతృప్తి, అసమ్మతి, వ్యక్తిగత అభిప్రాయాలకు అతీతంగా ప్రజల మనసుల్ని గెలవగలమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచి, ధైర్యంగా వైసీపీని ఎదుర్కొన్నవారికి ఎప్పటికైనా తగిన గుర్తింపు, ప్రాధాన్యత లభిస్తాయన్నారు. తనకు, రాష్ట్రానికి ఎన్నిసమస్యలున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకోసం రెట్టింపు ఉత్సాహంతో కష్టపడుతున్నారని, ఆయన నాయకత్వంలో మూడుపార్టీల శ్రేణులు ఐక్యంగా పనిచేస్తే, ప్రజలు ఎప్పుడూ కూటమిపక్షానే ఉంటారని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నానన్న ఆయన.. గతంలో కంటే ఎక్కువగా పార్టీ పటిష్టత, ప్రజా సంక్షేమానికి శ్రేణులతో పాటు, తాను కష్టపడుతున్నట్లు ప్రత్తిపాటి చెప్పారు. 25 లక్షల కోట్ల పెట్టుబడులు గ్రౌండ్ అయితే.. చంద్రబాబు కష్టం ఫలిస్తుందని, ఊహకందని అభివృద్ధి, సంక్షేమం ప్రజల సొంతమవుతుందన్నారు.

**ప్రజల మనసులు గెలిస్తే.. ఎన్నికల్లో మన విజయం సునాయాసమే..**

గొడ్డలిపార్టీని ప్రజల ఆలోచనల నుంచి దూరం చేసి, రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమ విజయాల్ని వారికి చేరువ చేయడమే శ్రేణుల ప్రధాన కర్తవ్యమని, ఈ లక్ష్యాన్ని సాధిస్తే, స్థానిక ఎన్నికల్లో కూటమి విజయం సునాయాసం అవుతుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం.. విజయాలు సాధించడం టీడీపీకి వ్యసనంగా మారుతుందన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం స్పీకర్‌కు హెడ్ కానిస్టేబుల్ వినతి



రోలుగుంట (చైతన్యరథం): ఉమ్మడి విశాఖపట్నం గ్రామీణ జిల్లాకు చెందిన హెడ్ కానిస్టేబుల్స్ (సివిల్) తమ సమస్యల పరిష్కారం కోసం ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి విశాఖపట్నం గ్రామీణ జిల్లా పునర్విభజన అనంతరం అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలుగా ఏర్పడిన నేపథ్యంలో, హెడ్ కానిస్టేబుల్ (సివిల్) పోస్టులను తిరిగి జోనల్ కేడర్గా పునరుద్ధరించాలని లేదా ప్రత్యామ్నాయంగా రాష్ట్రపతి ఉత్తర్వులు-2025లోని పారా 3(5) ప్రకారం అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలను కలిపి కాంటిగ్యూయస్ డిస్ట్రిక్ట్ కేడర్గా ఏర్పాటు చేసేలా ప్రభుత్వానికి సిఫారసు చేయాలని కోరారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతర ఉద్యోగులు ఎదుర్కొంటున్న భౌగోళిక, చట్టపరమైన ఆచరణాత్మక ఇబ్బందులను ఈ సందర్భంగా వారు వివరించారు. ఈ అంశంపై స్పందించిన స్పీకర్, ఉద్యోగుల సమస్యలను సానుకూలా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

# కేడర్ నుంచి లీడర్ వరకు... ఈ నెల 27 నుంచి ఇంటింటి ప్రచారం



గుంటూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రెండేళ్ల కాలంలో అన్ని వర్గాలకు అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఈ నెల 27వ తేదీ నుంచి ఇంటింటికీ సంక్షేమ విజయాలు పేరిట ప్రజల ముంగిటకు తీసుకెళ్లబోతున్నామని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత లీడర్ నుంచి కేడర్ వరకు ఉందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. బుధవారం స్థానిక తూర్పు కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే నసీర్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి, సంక్షేమానికి నూతన అధ్యాయం లిఖించారని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలనే కాకుండా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను అమలు చేశామన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించి, సంక్షేమ పథకాల ఫలాలను నేరుగా ప్రజల గుమ్మం ముంగిటకే చేర్చామని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా, ఎలాంటి వ్యత్యాసాలు లేకుండా పథకాలు అందజేశామని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, దీపం-2 పథకం, స్త్రీశక్తి పథకం, సూపర్ సిక్స్ అమలు వంటి పథకాలు సమర్థవంతంగా అమలు చేశామన్నారు. తాజాగా తల్లివందనంతో ప్రతి విద్యార్థికి నిధులు అందించామన్నారు. లబ్ధిదారుల ఎంపికలో కేవలం అర్హతనే ప్రామాణికంగా తీసుకుని ప్రతి కుటుంబానికీ ప్రభుత్వ పథకాలు చేరవ చేశామని తెలిపారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రానికి రాజధాని కూడా లేకుండా చేస్తే కూటమి ప్రభుత్వంలో అమరావతిని ప్రపంచ రాజధానిగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ఒక్క చాన్స్ పేరిట రాష్ట్రాన్ని వైసీపీ సర్వనాశనం చేసిందని మండిపడ్డారు. కూటమి సంక్షేమ విజయాలు పేరిట ప్రతి ఇంటికీ టీడీపీ కేడర్ నుంచి లీడర్ వరకు వెళతారన్నారు.

# తొలి ఏకాదశి తిరునాళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు
- కొండపైకి ఆర్టీసీ బస్సు ట్రైల్ రన్‌లో ప్రయాణించిన చీఫ్ విప్



వినుకొండ (చైతన్యరథం): అత్యంత వైభవంగా సంతరించుకొనే గంగా పార్వతి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి తొలి ఏకాదశి తిరునాళ్ల కొండ పండుగకు తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లతో సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అధికారులను ఆదేశించారు. శ్రీ రామలింగేశ్వర స్వామి తిరుణాళ్లను పురస్కరించుకొని కొండపైకి భక్తులను సురక్షితంగా రవాణా చేసేందుకు ఏర్పాటుచేసిన ఆర్టీసీ బస్సు ట్రైన్ రన్ ను చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు స్వయంగా పరిశీలించి కొండపైకి ప్రయాణం చేశారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కొండపై జరుగుతున్న పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. కొండపైకి వచ్చే వేలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లు, బారిగెట్లు పటిష్టంగా ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే త్రాగునీరు, పారిశుధ్యం, వైద్య శిబిరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీకి తగ్గట్టుగా వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ మళ్లింపు తదితర సౌకర్యాలపై అధికారులు అప్రమత్తంగా ఉండి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈనెల 25వ తేదీ శనివారం జరుగు తొలి ఏకాదశి శ్రీ రామలింగేశ్వర స్వామి రుణాలకు భక్తులు లక్షల సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని, అందుకు తగిన విధంగా అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు.

# ప్రజాహితమే ప్రభుత్వ అభిమతం... ప్రజాదర్బారుతో ప్రజల వద్దకు పాలన

- సమస్యల తక్షణ పరిష్కారాలకు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు అధికారులకు ఆదేశాలు



మైలవరం (చైతన్యరథం): ప్రజాహితమే ప్రభుత్వ అభిమతమని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందని మైలవరం ఎమ్మెల్యే, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. బుధవారం మైలవరంలో నిర్వహించిన ప్రజాదర్బారు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, ఇళ్ల స్థలాల మంజూరు, భూ సమస్యల పరిష్కారం, హౌసింగ్, రెవెన్యూ, విద్యుత్, తాగునీరు తదితర అంశాలపై అర్జీలు సమర్పించారు. ప్రజల సమస్యలను ఎమ్మెల్యే క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులతో నేరుగా మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. "జనహితమే మనహితం" అనే నినాదంతో ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని బాధ్యతగా తీసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజాదర్బారు ద్వారా ప్రజలకు ప్రభుత్వంపై మరింత విశ్వాసం పెరుగుతోందని, సమస్యల పరిష్కార ప్రక్రియ వేగవంతమవుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ప్రజల సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ అక్కల రామ్మోహనరావు, కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్ రైల్ సర్వ్యూట్లపై పార్లమెంట్లో ఎంపీ కేశినేని శివనాథ్ కీలక ప్రశ్న

- రైతులకు లబ్ధి చేకూర్చేలా ఏపీలో 116 కిసాన్ రైళ్లు నడిచాయి
- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లిఖితపూర్వక సమాధానం



న్యూఢిల్లీ ( పార్లమెంట్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గడచిన రెండు సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కిసాన్ రైలు సర్వ్యూట్ల సంఖ్య వాటి మార్గ అమరికలు మరియు రవాణా కోసం ఏర్పాటుచేసిన సరుకులు కార్యాచరణ ఆర్థిక సాధ్యాసాధ్యాయులు వివరించాలని ఎంపీ కేశినేని చిన్ని రైల్వే శాఖను ప్రశ్నించారు ఈ ప్రశ్నకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. పండ్లు మరియు కూరగాయలతో సహా త్వరగా పాడైపోయే వస్తువులను ఉత్పత్తి లేదా మిగులు ప్రాంతాల నుండి వినియోగ లేదా కొరత ఉన్న ప్రాంతాలకు తరలించడానికి భారతీయ రైల్వే కిసాన్ రైలు సర్వీసులను ప్రవేశపెట్టింది. ఆగస్టు 2020లో ప్రారంభమైనప్పటి నుండి, ఆంధ్రప్రదేశ్ నుండి బయలుదేరే 116 సర్వీసులతో సహా వివిధ రాష్ట్రాలలో 167 మార్గాలలో మొత్తం 2,364 కిసాన్ రైలు సర్వీసులు నడిచాయి అని మంత్రి తెలిపారు. వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వాల వ్యవసాయ/పశుసంవర్ధక/మత్స్య శాఖలు, అలాగే స్థానిక సంస్థలు మరియు ఏజెన్సీలు, మొదలైన వాటితో సంప్రదించి కిసాన్ రైలు యొక్క సంభావ్య సర్వ్యూట్‌లను గుర్తించి వచ్చిన డిమాండ్లు మరియు కార్యాచరణ సాధ్యత ఆధారంగా, వర్తించే టారిఫ్‌తో సేవలను ప్రణాళిక చేస్తారుఅని మంత్రి అశ్విని వైష్ణవ్ తెలియచేసారు. అన్ని రైల్వే డివిజన్లలో పనిచేస్తున్న వ్యాపార అభివృద్ధి విభాగాలు, కాలానుగుణంగా మరియు అవసరాన్ని బట్టి కూడా ఉండే త్వరగా పాడైపోయే వస్తువుల రవాణాతో సహా వ్యాపార అవసరాలను అంచనా వేయడానికి వివిధ భాగస్వాములతో సంప్రదింపులు జరుపుతున్నాయి. ఇటీవలి కాలంలో, తాడిపత్రి నుండి జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్ ట్రస్ట్‌కి అరటిపండ్ల రవాణా కోసం రైల్వే అధికారులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కాన్కార్ అధికారులు మరియు అనంతపురం జిల్లా పరిపాలన యంత్రాంగంతో సంప్రదింపులు జరిపారు. వ్యవసాయ ఉత్పత్తులను, ముఖ్యంగా ఆహార ధాన్యాలను కంటైనర్లలో రవాణా చేయడాన్ని ప్రోత్సహించడానికి చర్యలు తీసుకున్నారు. ఇది ఒక సురక్షితమైన మరియు సమర్థవంతమైన ఇంటర్‌మోడల్ రవాణా విధానం. కంటైనర్లలో ఆహార ధాన్యాలు, పిండి మరియు పప్పుధాన్యాల రవాణాను సులభతరం చేయడానికి, కిలోమీటరుకు ధరల నిర్ణయ వ్యవస్థను ఇటీవల అవలంబించారు అని అన్నారు.

# మచిలీపట్నంలో 'తల్లికి వందనం' సంబరం

- ఒకే ఇంట్లో ఐదుగురు పిల్లలకు తల్లికి వందనంతో రూ.75 వేలు సాయం



మచిలీపట్నం (చైతన్యరథం): 27వ డివిజన్‌కు చెందిన షబానా బేగం ఐదుగురు పిల్లల చదువులకు 'తల్లికి వందనం' పథకం ద్వారా రూ. 75,000 ఆర్థిక సాయం మంజూరుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు విద్యార్థులను, తల్లిదండ్రులను మంత్రి కొల్లు రవీంద్ర అభినందించారు. గతంలోలా కాకుండా ఒకే ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికీ ఈ పథకం వర్తింపజేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. రెండో విడతలో నేడు నిరూపించారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో పేద ఇంట్లో పిల్లల చదువుల భారం పూర్తిగా తొలగిపోయింది. పేదరిక నిర్మూలనకు నాణ్యమైన విద్యే ఏకైక మార్గమని నమ్మి, పేద తల్లుల ముఖాల్లో ఆనందాన్ని నింపిన ముఖ్యమంత్రికి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కి హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రభుత్వం అందించే సాయంతో పిల్లల భవిష్యత్తు మరింత ఉజ్వలంగా సాగాలని ఆకాంక్షిస్తున్నాను.

# "తల్లికి వందనం"తో ప్రతి విద్యార్థి భవిష్యత్తుకు భరోసా

- అంగన్వాడీ, శానిటేషన్ సిబ్బందికి పథకం విస్తరణ చారిత్రాత్మకం ఎమ్మెల్యే బొండా
- 42.70 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ.10,025.78 కోట్లు నేరుగా జమ



విజయవాడ (చైతన్యరథం): 'తల్లికి వందనం' పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 67,47,190 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.15,000 చొప్పున ఆర్థిక సాయం జమ చేసిన సందర్భంగా ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఘన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ... "చదువే ప్రతి బిడ్డ భవిష్యత్తుకు బలమైన పునాది అని, ఏ ఒక్క విద్యార్థి కూడా ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 'తల్లికివందనం' పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారని అన్నారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతున్నారో అంతమందికి ఈ పథకం ద్వారా ప్రయోజనం కల్పించడం ఎన్డీయే ప్రభుత్వ ప్రత్యేకత అని పేర్కొన్నారు. మొదటి తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు ఈ పథకం వర్తిస్తోందని, వరుసగా రెండో సంవత్సరం కూడా 67.47 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతోందని తెలిపారు. 42.70 లక్షల మంది తల్లుల బ్యాంకు ఖాతాల్లో రూ.10,025.78 కోట్లను నేరుగా జమ చేయడం దేశంలోనే ఆదర్శప్రాయమైన సంక్షేమ కార్యక్రమం అని కొనియాడారు. అదే విధంగా అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది, ఆశా వర్కర్లకు కూడా 'తల్లికి వందనం' పథకాన్ని వర్తింపజేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని అన్నారు.

# వర్షాలు సమృద్ధిగా కురవాలి... రైతులు ఆనందంగా ఉండాలి

- సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు "ఆళ్ళ"



గన్నవరం (చైతన్యరథం): వర్షాలు సమృద్ధిగా కురిసి కృష్ణాడెల్టా ఆయకట్టు, గన్నవరం మెట్ట ప్రాంతాలు పచ్చగా కళకళలాడాలని ఈరోజు ఉదయం గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సూచనల మేరకు హనుమాన్ జంక్షన్‌లోని ప్రఖ్యాత అభయాంజనేయ స్వామివారి దేవస్థానంలో సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, గన్నవరం నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షులు చింతల వెంకటశివ అప్పారావు, రాష్ట్ర బి.జె.పి. నాయకులు తుమ్మల అంజిబాబు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్ తదితరుల ఆధ్వర్యంలో కూటమి నాయకులు వేదపండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాతలకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా వరుణుడు కరుణించాలని స్వామివారిని ప్రార్థించారు. వర్షాలు కురిసి రైతులు సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ సంక్షేమాభివృద్ధిని ఇంటింటికి చేరవేయండి : మన్నవ మోహనకృష్ణ

గుంటూరు (చైతన్యరథం): నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు గళ్ళా మాధవి, గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు పిల్లి మాణిక్యాలరావుతో కలిసి, ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, రానున్న పార్టీ కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణపై నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. అనంతరం మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సుపరిపాలన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో పార్టీ శ్రేణులు కీలక పాత్ర పోషించాలని, ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని మన్నవ మోహన కృష్ణ పిలుపునిచ్చారు.



జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం



## ఇంటింటికీ కూటమి విజయాలు

కనిగిరి (చైతన్యరథం): టీడీపీ అధ్యక్షుడు కనిగిరి నియోజవర్గ శాసనసభ్యుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి ఆధ్వర్యంలో కనిగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం, అమరావతి గ్రౌండ్కనిగిరి నియోజవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ లో కార్యక్రమంలో ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ జూలై 27వ తేదీ నుండి కూటమి ప్రభుత్వ సంక్షేమ విజయాలను ఇంటింటికీ తీసుకువెళ్లే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు రాష్ట్ర, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్ చార్జీలు, పార్టీ నాయకులు కార్యకర్తలతో నాలుగవ బుధవారం నియోజకవర్గ సమీక్ష సమావేశం, ఈనెల 27వ తేదీ నుంచి ప్రారంభమయ్యే డోర్ టు డోర్ కార్యక్రమం పై అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు

## మెరుగైన పాలన అందించడమే లక్ష్యం

కదిరి (చైతన్యరథం): ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవడం తమ బాధ్యత అని కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు లిగౌ. శ్రీ కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. సత్యసాయి జిల్లా కదిరి పట్టణంలోని లి34వ వార్డు రామస్వామి గుడిలి వద్ద బుధవారం నిర్వహించిన లి'ప్రజా దర్బార్'లి కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు లిఇళ్ల నిర్మాణం (హౌసింగ్), పెన్షన్లు, విద్యుత్ సౌకర్యం, తాగునీటి సమస్యలు, డ్రైనేజీ, రోడ్లు, ఇతర మౌలిక వసతులులి తదితర అంశాలపై వినతిపత్రాలను సమర్పించారు




## రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు టీడీపీ అండ



రాజంపేట (చైతన్యరథం): టి.సుండుపల్లి మండలం ఉప్పరపల్లి సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో చిన్నగొల్లపల్లి గ్రామానికి చెందిన రవి జయ దుర్మరణం చెందిన విషయం తెలిసిన వెంటనే విజయవాడలో వున్న రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ తక్షణమే స్పందించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సంబంధిత అధికారులు, మండల టీడీపీ నాయకులు బాధిత కుటుంబ సభ్యులతో చరవాణి ద్వారా మాట్లాడి తెలుసుకున్నారు. ప్రమాదానికి కారణమైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ విషాద ఘటనపై సమగ్ర విచారణ నిర్వహించి బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి కుటుంబాలకు మనోధైర్యం చెప్పారు. ఈ కష్టకాలంలో తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. జిల్లా యంత్రాంగం బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం, అవసరమైన అన్ని విధాల మద్దతు అందించి, ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా రోడ్డు భద్రతపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# కూటమి విజయాలను ఇంటింటికీ వివరించండి

### కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు భూపేష్ సుబ్బరామిరెడ్డి



జమ్మలమడుగు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామకమిటీ సభ్యులతో ఈనెల 27వ తేదీ నుండి రెండు సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు భూపేష్ సుబ్బరామిరెడ్డి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సంక్షేమ విజయాలు ప్రతి ఇంటి తెలియజేస్తూ ఇంటింటకీ తెలుగుదేశం పార్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విజయాలను సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ ఇంటింటకీ తిరుగుతూ వివరించాలన్నారు. ఈ డోర్ టు డోర్ కార్యక్రమం రాబోయే స్థానిక సంస్థ ల ఎన్నికలకు విజయ సోపానమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జంబాపురం రమణారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మల్లికార్జున, రాష్ట్రకార్యదర్శి బిరు గుర్రప్ప, దువ్వూరు మురళి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరవు రహిత ప్రాంతంగా దొనకొండ

### దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, పాల్గొన్న కలెక్టర్ రాజబాబు



దర్శి (చైతన్యరథం): దొనకొండ మండలంలో జల ధార, జలహారతి కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ పి. రాజబాబుతో కలిసి దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగవరపు జోసఫ్ కుమార్ సుడిగాలి పర్యటన చేశారు. రుద్ర సముద్రంతో పాటు పలు గ్రామాలలోని చెరువులను సందర్శించారు. రుద్ర సముద్రం చెరువు పూడికకతీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ కరవు కోరల నుండి దొనకొండను కాపాడి అభివృద్ధికి నమూనాగా చూడాలన్న సంకల్పంతో ముందుకు వెళుకృషి చేస్తున్నామమన్నారు. అందులో భాగంగానే నీటి వసతి కల్పించి పరిశ్రమలకు అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ సాయంతో దొనకొండలో శాశ్వతంగా తాగు సాగు నీటి కష్టాలు తీరే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. మండలంలోని భూగర్భ జలాలను పెంపొందించే దిశగా చెరువులు అభివృద్ధి చేయడం, గుండ్లకమ్మ మిగులు జలాలను లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చెరువులకు మళ్ళించడం తద్వారా నీటి కష్టాలను తీర్చి పరిశ్రమలకు నీటినందించే దిశగా అధికారులు చేస్తున్న కృషిని ఆమె అభినందించారు. ఫ్లోరైడ్ సమస్య నుంచి విముక్తి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. కలెక్టర్ రాజబాబు మాట్లాడుతూ దొనకొండలో ఉన్న 40 చెరువులను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. గుండ్లకమ్మ మిగులు జలాల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా భూగర్భ జలాలను పెంపొందించేందుకు అంచనాల రూపొందించి ప్రభుత్వానికి పంపుతున్నామన్నారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా దొనకొండ సస్యశ్యామలమవుతుందన్నారు. తద్వారా ఇక్కడ డీఆర్డీఓ పరిశ్రమకు నీటి వసతి కల్పిస్తామన్నారు. చుట్టూ ఉన్న కాలువల నుండి చెరువులు నింపే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. రైతులు స్వచ్ఛందంగా చెరువుల్లో మట్టి పూడికలు తీసుకొని తద్వారా మట్టిని పొలాలలో పోసుకొని పంట దిగుబడి కూడా దోహదపడుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాల మేరకు భూగర్భ జలాల ను పెంపొందించేందుకు లిఫ్ట్ ఇరిగేషన్ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం లోని అన్ని శాఖల అధికారులు, దొనకొండ మండల టీడీపీఅధ్యక్షులు మోడీ ఆంజనేయులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ నాయకులు, ప్రజలు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## పరిశుభ్రమైన వార్డులు/గ్రామాలే లక్ష్యం

### చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య

చీరాల (చైతన్యరథం): మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య పనుల కోసం కేటాయించిన 2 కొత్త ట్రాక్టర్లను చీరాల శాసనసభ్యుడు మద్దులూరి మాలకొండయ్య ప్రారంభించారు. పట్టణంలో పారిశుధ్య వ్యవస్థను బలోపేతం చేయడం, చెత్త రహిత వార్డులు/గ్రామాలు తీర్చిదిద్దడమే మన ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ ట్రాక్టర్ల ద్వారా ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించి, వార్డులు/గ్రామాలను ఆరోగ్యవంతంగా ఉంచేందుకు వీలవుతుందన్నారు. మన ఊరు, మన ఆరోగ్యం అనే సంకల్పంతో ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్ జోసెఫ్ డేనియల్, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, మాజీ మున్సిపల్ చైర్మన్ మీంచాలా సాంబశివరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, చీరాల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దోగుబత్తి వెంకట సురేష్, సిద్ధి బుజ్జేశ్వరరావు, అధికారులు వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు





# ఫలించిన పరిటాల కల ... ప్రారంభమైన ఎంజేపీ పాఠశాల!

## అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత



రాప్తాడు (చైతన్యరథం): రామగిరి ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం... మాజీ మంత్రి పరిటాల రవీంధ్రుని కల నసనకోట ఎంజేపీ గురుకుల బాలికల జూనియర్ కళాశాల ప్రారంభమయింది. ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో వందలాది మంది విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఈ కళాశాలను ప్రారంభించారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ఎంజేపీ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలసి మంత్రికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణలో సరస్వతి అమ్మవారు, విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాఠశాలలోని హైస్కూల్ మరియు జూనియర్ కళాశాలకు చెందిన 680 మంది విద్యార్థినులకు స్పోర్ట్స్ మెటీరియల్, యూనిఫాం, ట్రాక్స్ షూస్ తో పాటు ఇంటర్మీడియట్ విద్యార్థినులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. స్థానికులు పేరూరు ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాలలకు కూడా జూనియర్ కళాశాలను మంజూరు చేయాలని కోరారు. ఆత్మకూరు మండల కేంద్రంలో బీసీ గురుకుల పాఠశాలను నిర్మించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి సవిత సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ వెనుకబడిన రామగిరి ప్రాంతంలో చాలామంది పిల్లలకు సరైన విద్యా సౌకర్యాలు లేక నిరక్షరాస్యులుగా ఉన్న పరిస్థితిని ఆ రోజుల్లో పరిటాల రవి గమనించారన్నారు. అందుకే ఈ ప్రాంతంలో గురుకుల పాఠశాలలను తీసుకురావాలని ఆయన తపించారన్నారు. పేరూరులో బాలుర గురుకుల పాఠశాల ఏర్పాటు చేయించారన్నారు. ఆ తర్వాత నసనకోట ప్రాంతంలో బాలికల కోసం గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారన్నారు. పరిటాల రవి మరణం తర్వాత అది మరుగున పడిందన్నారు. పరిటాల రవి కల నెరవేర్చాలన్న ఉద్దేశంతో మరోసారి ఆ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఇక్కడ ఎంజేపీ గురుకుల పాఠశాల మంజూరు చేయించారన్నారు. ఇక్కడ పది ఎకరాల స్థలాన్ని కూడా కొనుగోలు చేశామని అన్నారు. ఈరోజు ఇది రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. ఇదే పాఠశాలలో 10వ తరగతి తర్వాత చాలామంది విద్యార్థులు చదువు మానేస్తున్నారన్న విషయాన్ని గమనించామన్నారు. ఇక్కడే బాలికల జూనియర్ కళాశాల ఉంటే ఇంటర్మీడియట్ వరకు చదువుకునే అవకాశం ఉంటుందని.. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామన్నారు. గత ఆగస్టు 15లోగానే ఇక్కడ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాల్సి ఉండేదని.. అయితే కొన్ని కారణాలవల్ల అది జాప్యం జరిగిందన్నారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత కృషి వల్ల జూనియర్ కళాశాల మంజూరైందన్నారు. వారికి ఎప్పటికీ ఈ ప్రాంత ప్రజలు రుణపడి ఉంటారని ఎమ్మెల్యే అన్నారు. దీంతో పాటు మరికొన్ని కళాశాలలు పాఠశాలలు నిర్మించాల్సి ఉందని మంత్రికి విజ్ఞప్తి చేశారు. మరోవైపు మంత్రి సవిత మాట్లాడుతూ ఎమ్మెల్యే పరిటాల సునీత అంటే ధైర్యం, పోరాటం, మంచితనం, రాజకీయం అని కొనియాడారు. ఎమ్మెల్యే సునీత కృషి వలనే ఇక్కడ జూనియర్ కళాశాల ఏర్పాటు అయిందని వివరించారు. ఇచ్చిన మాట ప్రకారం రామగిరిలో బాలికల గురుకుల కళాశాల ఏర్పాటు చేశామన్నారు. గత ఐదేళ్లలో జగన్ రెడ్డి రంగుల రెడ్డిగా మారి విద్యాశాఖను బీసీ సంక్షేమ శాఖను అస్తవ్యస్తం చేశారని విమర్శలు చేశారు. చివరికి పిల్లల డైట్ చార్జీలు కూడా పెండింగ్‌లో పెట్టి పోయారన్నారు. ఎక్కడికక్కడ పాఠశాల, వసతి గృహాల భవనాలు పెండింగ్ లో పెట్టి పోయారన్నారు. కూటమి వచ్చాక రాయలసీమలో ఐదు, ఉత్తరాంధ్రలో ఐదు గురుకుల కళాశాలలు మంజూరు చేశామని.. త్వరలో పులివెందులలో కూడా గురుకుల పాఠశాల ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. ఓవైపు బీసీ సంక్షేమ శాఖ తరపున పెండింగ్లో ఉన్న భవనాలన్నీ పూర్తి చేస్తున్నామని, మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. మంత్రి నారా లోకేష్ చొరవ వల్ల ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం కింద 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందుతోందన్నారు. రాష్ట్రంలో 67 లక్షల మందికి 10వేల 120 కోట్ల రూపాయలు అందజేస్తున్నట్లు వివరించారు. మందికి 10వేల 120 కోట్ల రూపాయలు అందజేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం ఇంత మంచి చేస్తున్నప్పుడు వారు క్రమశిక్షణగా చదువుకొని ఉన్నత శిఖరాలకు వెళ్లాలని సూచించారు.

# టీడీపీ బలోపేతానికి సమష్టి కృషి

## బద్వేలు టీడీపీ ఇన్చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి పిలుపు



బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జీలు , యూనిట్ ఇంచార్జీలు, బూత్ ఇంచార్జీలు మరియు ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ నెల 27వ తేదీ నుంచి ప్రారంభం కానున్న డోర్ టు డోర్ క్యాంపెయిన్‌పై అవగాహన కల్పిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేసి ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం కావాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమాన్ని సమన్వయంతో, క్రమశిక్షణతో నిర్వహించి విజయవంతం చేయాలని, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించి వారి అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకోవాలని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఏకపక్షంగా ఎగిరేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని, గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా అందరూ సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బద్వేలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు.



# దెందులూరు టీడీపీ విస్తృత స్థాయి సమావేశం

## పాల్గొన్న రాష్ట్ర తెదేపా కార్యదర్శి అంకెం ఇందిరా ప్రియదర్శిని

దెందులూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మార్గదర్శకాల ప్రకారం ప్రతి నెలా మూడవ బుధవారం నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉదయం దెందులూరు నియోజకవర్గ శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జీ లతో సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దెందులూరు నియోజకవర్గ పరిశీలకురాలు అంకెం ఇందిరా ప్రియదర్శిని పాల్గొని నాయకులంతా సమన్వయంతో డోర్ టు డోర్ కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు



# అవధుల్లేని ఆనందం

## పారిశుధ్ధ్య కార్మికులు, అంగన్వాడీ వర్కర్ల పిల్లలకు తల్లికి వందనం : పట్టాభి



కర్నూలు (చైతన్యరథం): పారిశుద్ధ్య కార్మికుల పిల్లలకు, అంగన్వాడీ వర్కర్ల పిల్లలకు తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రి నారా లోకేష్‌కు స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ధన్యవాదాలు తెలిపారు. కర్నూలు జిల్లా పర్యటనలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 16,179 మంది పారిశుద్ధ్య కార్మికుల పిల్లలకు ఈ సంవత్సరం నుంచి తల్లికి వందనం పథకం అమలవుతన్నట్లు చెప్పారు. అలాగే, 15 వేల మంది అంగన్వాడీ వర్కర్స్ పిల్లలకు కూడా ఈ పథకం వర్తిస్తుందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు పరుస్తోందని చెప్పారు.

గత ప్రభుత్వం హయాంలో దగాపడిన తల్లులకు న్యాయం చేయాలని రెండో విడత కింద తల్లికి వందనం పథకం నిధులు సీఎం చంద్రబాబు తల్లుల ఖాతాలో జమ చేశారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు అమ్మ ఒడి పథకం ద్వారా పిల్లల తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక మాట మార్చి ఒక్క విద్యార్థికే డబ్బులు వేశారని గుర్తు చేశారు. పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం మంత్రి నారా లోకేష్ ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం పథకం అమలు చేస్తామని చెప్పారని, ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం డబ్బులు ఇచ్చారన్నారు. ఇది నిజాయితీ గల ప్రభుత్వం అని చెప్పారు. ఈరోజు ఎంతో చారిత్రాత్మక దినంగా ఆయన పేర్కొన్నారు. తల్లికి వందనం పథకం తమ పిల్లలకు కూడా ఇవ్వాలని శానిటేషన్ వర్కర్స్ తనని అడిగారని, ఈ విషయాన్ని మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లగానే, ఆయన వెంటనే ఓకే చెప్పారన్నారు. గతేడాది కంటే ఈ ఏడాది అధికంగా తల్లికి వందనం పథకం కింద నిధులను ప్రభుత్వం ఇస్తున్నట్లు తెలిపారు.

గత ప్రభుత్వంలో ఏడాదికేడాది అమ్మ ఒడి పథకం లబ్ధిదారులకు కోత పెట్టారని విమర్శించారు. అందుకు భిన్నంగా కూటమి ప్రభుత్వం ప్రతి ఏటా లబ్ధిదారుల సంఖ్య పెంచుతోందని చెప్పారు. గత ప్రభుత్వంలో నాడు నేడు కింద భారీ స్థాయిలో అక్రమాలు జరిగాయన్నారు. పిల్లల సంక్షేమాన్ని గాలికొదిలేసి డబ్బులు దోచుకున్నారని పట్టాభిరామ్ మండిపడ్డారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులపై మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి సారించి, మెరుగైన వసతులు కల్పిస్తున్నారన్నారు. మెగా పేరెంట్స్ మీటింగ్ ద్వారా విద్యార్థులు తల్లిదండ్రులతో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కలసి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారన్నారు. జగన్ ఏనాడైనా విద్యార్థుల తల్లిదండ్రులను కలిశారా? అని ప్రశ్నించారు. అబద్దాలు చెప్పడం వైసీపీ నైజం అని, ఇచ్చిన మాట నిలబెట్టు కోవడం మా విధానం అని ధీమాగా చెప్పారు. తల్లికి వందనం పథకం డబ్బులు జమ విషయంలో లోపాలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే, సరిదిద్దుతామన్నారు. మంత్రి నారా లోకేష్ చేస్తున్న అభివృద్ధిని చూసి నేర్చుకో జగన్ అని హితవు పలికారు. ఎల్ నినో ఎఫెక్ట్ సమయంలో రైతులను ఏవిధంగా ఆదుకోవాలో సీఎం చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఢిల్లీలో ప్రధానమంత్రితో చర్చలు జరుపుతున్నట్లు చైర్మన్ పట్టాభిరామ్ చెప్పారు.








# ‘తానా’ సేవా తత్పరత... ఛార్లెట్‌లో రక్తదాన శిబిరం విజయవంతం

**ఛార్లెట్ (అమెరికా):** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) తమ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఛార్లెట్ నగరంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. అమెరికన్ రెడ్‌క్రాస్, ‘సాయి అనుగ్రహ’ సంస్థలతో కలిసి ఉమ్మడిగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాతలు విశేషంగా పాల్గొన్నారు. తీవ్రమైన ఎండలను సైతం లెక్కచేయకుండా రక్తదాతలు ఉత్సాహంగా తరలివచ్చి ఉదారత చాటుకున్నారు. ముందుగా నిర్ణయించుకున్న 20 యూనిట్ల లక్ష్యాన్ని దాటి మొత్తం 21 మంది దాతల ద్వారా 21 యూనిట్ల రక్తాన్ని (19 హోల్ బ్లడ్, 2 పవర్ రెడ్) సేకరించినట్టు నిర్వాహకులు తెలిపారు.
ఈ రక్తం దాదాపు 63 మంది ప్రాణాలను కాపాడేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమానికి తానా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు, తానా బోర్డ్ డైరెక్టర్ మల్లి వేమన, పూర్వ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస గోగినేని, సోషల్ వెల్ఫేర్ కో-ఆర్డినేటర్ సునీల్ దేవరపల్లి, ఛార్లెట్‌లోని తానా నాయకులు రవి (నాని) వడ్లమూడి, నాగ పంచుమర్తి, ఠాగూర్ మల్లినేని, కిరణ్ కొత్తపల్లి, మాధురి ఏలూరితో పాటు ఇతర స్థానిక నాయకులు హాజరై దాతలను, నిర్వాహకులను అభినందించారు.

ఈ సందర్భంగా అమెరికన్ రెడ్‌క్రాస్, సాయి అనుగ్రహ సంస్థల భాగస్వామ్యానికి... ముఖ్యంగా ఎంఆర్‌కే కిషోర్ సహకారానికి ‘తానా’ బృందం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. తీవ్రమైన ఎండను సైతం లెక్కచేయకుండా దాతలకు స్వాగతం పలుకుతూ, రిజిస్ట్రేషన్లు సమన్వయం చేస్తూ నిరంతరం శ్రమించిన వాలంటీర్ల సేవలను నాయకులు కొనియాడారు. రక్తాన్ని దానం చేసి ప్రాణదాతలుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ, కార్యక్రమ విజయానికి కృషి చేసిన అందరికీ ‘తానా’ నాయకులు ధన్యవాదాలు తెలిపారు.











## అనంతపురం శాస్త్రవేత్తకు రూ.3.6 కోట్ల ఫెలోషిప్

### విమలకు అందించనున్న డెన్మార్క్ ప్రభుత్వం

### సదరన్ యూనివర్సిటీ ఆఫ్ డెన్మార్క్‌లో మూడేళ్ల పాటు ప్రాజెక్ట్

**అనంతపురం (చైతన్యరథం):** అనంతపురం జిల్లా రేకులకుంటలోని ఉద్యాన పంటల పరిశోధనా స్థానానికి చెందిన శాస్త్రవేత్త బాతినేని విమల అంతర్జాతీయ స్థాయిలో



అరుదైన గుర్తింపు సాధించారు. డెన్మార్క్ ప్రభుత్వం అందజేసే ప్రతిష్టాత్మక ఫెలోషిప్‌నకు ఆమె ఎంపికయ్యారు. మూడేళ్ల కాలపరిమితి కలిగిన ఈ పరిశోధన ప్రాజెక్ట్ కోసం డెన్మార్క్ ప్రభుత్వం రూ.3.6 కోట్ల (360000 యూరోల సమానమైన) భారీ ఫెలోషిప్‌ను అందజేయనుంది.

**పరిశోధన ఉద్దేశం:**

శాస్త్రవేత్త విమల ‘సదరన్ యూనివర్సిటీ ఆఫ్ డెన్మార్క్’లో మూడేళ్ల పాటు ప్రాజెక్ట్ రీసెర్చర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తారు. డెన్మార్క్‌లో విదేశాల నుంచి వచ్చే సోయా (Soybean) దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, దానికి సరిసమానమైన ప్రత్యామ్నాయంగా ‘ఫావా బీన్స్’ (Fava Beans) సాగును ప్రోత్సహించడం ఈ పరిశోధన ముఖ్య ఉద్దేశం.

**ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా...**

- ఫావా బీన్స్ సాగుకు అత్యంత అనువైన ప్రాంతాలను భౌగోళికంగా గుర్తించడం.
- ఈ సాగు ద్వారా పర్యావరణంపై, ఆ దేశ ఆర్థిక వ్యవస్థపై పడే సానుకూల ప్రభావాలను శాస్త్రీయంగా అంచనా వేయడం.
- ఉమ్మడి అనంతపురం జిల్లా శాస్త్రవేత్తకు అంతర్జాతీయ స్థాయిలో ఈ స్థాయి గుర్తింపు రావడం పట్ల జిల్లా ఉద్యానవన అధికారులు, తోటి శాస్త్రవేత్తలు హర్షం వ్యక్తం చేస్తూ విమలకు శుభాకాంక్షలు తెలిపారు.

# కువైట్‌లో ‘సర్’పై అవగాహన

## ప్రవాస ఓటర్లకు Form 6A పై మార్గదర్శకాలు



**కువైట్:** ఏపీఎన్ఆర్‌టీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన SIR-2026 (Special Intensive Revision) ప్రత్యేక ఓటరు జాబితా సవరణ అవగాహన సమావేశం విజయవంతంగా జరిగింది. కువైట్‌లో నివసిస్తున్న ప్రవాసాంధ్రులు, ఓటర్లు, తెలుగు సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రవాస భారతీయుల సంక్షేమం, ఓటరు హక్కుల పరిరక్షణ కోసం ఇటువంటి సమగ్ర కార్యక్రమాలను ముందుకు తీసుకొస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేష్, ఎన్ఆర్ఐ సాధికారత, సంబంధాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఏపీఎన్ఆర్‌టీ చైర్మన్ వేమూరి రవి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మధ్యప్రాచ్య, దూరప్రాచ్య దేశాల ప్రత్యేక ప్రతినిధి రాధాకృష్ణ, ఏపీఎన్ఆర్‌టీ డైరెక్టర్ (ఆపరేషన్స్-సర్వీసెస్) అక్కిలి నాగేంద్రబాబులకు సభలో నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ముఖ్య అతిథులుగా హాజరైన సీనియర్ నాయకులు ములకల సుబ్బారాయుడు, దరూర్ బలరాంనాయుడు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు నమోదై ఉండేలా చూసుకోవడం ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక బాధ్యత అన్నారు. ప్రవాసాంధ్రులు తమ స్వస్థలంలో ఓటు హక్కును పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు.

సర్-2026 ద్వారా ఓటరు జాబితాలోని లోపాలను సరిదిద్దుకోవడం, కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, పేర్లు, ఇతర వివరాల సవరణ, మరణించిన వారి పేర్ల తొలగింపు వంటి అంశాలపై సమావేశంలో సమగ్ర అవగాహన కల్పించారు. సరైన, కచ్చితమైన ఓటరు జాబితా ఎన్నికల పారదర్శకతకు, ప్రజాస్వామ్య బలోపేతానికి అత్యంత అవసరమని వివరించారు.

సమావేశంలో ప్రధానంగా కింది అంశాలపై సమగ్ర మార్గదర్శకాలు అందించారు:

ఓటరు జాబితాలో పేరు పరిశీలించుకునే విధానం, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ, ఓటరు జాబితాలోని లోపాల సవరణ, పేరు, చిరునామా, ఇతర వివరాల మార్పులు, మరణించిన వారి పేర్ల తొలగింపు, బీఎల్‌వో పాత్ర, బాధ్యతలు, ఆన్‌లైన్ దరఖాస్తు విధానం, ఆఫ్‌లైన్ దరఖాస్తు విధానం, ఓటరు వివరాల ధ్రువీకరణ ప్రక్రియ

ప్రవాసాంధ్రులు తమ కుటుంబ సభ్యులు, బంధువులు, స్వగ్రామ ప్రజలకు ‘సర్’పై అవగాహన కల్పించి ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చైతన్యం తీసుకురావాలని నాయకులు కోరారు. విదేశాల్లో నివసిస్తున్నప్పటికీ ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో ప్రతి ప్రవాస భారతీయుడు భాగస్వామి కావాలని సూచించారు.

కార్యక్రమంలో, NRI తెలుగుదేశం పార్టీ గ్లోబల్ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి రాచూరి మోహన్, APNRTS గల్ఫ్ రీజనల్ కో-ఆర్డినేటర్లు ఓలేటి దివాకర్ నాయుడు, ముస్తాక్ ఖాన్ పాల్గొన్నారు. APNRTS కువైట్ కో-ఆర్డినేటర్లుగా సత్యసాయిబాబా, దొడ్డిపల్లి సుబ్బారాజు, ఈశ్వర్ చాపలమడుగు, మహబూబ్ బాషాలతో పాటు రాజశేఖర్ యాదవ్, గున్నం శ్రీనివాసులు, ప్రసాద్, మహేందర్‌నాథ్, హరీష్, ములకల రవి, వంశీ కపెర్ల, సికందర్, నాగేశ్ నాయుడు, భాస్కర్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఈ అవగాహన కార్యక్రమాన్ని గల్ఫ్ రీజనల్ కో-ఆర్డినేటర్లు ఓలేటి దివాకర్ నాయుడు, ముస్తాక్ ఖాన్, NRITDP సెంట్రల్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాచూరి మోహన్ సమన్వయంతో నిర్వహించారు. రాబోయే రోజుల్లో మరింత మంది ప్రవాసాంధ్రులకు ‘సర్’పై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని నిర్వాహకులు తెలిపారు. ఓటరు నమోదు, వివరాల సవరణ, ధ్రువీకరణ ప్రక్రియపై అవసరమైన సహాయం, మార్గదర్శకాలు అందిస్తామని వెల్లడించారు.

# ప్రధాని మోదీతో ఎన్సీపీ అధినేత పవార్ భేటీ

## మహారాష్ట్ర రాజకీయాల్లో తాజా చర్చకు ఆస్కారం

ఎన్సీపీ (శరద్ పవార్ వర్గం) అధినేత శరద్ పవార్, ఆయన కూతురు, పార్టీ ఎంపీ సుప్రియా సూలే బుధవారం న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారు. ఈ భేటీతో మహారాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేచింది. శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ (ఎస్పీ) భవిష్యత్తులో ఎన్డీఏకు మద్దతు ఇవ్వొచ్చనే ఊహాగానాలు మళ్లీ తెరపైకి వచ్చాయి. పార్లమెంట్ వెలుపల ప్రతిపక్ష ఎంపీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు నిర్వహిస్తున్న సమయంలోనే ఈ సమావేశం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే ఈ భేటీలో ఏ అంశాలు చర్చించారనే విషయాన్ని ఇరు పక్షాలు అధికారికంగా వెల్లడించలేదు. కేంద్రం తీసుకువస్తున్న నియోజకవర్గాల పునర్విభజన బిల్లుకు ఎన్సీపీ (ఎస్పీ) కొన్ని షరతులతో కూడిన మద్దతు ఇవ్వొచ్చని వార్తలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో మోదీ, పవార్ భేటీ రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే పార్టీ ఎన్డీఏలో చేరుతున్నట్లు అధికారిక ప్రకటన ఏదీ లేదు. ఈ సమావేశం మర్యాదపూర్వక భేటీయా? లేక భవిష్యత్ రాజకీయ పరిణామాలకు సంకేతమా? అనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. రాజకీయ వర్గాలు ఈ భేటీపై ఆసక్తిగా చర్చిస్తున్నాయి.





# కశ్మీర్‌లో ఉగ్రదాడి

## కానిస్టేబుల్ మృతి, అనంతనాగ్‌లో సంఘటన

జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్‌లో కాల్పుల కలకలం చోటుచేసుకుంది. ఉగ్రవాదులు పోలీసులపై కాల్పులు జరిపిన ఘటనలో ఓ కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయారు. సంఘటనకు సంబంధించి పోలీసు ఉన్నతాధికారులు తెలిపిన వివరాల మేరకు.. బుధవారం మధ్యాహ్నం 12.30 గంటల ప్రాంతంలో అనంత్‌నాగ్‌లోని లాల్‌చౌక్‌లో అమరనాథ్ యాత్ర సెక్యూరిటీ డ్యూటీలో ఉన్న పోలీసులపై గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో హెడ్‌కానిస్టేబుల్ ఆశిఖ్ హుస్సేన్ ఖురేషీ తీవ్రంగా గాయపడ్డారు. తోటి పోలీసులు ఆయనను హుటాహుటిన అనంత్‌నాగ్ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ఆస్పత్రికి తరలించారు. ఖురేషీని పరీక్షించిన వైద్యులు ఆయన అప్పటికే చనిపోయినట్లు ధ్రువీకరించారు. ఈ దాడికి బాధ్యత వహిస్తూ 'ది రెసిస్టన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్)' సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టింది. ఈ నేపథ్యంలో భద్రతా దళాలు అప్రమత్తం అయ్యాయి. దాడికి పాల్పడ్డ టెర్రరిస్టుల కోసం గాలింపు చర్యలు చేపట్టాయి.

# ఆగని వాంగ్‌చుక్ ఆమరణ దీక్ష

## వద్దని వారిస్తున్న సీజేపీ అధినేత అభిజీత్




సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ఆమరణ నిరాహార దీక్ష విరమించాలని కాక్రోచ్ జనతా పార్టీ అధినేత అభిజీత్ దీప్కే విజ్ఞప్తి చేశారు. దేశానికి వాంగ్‌చుక్ అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం దీప్కే తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'సోనమ్ వాంగ్‌చుక్ ఆమరణ నిరాహార దీక్షను విరమించాలని కోరుతున్నాము. దేశానికి ఆయన అవసరం ఉంది. ఆయన ప్రాణం చాలా విలువైనది. దాన్ని మరింత ప్రమాదంలో పడేయకూడదు. డిమాండ్లు నెరవేరే వరకు జంతర్‌మంతర్ వద్ద శాంతియుత నిరసనలు కొనసాగుతాయి' అని రాసుకొచ్చారు.

**కొనసాగుతున్న వాంగ్‌చుక్ దీక్ష..**

సోనమ్ వాంగ్‌చుక్ ఆరోగ్యం క్షీణించటంతో హైకోర్టు ఆదేశాల మేరకు ఢిల్లీ పోలీసులు కొద్దిరోజుల క్రితం జంతర్ మంతర్ వద్ద నుంచి ఆయనను బలవంతంగా ఆస్పత్రికి తరలించారు. మొదట సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆ తర్వాత ఢిల్లీ హైకోర్టు ఆదేశాల ప్రకారం వాంగ్‌చుక్‌ను గురుగ్రామ్‌లోని మేదాంత ఆసుపత్రికి మార్చారు. ఆయన అక్కడి ఐసీయూలో ఉంటూనే.. డాక్టర్ల బలవంతపు ఫీడింగ్‌ను నిరాకరిస్తూ దీక్షను కొనసాగిస్తున్నారు.

# నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై చర్చకు సిద్ధం : కేంద్రం వెల్లడి

నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీస్తున్న నేపథ్యంలో, ఈ అంశంపై పార్లమెంట్‌లో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్రం వెల్లడించింది. ప్రతిపక్షం చర్చ కోరితే ప్రభుత్వం వెనక్కి తగ్గలేదని, ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఈ ఘటనను 'ఘోర పాపం'గా అభివర్ణించారని పేర్కొంది.



నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై ప్రభుత్వం పార్లమెంట్‌లో చర్చకు అంగీకరించినప్పటికీ, ప్రతిపక్షం ఆందోళన మార్గాన్ని ఎంచుకుందని కేంద్ర వర్గాలు ఆరోపించాయి. సీజేపీ ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థుల ఆందోళనలకు కాంగ్రెస్ మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. నీట్ లీక్ ఘటనపై పూర్తి స్థాయి చర్చ నిర్వహించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ బాధ్యత వహించాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. కాగా, ఎన్‌డీఏ ఎంపీల సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ నీట్ ప్రశ్నపత్రం లీక్‌ను 'ఘోర పాపం'గా పేర్కొన్నారని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. ఘటన వెలుగులోకి వచ్చిన వెంటనే ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పరీక్షను తిరిగి నిర్వహించామని ప్రధాని వివరించినట్లు చెప్పారు.

# టీఎంసీ ఎంపీ కల్యాణ్ బెనర్జీపై సస్పెన్షన్ వేటు

## మహిళా ఎంపీలపై అనుచిత వ్యాఖ్యల పర్యవసానం



లోక్‌సభ సమావేశాల సందర్భంగా మహిళా ఎంపీలపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న కారణంతో టీఎంసీ పార్టీ ఎంపీ కల్యాణ్ బెనర్జీపై సస్పెన్షన్ వేటు పడింది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రస్తుత పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ముగిసే వరకు సభ నుంచి కల్యాణ్ బెనర్జీని సస్పెండ్ చేశారు. బుధవారం మధ్యాహ్నం ప్రతిపక్షాల నిరసనల నడుమ సభ వాయిదా పడిన తర్వాత టీఎంసీ ఎంపీ కల్యాణ్ బెనర్జీకి.. మాజీ టీఎంసీ సభ్యులు కకోలి ఘోష్ దస్తీదార్, శతాబ్ది రాయ్, మితాలి బాగ్ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా కల్యాణ్ బెనర్జీ తమను ఉద్దేశించి అసభ్యకరమైన భాష వాడారని, దూషించారని ఆరోపిస్తూ సదరు మహిళా ఎంపీలు లోక్‌సభ స్పీకర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. మధ్యాహ్నం 2 గంటలకు సభ తిరిగి ప్రారంభమైన తర్వాత ప్రిసైడింగ్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్ తెన్నేటి ఈ ఫిర్యాదును ప్రస్తావించారు. బెనర్జీ వ్యాఖ్యలు సభ గౌరవాన్ని తగ్గించేలా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే కల్యాణ్ బెనర్జీని సస్పెండ్ చేయాలంటూ ప్రవేశ పెట్టిన తీర్మానానికి సభ ఆమోదం తెలిపింది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా... కల్యాణ్ బెనర్జీని సభ నుంచి సస్పెండ్ చేశారు.


# మా సమయాన్ని వృథా చేయొద్దు : సుప్రీం కోర్టు ధర్మాసనం



కాక్రోచ్ జనతాపార్టీ నిరసనకారుల విషయంలో ఢిల్లీ పోలీసులు వ్యవహరించిన తీరుపై జోక్యం చేసుకోవాలంటూ దాఖలైన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. పిటిషనర్ తరఫు న్యాయవాది నిరసన వీడియోల గురించి ప్రస్తావించగా.. 'మా సమయాన్ని వృథా చేయకండి' అంటూ ధర్మాసనం వ్యాఖ్యానించింది. నిరసనకారులపై పోలీసులు అతిగా బలప్రయోగం చేశారని ఆరోపిస్తూ సుప్రీంకోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది. నిరసనకారులపై పోలీసుల చర్యకు సంబంధించిన వీడియోల గురించి పిటిషనర్ తరఫు న్యాయవాది ప్రస్తావించగా.. 'మాకు వీడియోలు చూసే సమయం లేదు' అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. కోర్టు సమయాన్ని వృథా చేయొద్దని, అలాగే పిటిషనర్ కూడా తన సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. కాగా, అంతకు ముందు ఈ పిటిషన్ అత్యవసర విచారణకు ఢిల్లీ హైకోర్టు కూడా నిరాకరించింది. ఈ అంశంలోకి తమను లాగొద్దని సూచించింది. దీంతో ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై సీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'చలో పార్లమెంట్' హింసాత్మకంగా మారింది. పోలీసులు టియర్ గ్యాస్, లాఠీచార్జ్‌కు దిగారు. ఈ ఘటనలో పలువురు నిరసనకారులు, పోలీసులు గాయపడ్డారు. అనేక మందిని అదుపులోకి తీసుకున్నారు.

# ఇరాన్ అణుకేంద్రంపై దాడి చేస్తాం

## అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో హెచ్చరిక



ఇరాన్‌లోని పిక్‌యాక్స్ అణు శుద్ధి కేంద్రంపై దాడులు చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో హెచ్చరిక జారీ చేశారు. దీంతో, మరోసారి కలకలం రేగుతోంది. అయితే, అసలు ఈ అణుకేంద్రంపై దాడి సాధ్యమేనా? ఇందుకు తగిన ఆయుధాలు యూఎస్ వద్ద ఉన్నాయా? అన్న సందేహాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. పిక్‌యాక్స్ అనే పర్వతం అడుగున భూగర్భంలో 100 మీటర్ల లోతున ఈ అణుకేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇంకా నిర్మాణ పనులు అక్కడ కొనసాగుతున్నాయి. ఇరాన్‌లోని ప్రధాన నటాన్జ్ న్యూక్లియర్ కాంప్లెక్స్‌కు దక్షిణా 2 కిలోమీటర్ల దూరంలో ఈ అణుకేంద్రం ఉంది. 2020లో నటాన్జ్ కేంద్రంలో భారీ పేలుడు సంభవించింది. దీని వెనుక కుట్ర ఉందని భావించిన ఇరాన్ ప్రభుత్వం పిక్‌యాక్స్ పర్వతం అడుగున అణుశుద్ధి కేంద్రం ఏర్పాటును ప్రారంభించింది. అక్కడ ఇంకా నిర్మాణ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ కేంద్రం చుట్టూ పలు గగనతల రక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేశారు. ఇరాన్ సైన్యానికి చెందిన ప్రత్యేక దళం ఐఆర్‌జీసీ కూడా గట్టి పహారా కాస్తోంది. అసలు ఈ కేంద్రంలో ఏమి దాగుందనే విషయాలపై కూడా పూర్తి స్పష్టత లేదు. అయితే, అణు శుద్ధికి కావాల్సిన సెంట్రిఫ్యూజ్ పరికరాలను ఏర్పాటు చేస్తున్నామని 2020లో ఇరాన్ పేర్కొంది. పిక్స్‌యాక్స్ కేంద్రంపై దాడి చేసేందుకు అమెరికా తన వద్ద ఉన్న జీబీయూ–57 బాంబును ప్రయోగిస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. భూగర్భంలో దాగున్న ఇలాంటి కేంద్రాలను ధ్వంసం చేసేందుకే అమెరికా ఈ క్షిపణిని అభివృద్ధి చేసుకుంది. ఇది భూగర్భంలో దాగున్న కేంద్రాలను ధ్వంసం చేయగలదు. రెండు క్షిపణులను ఒకదాని వెంట మరొకటి పిక్‌యాక్స్ కేంద్రంపై గురిపెడితే అణుకేంద్రాన్ని ధ్వంసం చేయడం సాధ్యమని అమెరికా నిపుణులు అభిప్రాయపడుతున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అసలు ఈ వ్యూహం ఫలిస్తుందా? ఇందుకు జీబీయూ 57 సామర్థ్యం సరిపోతుందా? అనే సందేహాలు కూడా వ్యక్తం అవుతున్నాయి.



# బ్రిటన్ తొలి ఏఐ మంత్రిగా భారతీయుడు

## ఆ దేశ కొత్త ప్రధాని ఆండీ బర్న్ తాజా నిర్ణయం

బ్రిటన్ నూతన ప్రధానిగా నియామకమైన ఆండీ బర్న్‌హమ్ తన క్యాబినెట్‌లో భారత సంతతి వ్యక్తికి కీలక బాధ్యతలు అప్పగించారు. బీహార్‌కు చెందిన కనిష్క్ నారాయణ్‌కు బ్రిటన్ దేశపు తొలి కృత్రిమ మేధ(ఏఐ) మంత్రిగా పదోన్నతి కల్పించారు. బ్రిటన్ చరిత్రలోనే తొలిసారిగా ఏఐ విభాగానికి క్యాబినెట్ స్థాయి హోదా కల్పిస్తూ.. ఆ బాధ్యతలను కని?ష్కకు అప్పగించడం గమనార్హం. బీహర్‌లోని ముజఫర్‌పూర్‌లో జన్మించిన కనిష్క్, తన 12వ ఏట కుటుంబంతో కలిసి బ్రిటన్‌లోని వేల్స్‌కు వలస వచ్చారు. 2024 బ్రిటన్ ఎన్నికల్లో వేల్స్ నుంచి లేబర్ పార్టీ ఎంపీగా గెలిచి, ఆ ప్రాంతం నుంచి ఎన్నికైన తొలి భారతీయ మూలాలున్న వ్యక్తిగా గుర్తింపు పొందారు. 2025 కీర్ స్టార్మర్ ప్రభుత్వంలో ఆన్‌లైన్ భద్రత, కృతిమ మేధ విభాగ సహాయ మంత్రిగా పని చేశారు. ప్రస్తుత ప్రధాని బర్న్‌హమ్ కనిష్కకు పదోన్నతి కల్పించారు.

# ఎంత ఖర్చయినా ఇరాన్‌పై సైనిక చర్య తప్పనిసరి

## విపక్షాలకు అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ స్పష్టీకరణ



ఫిబ్రవరి చివర్లో మొదలైన ఇరాన్ యుద్ధం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. దాదాపు నాలుగు నెలల నుంచి కొనసాగుతున్న ఈ యుద్ధం అమెరికాపై తీవ్ర ఆర్థిక ప్రభావం చూపుతోంది. ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధానికి ఇప్పటివరకు 37.5 బిలియన్ డాలర్లు (సుమారు రూ.3.6 లక్షల కోట్లు) ఖర్చు చేసినట్లు అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ వెల్లడించారు. అమెరికా సెనెట్ అప్రోప్రియేషన్స్ కమిటీ సమావేశంలో ఈ విషయాన్ని హెగ్సెత్ వెల్లడించారు. అలాగే ప్రస్తుతం కొనసాగుతున్న సైనిక చర్యలకు అదనపు నిధులు అత్యవసరమని పేర్కొన్నారు. రిపబ్లికన్ పార్టీ మద్దతుతో అమెరికా ప్రభుత్వం 67 బిలియన్ డాలర్ల అదనపు నిధుల ప్యాకేజీకి ఆమోదం కోరుతోంది. ఇందులో రక్షణ శాఖకు భారీగా నిధులు కేటాయించారు. అలాగే ఇతర జాతీయ ప్రాధాన్యతా అంశాలకు కూడా నిధులు ప్రతిపాదించారు. ఈ నిధులు యుద్ధ సామర్థ్యాన్ని కొనసాగించేందుకు అవసరమని హెగ్సెత్ వివరించారు. ఈ సమావేశం సందర్భంగా డెమోక్రటిక్ పార్టీ సభ్యులు యుద్ధ వ్యూహం, పెరుగుతున్న ఖర్చులు, స్పష్టమైన ముగింపు ప్రణాళిక లేకపోవడంపై ప్రభుత్వాన్ని నిలదీశారు. మరోవైపు హెగ్సెత్ మాత్రం ఇరాన్ నుంచి అమెరికా, దాని మిత్రదేశాలకు ముప్పు కొనసాగుతోందని, అందుకే సైనిక చర్యలు కొనసాగించడం తప్పనిసరి అని సమర్థించుకున్నారు.

# దళారులను నమ్మి దగా పడొద్దు



దళారుల మాయమాటలు నమ్మి ఉద్యోగాల ఆశతో ఒమాన్‌కు వచ్చి ఇరుక్కుపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న తెలుగు మహిళలతో పాటు కొందరు భారతీయ మహిళలు.. తమను స్వదేశానికి పంపించేందుకు సత్వరమే చర్యలు తీసుకోవాలని భారత రాయబారి ఎల్. ప్రశాంత్ పిసేను కోరారు. ఏపీలోని శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన కోల గంగోజమ్మ, కోనసీమ జిల్లాకు చెందిన గురుజుల కుమారి, హైదరాబాద్‌కు చెందిన షబానా బేగంతో పాటు మరో 140 మంది మహిళలు ఉద్యోగాల కోసం పరాయి దేశానికి వచ్చి మోసపోయి స్వదేశానికి తిరిగి వెళ్లిపోయేందుకు కొంతకాలంగా సాయం కోసం ఎదురు చూస్తున్నారు. నిత్యం అధికారులు చేస్తున్న హెచ్చరికలను బేఖాతరు చేస్తూ ఉద్యోగాల కోసం ఇక్కడికి వస్తున్న ఎంతో మంది భారతీయ మహిళలు దళారుల మోసాలకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో అలాంటి ప్రవాస భారతీయులతో సమావేశమైన ప్రశాంత్ పిసే వారి సాధక బాధకాలనీ సావధానంగా విన్నారు. ఈ సందర్భంగా వారంతా తమను స్వదేశానికి పంపించేందుకు చర్యలు తీసుకోవాలని భారత రాయబారి ప్రశాంత్ పిసేకు మొరపెట్టుకున్నారు. సునాయాసంగా లభించే వీసాలతో అనేక మంది అక్రమ మార్గంలో ఒమాన్‌కు వచ్చి అనేక ఇబ్బందులు పడుతున్నారని, తెలుగు వారితో సహా కొన్ని భారతీయ వ్యవస్థీకృత ముఠాలు మహిళలను ఇళ్లలో పనులు చేసే ఉద్యోగాల పేరిట మోసం చేస్తున్నారని అధికారులు చెబుతున్నారు.

# వియత్నాంలో విషాదకర దుర్ఘటన

## బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగి ఏడుగురు మృతి... ప్రాణాపాయ స్థితిలో పలువురు

వియత్నాంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. దక్షిణ వియత్నాంలో ఓ ప్రయాణికుల బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో ఏడుగురు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో పలువురు గాయపడగా, వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. పోలీసుల వివరాల ప్రకారం.. లామ్ డాంగ్ ప్రావిన్స్ నుంచి దేశంలోని ప్రముఖ వ్యాపార కేంద్రం హోచిమిన్ సిటీకి వెళ్తున్న 24 సీట్ల బస్సులో మంగళవారం తెల్లవారుజామున ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు మొత్తం బస్సును చుట్టుముట్టడంతో ప్రయాణికులు బయటకు వచ్చేలోపే పరిస్థితి అదుపు తప్పింది. మంటలు వేగంగా వ్యాపించడంతో బస్సులో ఉన్న కొంతమంది ప్రయాణికులు లోపలే చిక్కుకుపోయారు. ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. మరో ఐదుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడినట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. గాయపడిన వారిని అత్యవసరంగా ఆసుపత్రులకు తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే సహాయక బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. మంటలను అదుపులోకి తీసుకువచ్చి బస్సులో చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు ప్రయత్నించారు. అయితే అప్పటికే పలువురు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. బస్సులో మంటలు ఎలా చెలరేగాయి? సాంకేతిక లోపమా లేదా మరేదైనా కారణమా అనే కోణాల్లో అధికారులు పరిశీలిస్తున్నారు. ప్రమాదానికి ఖచ్చితమైన కారణాలు దర్యాప్తు పూర్తయిన తర్వాత వెల్లడయ్యే అవకాశం ఉంది.



# స్టార్ ఆటగాళ్ల సంచలనం.. వీక్షకుల ప్రభంజనం

**ఫిఫా ఫుట్‌బాల్ ప్రపంచ కప్‌లో రికార్డులెన్నో**

దాదాపు ఆరు వారాల పాటు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ఫుట్‌బాల్ అభిమానులను ఉర్రూతలూగించిన ఫిఫా ప్రపంచ కప్- 2026 ముగిసింది. అమెరికా, కెనడా, మెక్సికోల్లోని 16 క్రీడా ప్రాంగణాల్లో అట్టహాసంగా సాగిన ఈ మెగా టోర్నీలో స్పెయిన్ జట్టు తమ అధిపత్యాన్ని చాటుతూ విశ్వవిజేతగా నిలిచింది. హోరాహోరీగా సాగిన ఫైనల్ పోరులో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనాను మట్టికరిపించి చారిత్రాత్మక ట్రోఫీని ముద్దాడింది.

ఈసారి ఫిఫా చరిత్రలోనే అత్యధికంగా $871 మిలియన్ల (సుమారు రూ.83,866 కోట్లు) నిధులను ప్రైజ్ పూల్‌గా ప్రకటించింది. విజేత (స్పెయిన్) ట్రోఫీతో పాటు ప్రపంచ రికార్డు స్థాయి ప్రైజ్ మనీ $50 మిలియన్ల (సుమారు రూ.4,814 కోట్లు) సాధించింది. రన్నరప్ (అర్జెంటీనా) పతకంతో పాటు $33 మిలియన్ల (సుమారు రూ.3,177 కోట్లు) కైవసం చేసుకుంది. 3వ స్థానం (ఇంగ్లాండ్) $29 మిలియన్లు (రూ.2,792 కోట్లు), 4వ స్థానం (ఫ్రాన్స్) $27 మిలియన్లు (రూ.2,599 కోట్లు) దక్కించుకున్నాయి.

ఫైనల్ మ్యాచ్‌ను టీవీలు, డిజిటల్ మాధ్యమాల్లో వీక్షించిన వారి సంఖ్య ఆల్-టైమ్ రికార్డు సృష్టించింది. ఫాక్స్ గ్రూప్ నెట్‌వర్క్‌లో 3.89 కోట్ల మంది, టెలిముండో బ్రాడ్‌కాస్ట్‌లో 2.26 కోట్ల మంది ఫైనల్‌ను తిలకించారు. యూఎస్ చరిత్రలోనే అత్యధిక మంది వీక్షించిన ఆంగ్ల భాషా సాకర్ మ్యాచ్‌గా ఇది



నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా 150 కోట్ల కంటే ఎక్కువ మంది అభిమానులు ఈ చారిత్రక ఘట్టాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా చూసినట్టు అంచనా.

స్పెయిన్ యంగ్ సెన్సేషన్ లమీన్ యమాల్, అర్జెంటీనా దిగ్గజం లియోనెల్ మెస్సీ మధ్య జరిగిన పోరు ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంది. మైదానంలో టికెట్ ధరలు ఆకాశాన్నంటినా అభిమానుల ఉత్సాహం తగ్గలేదు. టోర్నీని దిగ్విజయంగా పూర్తి చేసిన ఆతిథ్య దేశాలపై ఫిఫా అధ్యక్షుడు గియానీ ఇన్ఫాంటినో ప్రశంసల వర్షం కురిపించారు.

# భారత్ జెర్సీ ధరించడమే నా తొలి లక్ష్యం

**ఐపీఎల్ మెరుపుల ఎక్స్‌ప్రెస్ పేసర్ అశోక్ శర్మ**

"భారత జట్టు జెర్సీని ధరించి దేశానికి ప్రాతినిధ్యం వహించే ఆ సువర్ణ క్షణం కోసమే నేను ఇన్నాళ్లుగా ఎదురుచూస్తున్నాను" అని యంగ్ ఎక్స్‌ప్రెస్ పేసర్ అశోక్ శర్మ ఆకాంక్ష వ్యక్తం చేశాడు. గురువారం జింబాబ్వేతో ప్రారంభం కానున్న మూడు టీ20ల సిరీస్‌కు అశోక్ భారత జట్టులో చోటు దక్కించుకున్న సంగతి తెలిసిందే. డొమెస్టిక్ క్రికెట్‌లో రాజస్థాన్‌కు ప్రాతినిధ్యం వహించిన 24 ఏళ్ల అశోక్ శర్మ గత ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ తరపున అరంగేట్రం చేశాడు. గంటకు 150 కి.మీ. కంటే ఎక్కువ వేగంతో బౌలింగ్ చేస్తూ అందరి దృష్టినీ ఆకర్షించాడు. తన క్రికెట్ ఎదుగుదలలో గుజరాత్ టైటాన్స్ హెడ్ కోచ్ ఆశిష్ నెహ్రా పాత్ర అత్యంత కీలకమైనదని



అశోక్ పేర్కొన్నాడు.

"నాకు ఏ చిన్న సందేహం వచ్చినా నెహ్రా సర్ దగ్గరికే వెళ్లేవాడిని. 'అర్ధరాత్రి వేళ వచ్చినా సరే నీ ప్రశ్నలకు సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉంటా' అని ఆయన నాకు ధైర్యం చెప్పారు. మ్యాచ్‌లు పూర్తయిన తర్వాత ఆయన రూమ్‌కి వెళ్లి నా బౌలింగ్ వీడియోలు చూస్తూ సరిదిద్దుకోవాల్సిన అంశాలను అడిగి తెలుసుకునేవాడిని. ఆయనే నా తొలి మార్గదర్శి, గురువు." అని అశోక్ శర్మ వ్యాఖ్యానించాడు.

జింబాబ్వే సిరీస్‌లో లభించే అవకాశాన్ని వంద శాతం సద్వినియోగం చేసుకోవాలని భావిస్తున్నట్టు అశోక్ తెలిపాడు. వీలైనన్ని ఎక్కువ వికెట్లు తీసి జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించడమే కాకుండా వీలైనంత త్వరగా టీమ్ ఇండియా తరపున రెడ్ బాల్ (టెస్ట్) క్రికెట్ ఆడటమే తన తుది లక్ష్యమని ధీమా వ్యక్తం చేశాడు.

# న్యాయమే గెలిచింది

**త్వరలో భారత్‌కు తిరిగొస్తా: లలిత్ మోదీ**



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) వ్యవస్థాపకుడు, మాజీ చైర్మన్ లలిత్ మోదీ భారత్‌కు తిరిగి రావడానికి సిద్ధమవుతున్నారు. 2009 నాటి ఐపీఎల్ విదేశీ మారకద్రవ్య నిర్వహణ చట్టం కేసులో లలిత్ మోదీకి అప్పిలేట్ ట్రిబ్యునల్ అనుకూలంగా తీర్పునిచ్చింది. అనంతరం ఆయన ఓ వీడియో విడుదల చేశారు. 16 ఏళ్ల న్యాయ పోరాటానికి ట్రిబ్యునల్ తీర్పు ముగింపు పలికిందని తెలిపారు. 2010 నుంచి విదేశాల్లో ఉంటున్న తాను ఈ ఏడాది చివర్లో లేదా వచ్చే ఏడాది ఆరంభంలో భారత్‌కు తిరిగి వచ్చే అవకాశం ఉందని తెలిపాడు.

'ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పుతో ఎంతో సంతోషంగా ఉన్నాను. 16 ఏళ్లుగా దీనిపై పోరాడుతున్నాను. ఇప్పటివరకు మీడియాకు, అందరికీ నేను చెప్పిన విషయాలే నిజమని తేలింది. ట్రిబ్యునల్ తీర్పు నాకు అనుకూలంగా రావడం ఆనందంగా ఉంది. నాకు ఎప్పుడూ ఐపీఎల్ ప్రయోజనాలే ముఖ్యం. ఆ అధ్యాయం ఇప్పుడు ముగిసింది. జీవితంలో ముందుకు సాగాలని, భారత్‌కు తిరిగి రావాలని ఎదురుచూస్తున్నాను. ఈ ఏడాది చివర్లో లేదా వచ్చే ఏడాది ప్రారంభంలో భారత్‌కు వస్తా. అక్టోబర్‌లో నా కుమార్తెకు బాబు పుట్టబోతున్నాడు. అంతా సవ్యంగానే జరుగుతుందని ఆశిస్తున్నాను' అని లలిత్ మోదీ వీడియోలో వెల్లడించారు.

**ఈడీ ఆరోపణలకు ట్రిబ్యునల్ చెక్**

2009లో సాధారణ ఎన్నికల కారణంగా ఐపీఎల్‌ను భారత్ నుంచి దక్షిణాఫ్రికాకు తరలించారు. ఈ సందర్భంగా విదేశీ మారక ద్రవ్య లావాదేవీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణ ప్రారంభించింది. ఐపీఎల్ నిర్వహణ కోసం విదేశాలకు పంపిన నిధులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ముందస్తు అనుమతి అవసరమని ఈడీ ఆరోపించింది. విదేశీ మారకద్రవ్య నిబంధనలను ఉల్లంఘించారంటూ లలిత్ మోదీతో పాటు మరికొందరిపై కేసులు పెట్టింది. లలిత్ మోదీకి రూ.10.65 కోట్ల జరిమానా విధించింది. తాజా విచారణలో అప్పిలేట్ ట్రిబ్యునల్ ఆయనకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది.

# ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్

**రోహిత్ శర్మ జోరు.. అగ్రస్థానానికి అడుగు దూరంలో గిల్**




వన్డే ర్యాంకింగ్స్ జాబితాను ఐసీసీ తాజాగా విడుదల చేసింది. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ అనంతరం భారత బ్యాటర్లు మరోసారి తమ ఆధిపత్యాన్ని చాటారు. సిరీస్ కోల్పోయినప్పటికీ ర్యాంకింగ్స్‌లో మెరుగయ్యారు. న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ డారిల్ మిచెల్ (802) అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. భారత వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (801) రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. కాగా టాప్ ప్లేస్‌కు కేవలం ఒక్క పాయింట్ తేడాతోనే ఉండటం ఆసక్తికరంగా మారింది. టీమిండియా వెటరన్ ప్లేయర్లు విరాట్ కోహ్లీ(767), రోహిత్ శర్మ (758) మూడు, నాలుగు స్థానాల్లో కొనసాగుతున్నారు. టాప్-5లో ముగ్గురు భారత బ్యాటర్లు ఉండటం విశేషం.

లార్డ్స్ వేదికగా రోహిత్ శర్మ (138) అద్భుత సెంచరీతో చెలరేగిన సంగతి తెలిసిందే. ఆ సూపర్ నాక్ తర్వాత రోహిత్.. 14 రేటింగ్ పాయింట్లు సాధించి నాలుగో స్థానానికి ఎగబాకాడు. గిల్, కోహ్లీ, రోహిత్ శర్మ మధ్య గట్టి పోటీ నడుస్తోంది. ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ భారత్‌తో వన్డే సిరీస్‌లో మూడు మ్యాచ్‌ల్లో ఔట్ కాకుండా 249 పరుగులు చేశాడు. దీంతో నాలుగు స్థానాలు ఎగబాకి ఎనిమిదో స్థానానికి చేరుకున్నాడు. బెన్ డకెట్ 11 స్థానాలు మెరుగుపరుచుకుని సంయుక్తంగా 19వ స్థానంలో నిలవగా జాకబ్ బెథెల్ ఐదు స్థానాలు ఎగబాకి 64వ స్థానాన్ని దక్కించుకున్నాడు.

బౌలర్ల ర్యాంకింగ్స్‌లో ఇంగ్లండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ మూడు మ్యాచ్‌ల్లో ఐదు వికెట్లతో సత్తా చాటాడు. దీంతో బౌలింగ్ వన్డే ర్యాంకింగ్స్‌లో 649 పాయింట్లతో మూడో స్థానానికి ఎగబాకాడు. అఫ్గానిస్థాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ (682) అగ్రస్థానంలో కొనసాగుతుండగా పాకిస్థాన్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ (675) రెండో స్థానంలో ఉన్నాడు. ఇంగ్లండ్‌తో సిరీస్‌లో రాణించిన అక్షర్ పటేల్ పది స్థానాలు ఎగబాకి 32వ స్థానానికి చేరుకున్నాడు. ఇక ఆల్‌రౌండర్ విభాగంలో అఫ్గానిస్థాన్ ప్లేయర్ అజ్మతుల్లా ఒమర్జాయ్ (316) అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. న్యూజిలాండ్ ప్లేయర్ బ్రేస్‌వెల్ (259) మూడో స్థానానికి ఎగబాకాడు.

# కెరీర్‌లో ఒడిదుడుకులు సహజమే

**- నా దృష్టంతా బెస్ట్ పెర్ఫార్మెన్స్‌పైనే**
**- టీమిండియా యంగ్ సెన్సేషన్ వైభవ్**



"క్రికెట్ కెరీర్‌లో ఒడిదుడుకులు చాలా సహజం. గత నాలుగు నెలల్లో ఎన్నో హెచ్చుతగ్గులు చూశాను. కానీ నా సన్నద్ధతను, ప్రాక్టీస్‌ను మాత్రం ఆపలేదు. మళ్లీ అవకాశం వచ్చిన ప్రతిసారీ మైదానంలో 100% ఉత్తమ ప్రదర్శన ఇచ్చేందుకే ప్రయత్నిస్తాను" అని టీమిండియా యంగ్ బ్యాటింగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ స్పష్టం చేశాడు. జింబాబ్వేతో ప్రారంభం కానున్న టీ20 సిరీస్ నేపథ్యంగా బీసీసీఐ టీవీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో వైభవ్ తన భావాలను పంచుకున్నాడు.

ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20 సిరీస్ ద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన అత్యంత పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించిన వైభవ్, కొన్ని మ్యాచ్‌ల్లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. "మనం అనుకున్నవన్నీ ఒక్కోసారి జరగకపోవచ్చు. తుది జట్టులో అవకాశం దక్కక బెంచ్‌పై కూర్చున్నప్పుడు కాస్త నిరాశ ఎదురవడం సహజం. కానీ అలాంటి సమయంలో జట్టు యాజమాన్యం, కోచ్‌లు, సహచరులు ఇచ్చే మద్దతు ఎంతో ధైర్యాన్నిస్తుంది. నా తప్పిదాలను దిద్దుకుని, నెట్స్‌లో మరింత కష్టపడి సిద్ధమయ్యాను." అన్నాడు సూర్యవంశీ

జింబాబ్వేలోని హరారే క్రీడా ప్రాంగణంతో తనకు ప్రత్యేక జ్ఞాపకాలు ఉన్నాయని వైభవ్ గుర్తు చేసుకున్నాడు. కొద్ది నెలల కిందట ఇదే హరారే మైదానంలో జరిగిన అండర్-19 ప్రపంచ కప్ ఫైనల్‌లో వైభవ్ తుఫాన్ సెంచరీ (175 రన్స్) సాధించి భారత్‌కు ప్రపంచ కప్ అందించాడు. "హరారే పిచ్ స్వభావం, వాతావరణ పరిస్థితులపై నాకు స్పష్టమైన అవగాహన ఉంది. ఇక్కడ ఆడిన పూర్వ అనుభవం జింబాబ్వే సిరీస్‌లో మెరుగైన ఇన్నింగ్స్‌లు ఆడటానికి కచ్చితంగా ఉపయోగపడుతుంది" అని ధీమా వ్యక్తం చేశాడు.

# నో బాల్ వేస్తే వేటు!

**దేశవాళీల్లో బీసీసీఐ కఠిన నిబంధనలు**




బెంగళూరు: రాబోయే దేశవాళీ క్రికెట్ సీజన్ నుంచి బౌలర్లకు కఠిన పరీక్ష ఎదురుకానుంది. ఇక నుంచి బౌలర్లు ఉద్దేశపూర్వకంగా ఫ్రంట్ ఫుట్ నోబాల్స్ వేస్తే వారు మ్యాచ్‌లో మళ్లీ బంతినందుకునే అవకాశమే లేకుండా బీసీసీఐ కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. మెరిల్‌బోన్ క్రికెట్ క్లబ్ (ఎంసీసీ) ప్రతిపాదనల మేరకు బీసీసీఐ.. అన్ని రాష్ట్రాల అసోసియేషన్లకు జారీ చేసిన సర్క్యులర్‌లో పేర్కొంది. అయితే ఈ విషయంలో ఆన్‌ఫీల్డ్ అంపైర్లదే తుది నిర్ణయం కానుంది. ఇక ఆట ముగింపునకు సంబంధించి కూడా కీలక మార్పులు చేసింది. మ్యాచ్ ఆఖరి ఓవర్‌లో బ్యాటింగ్ చేసే జట్టు వికెట్ కోల్పోతే ఆ ఓవర్ పూర్తయితేనే ఆటను ముగించాలి. ప్రస్తుతం ఆట ఆఖరి ఓవర్‌లో బ్యాటింగ్ టీమ్ వికెట్ కోల్పోతే ఆటను అక్కడే నిలిపేస్తున్నారు. అంతేగాక ఇక నుంచి దేశవాళీల్లో వన్డేలు జరుగుతున్నప్పుడు డ్రింక్స్ సమయాల్లో హెడ్ కోచ్‌ను మైదానంలోకి అనుమతించనున్నారు.

చైతన్య రథం సినిమా

గురువారం 23 జూలై 2026 X

# ఇంటర్‌లోనే తొలి ప్రేమ

## పాత లవ్ స్టోరీని గుర్తుచేసుకున్న జక్కన్న



భారతీయ సినీ పరిశ్రమను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి గురించి ప్రేక్షకులకు ప్రత్యేక పరిచయం అవసరంలేదు. 'బాహుబలి', 'ఆర్‌ఆర్‌ఆర్' వంటి చిత్రాలతో తెలుగు సినిమా ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి చేర్చిన ఆయన ప్రస్తుతం మహేష్‌బాబుతో భారీ పాన్–వరల్డ్ ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తున్నారు. స్టార్ డైరెక్టర్‌గా ఉన్నత శిఖరాలకి ఎదిగిన రాజమౌళి కూడా ఒకప్పుడు సాధారణ విద్యార్థే. అయితే ఆయన గతంలో చెప్పిన తొలి ప్రేమ జ్ఞాపకాలు సోషల్ మీడియాలో మరోసారి వైరల్ అవుతున్నాయి. ఒక పాత ఇంటర్వ్యూ లో రాజమౌళి తన ఇంటర్ రోజుల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.

ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న సమయంలో తనక్లాస్‌లో ఉన్న ఓ అమ్మాయిని ఎంతోఇష్టపడినట్లు వెల్లడించారు. ఆమెపై ఉన్న అభిమానాన్ని లేదా ప్రేమను నేరుగా చెప్పే ధైర్యం మాత్రం ఎప్పుడూ రాలేదన్నారు. రాజమౌళి మాటల్లోనే 'నాకు ఆ అమ్మాయి అంటే ఇష్టమని క్లాస్‌లోని దాదాపు అందరికీ తెలుసు... స్నేహితులు కూడా ఆ విషయంపై నన్ను ఆటపట్టించేవారు. అయినప్పటికీ ఏడాది మొత్తం గడిచిపోయేవరకు ఆమెతో మాట్లాడే అవకాశం రాలేదు. చివరికి విద్యా సంవత్సరం ముగిసే సమయానికి ఒక్కసారి ధైర్యం చేసి ఆమెతో మాట్లాడాను. నా ముందు కూర్చున్న ఆ అమ్మాయిని పేరు పెట్టి పిలుస్తూ "ట్యూషన్ ఫీజు కట్టావా?" అని మాత్రమే అడిగాను' అని చెప్పుకొచ్చారు.

ఆమె ఒక్కసారిగా వెనక్కి తిరిగి తన వైపు చూసిన ఆ క్షణం ఇప్పటికీ తన మదిలో నిలిచిపోయిందని, ఆ ఒక్క చూపు కోసం చాలారోజులుగా ఎదురు చూశానని రాజమౌళి భావోద్వేగంగా చెప్పుకొచ్చారు. ఆ సంఘటన జరిగినపుడు రాజమౌళి ఏలూరులో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నారని తెలుస్తోంది. అనంతరం కొంతకాలం చదువుకు విరామం ఇచ్చిన ఆయన తర్వాత ఇంటర్ రెండో సంవత్సరం పూర్తిచేశారు.ఆ తర్వాత సినీ రంగంలో అడుగుపెట్టి రచయితగా, దర్శకుడిగా తన ప్రయాణాన్ని ప్రారంభించారు. సినీ పరిశ్రమలో స్థిరపడిన తర్వాత తమ కుటుంబానికి సన్నిహితంగా ఉన్న కుటుంబానికి చెందిన ఫ్యాషన్ డిజైనర్ రమను ప్రేమించి వివాహం చేసుకున్నారు. అప్పటి నుంచి రమ ఆయన వ్యక్తిగత జీవితంలోనే కాకుండా వృత్తిపరమైన ప్రయాణం లోనూ ఎంతో సపోర్ట్‌గా నిలుస్తున్నారు.

# 'స్పిరిట్' బిగ్ అప్‌డేట్ సంతోషంలో ప్రభాస్ అభిమానులు



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న అత్యంత ప్రతిష్ఠాత్మక చిత్రం 'స్పిరిట్'పై అభిమానుల్లో అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. సినిమా ప్రకటించిన నాటి నుంచి ప్రతి అప్డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా తాజాగా దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా షూటింగ్ పురోగతిపై కీలక సమాచారం వెల్లడించారు. అమెరికాలోని నార్త్ కరోలినాలో జరిగిన తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సందీప్‌రెడ్డి అభిమానులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 'స్పిరిట్' అప్డేట్‌ను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ కూడా పాల్గొన్నారు. వేదికపై మాట్లాడిన సందీప్ రెడ్డి వంగా... 'స్పిరిట్' చిత్రీకరణ ఇప్పటికే 40 శాతం పూర్తయిందని వెల్లడించారు. ఈ సినిమాను ప్రతి ప్రేక్షకుడికి నచ్చేలా రూపొందిస్తున్నామని, ప్రభాస్ అభిమానుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సందీప్ చేసిన ఈ ప్రకటనతో ప్రభాస్ అభిమానులు సోషల్ మీడియాలో సంబరాలు చేసుకుంటున్నారు. సినిమా షూటింగ్ వేగంగా సాగుతుండటంతో విడుదలపై కూడా త్వరలో మరిన్ని అధికారిక ప్రకటనలు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# నిలకడగా బాలకృష్ణ ఆరోగ్యం



నట సింహం, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తాజా చిత్రం NBK111 షూటింగ్ సందర్భంగా గాయపడడం విషయం అభిమానుల్లో ఆందోళన కలిగించింది. కాకినాడ పోర్టు సమీపంలో యాక్షన్ సన్నివేశం చిత్రీకరిస్తుండగా ఆయన ఎడమ మోకాలికి గాయం కావడంతో వెంటనే వైద్యులు ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రికి తరలించారు. ఆఆస్పత్రి విడుదల చేసిన అధికారిక మెడికల్ బులెటిన్ ప్రకారం... బాలకృష్ణ ఎడమ మోకాలి చుట్టూ ఉన్న కణజాలాల్లో రక్తం గడ్డకట్టడం, వాపు వంటి లక్షణాలు కనిపించాయి. ఈ పరిస్థితి కండరాల చీలిక (మజిల్ టియర్) ఉండే అవకాశాన్ని సూచిస్తోందని వైద్యులు వెల్లడించారు. ప్రస్తుతం ఆర్థోపెడిక్ నిపుణుల పర్యవేక్షణలో ఆయనకు పూర్తిస్థాయి క్లినికల్, డయాగ్నస్టిక్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. బాలకృష్ణ గత వైద్య చరిత్రను కూడా పరిగణలోకి తీసుకుని, ఆర్థోపెడిక్, స్పోర్ట్స్ మెడిసిన్, ఇతర విభాగాల నిపుణులతో కూడిన మల్టీడిసిప్లినరీ వైద్య బృందం ఆయన ఆరోగ్య పరిస్థితిని సమీక్షిస్తోంది. అన్ని పరీక్షల ఫలితాల ఆధారంగా అత్యంత సురక్షితమైన చికిత్స విధానాన్ని ఖరారు చేస్తామని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. అయితే అభిమానులకు ఊరటనిచ్చే విషయం ఏమిటంటే.. ప్రస్తుతం బాలకృష్ణ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు స్పష్టం చేశారు. ఆయన నిరంతర వైద్య పర్యవేక్షణలో ఉన్నారని, పరీక్షలు పూర్తయిన తర్వాత తదుపరి చికిత్సకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారికంగా వెల్లడిస్తామని ఏఐజీ ఆస్పత్రి పేర్కొంది. బాలయ్య 45 రోజుల పాటు బెడ్ రెస్ట్ తీసుకోనున్నట్టు సమాచారం.

# రాకా షూటింగ్‌కు బ్రేక్!



టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ డైరెక్షన్లో 'రాకా' సినిమా చేస్తున్నాడని తెలిసిందే. సైన్స్ ఫిక్షన్, యాక్షన్ ఎలిమెంట్స్‌తో వస్తోన్న ఈ చిత్రం ముంబైలో షూటింగ్ జరుపుకుంటోంది. ప్రొఫెషనల్ కమిట్‌మెంట్స్‌తో బిజీబిజీగా ఉండే అల్లు అర్జున్ తీరిక దొరికితే ఫ్యామిలీతో సరదా సమయం గడిపేందుకు రెడీగా ఉంటాడని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. రాకా షూటింగ్ నుంచి చిన్న బ్రేక్ తీసుకున్నాడు. బన్నీ ఫ్యామిలీ ఈ బ్రేక్ టైంలో వెకేషన్ ట్రిప్ ప్లాన్ చేశారు.

ఇంతకీ వీరంతా ఎక్కడికెళ్లారనే కదా మీ డౌటు. ఆస్ట్రియన్ ఆల్ప్స్ పర్వతాల్లో చక్కర్లు కొడుతోంది బన్నీ ఫ్యామిలీ. అల్లు అర్జున్ తన సతీమణి స్నేహారెడ్డి, పిల్లలు అయాన్, అర్హతో కలిసి Innsbruck సమీపంలోని Nordkette Mountain Range పైకి వెళ్లాడు. సముద్ర మట్టానికి 1,905 ఎత్తులో నుంచి దిగువన వంకరగా ప్రవహించే ఇన్న నది అద్భుతమైన సుందర దృశ్యాలను వీక్షిస్తూ సేదతీరారు. డార్క్ బాంబర్ జాకెట్, కార్గో ప్యాంట్ వేసుకున్న బన్నీ, మరోవైపు స్నేహ సేమ్ మ్యాచింగ్ జాకెట్‌తో కలిసి స్పెషల్ అట్రాక్షన్‌గా కనిపిస్తున్నారు. బన్నీ గ్రీనరీలో కూతురు అర్హతో కలిసి ఆడుకోవడం చూడొచ్చు. అల్లు అర్జున్ ఆస్ట్రియా టూర్ స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# మెహర్ రమేష్‌కు పవన్‌కల్యాణ్ పరామర్శ



టాలీవుడ్ డైరెక్టర్ మెహర్‌రమేష్ సోదరి మెహర్ జ్యోతి సుంకర కన్నుమూసిందని తెలిసిందే. గత 14 రోజులుగా వైరల్ న్యూమోనియాతో చికిత్స పొందుతున్న ఆమె విజయవాడలో మంగవాళం రాత్రి 9.45 గంటలకు తుదిశ్వాస విడిచింది. మెహర్ రమేష్ సోషల్ మీడియా వేదికగా తెలియజేస్తూ భావోద్వేగ పోస్ట్ పెట్టాడు. ఆమె మృతి పట్ల తెలుగు ఫిలిం ఇండస్ట్రీకి చెందిన ప్రముఖులు సంతాపం ప్రకటించారు. కాగా జ్యోతి మరణవార్త తెలుసుకున్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ వెంటనే హైదరాబాద్‌లోని మణిపాల్ ఆస్పత్రికి వెళ్లారు. మెహర్ రమేష్‌ను కలిసి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. రమేష్ కుటుంబసభ్యులను ఓదార్చిన పవన్‌కల్యాణ్.. జ్యోతి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థించారు.

# గ్లామరస్ డ్రెస్‌లో 'పెళ్లి చూపులు' బ్యూటీ



షార్ట్ ఫిల్మ్స్‌తో కెరీర్ మొదలుపెట్టిన రీతూ వర్మ పెళ్లి చూపులు సినిమాతో హీరోయిన్‌గా వెండితెరకు పరిచయమైంది. తన అందం, అభినయంతో ప్రేక్షకుల మనసుల్ని గెలుచుకున్న ఆమె తాజాగా విదేశాల్లో విహరిస్తోంది. సోషల్ మీడియాలో కొన్ని ఫొటోలను షేర్ చేసింది. మ్యాక్సీ డ్రెస్ ధరించి తన అందాలను ఎలివేట్ చేస్తూ ఎంతో అందంగా మెరవగా... ఆ ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరలవుతున్నాయి.